ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
25-1-2024 గురువారం సంపుటి : 29 సంచిక : 355, పేజీలు : 10+4 వెల : 6.50

**అయోధ్య మందిరంలో మరో రెండు రాముని విగ్రహాలు**

**పిఎం కిసాన్, ఆయుష్మాన్ భారత్ పథకాల్లో మార్పులు**

5లో



## సమితి భద్రతామండలి సంస్కరణలపై భారత్ కృషి భేష్!

### ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధిసభ చైర్మన్ డెన్నిస్ ఫ్రాన్సిస్

**ఐక్యరాజ్యసమితి, జనవరి 24:** ఐక్యరాజ్యసమితి, భద్రతా మండలిలో సంస్కరణలు రావాలని భారత్ అవిరళ కృషిచేస్తోందని, సమితి సర్వప్రతినిధుల సభ ఛైర్మన్ డెన్నిస్ ఫ్రాన్సిస్ చెప్పారు. భద్రతామండలి సంస్కరణల పరంగా ప్రగతి ఇప్పటికీ మందగమనంతోనే ఉందని, అయితే భారత్‌కృషిమాత్రం ప్రశంసనీయమని డెన్నిస్ అన్నారు. సంస్కరణల పరంగా భారత్ ఇప్పటికే జి4 దేశాలతో సంప్రదింపులు జరిపిందని, సంస్కరణలకు గడువు వచ్చే రెండేళ్లలోనే మొత్తం సంప్రదింపులు అన్నీ పూర్తిచేయాలని భావించినట్లు తెలిపారు. ఈనెల 22నుంచి 26వరకూ ఫ్రాన్సిస్ భారత్‌లో పర్యటిస్తున్నారు. భారత ప్రభుత్వం, ఇతర ప్రభుత్వ ప్రతినిధులతో సమగ్ర చర్చలుజరుపుతున్నారు. సుస్థిరత, బహుపాక్షికత, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రా వంటి వాటిపై ఆయన భారత ప్రతినిధులతో సుదీర్ఘంగా చర్చించారు. సంస్కరణల ప్రరంగాప్రగతి ఇప్పటికీ మందగమనంతోనే ఉందన్న అంశంతో ఏకీభవిస్తూ మరింతకృషి జరగాలని అంతర్‌ప్రభుత్వాలతో సంప్రదింపులు సభ్యదేశాలమధ్య సమగ్రస్థాయిలో జరగాల్సి ఉందని, సంస్కరణల ప్రక్రియను మరింత వేగవంతంచేసేందుకు రాజకీయ ధృఢసంకల్పం కూడా అవసరమని ఆయన అన్నారు.

## డిగ్రీ కాలేజీల్లో 290 పోస్టుల భర్తీ ఆరంభం

### ఫిబ్రవరి 13 దాకా దరఖాస్తులకు అవకాశం

**విజయవాడ, జనవరి 24, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిలో డిగ్రీ కళాశాలల్లో290 లెక్చరర్ పోస్టుల భర్తీకి ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం కానున్నది. అర్హులైన అభ్యర్థులు ఎపిపిఎస్సీ వెబ్‌సైట్ ద్వారా ఫిబ్రవరి 13 అర్ధరాత్రి 11.59 గంటల వరకు హెచ్‌టిటిపిఎస్://పిఎస్‌సి.ఎపి.జిఓవి.ఇన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.గతేడాది డిసెంబర్ 30న మొత్తం240 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయగా..తాజాగా మరో50పోస్టులను పెంచుతూ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు.

సబ్జెక్టుల వారీగా పోస్టుల ఖాళీలు బయోటెక్నాలజీ 4,బోటనీ,20,కెమిస్ట్రీ23,కామర్స్ 40,కంప్యూటర్ అప్లికేషన్స్ 49, కంప్యూటర్ సైన్స్ 48, ఎకనామిక్స్ 15, ఇంగ్లిష్ 5,హిస్టరీ15, మేథమేటిక్స్ 25, మైక్రో బయోలజీ 4,పొలిటికల్ సైన్స్ 15,తెలుగు7,జువాలజీ 20 చొప్పున మొత్తం290 పోస్టులను భర్తీ చేయనున్నారు.వేతనం పరంగా ఈ పోస్టులకు ఎంపికైన వారికి నెలకురూ.57,700-రూ.1,82,400 వరకు వేతనం ఉంటుంది.వయో పరిమితిని విషయాన్ని గమనిస్తే 2023 జులై1 నాటికి అభ్యరుల వయస్సు 42 ఏళ్ల మించరాదు. ఎస్సీ,ఎస్టీ,బీసీ ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు ఐదేళ్లు, దివ్యాంగులకు పదేళ్లు,ఎక్స్ సర్వీస్‌మెన్,ఎన్‌సీసీ కేటగిరికి చెందినవారికి మూడేళ్లచొప్పున వయో ≫2

## నిరాటంకంగా ఉచిత విద్యుత్తు

### వ్యవసాయ రంగంలో విప్లవాత్మక సంస్కరణలు

### పంట పెట్టుబడి సాయంతో పాటు ప్రకృతి విపత్తులలో పరిహారం: సిఎం జగన్



**విజయవాడ,జనవరి24,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో బలమైన ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఇందుకు అనుగుణంగా వ్యవసాయ రంగంలో సంస్కరణలు అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్ర ఆదాయ వనరుల్లో ప్రధానమైనదిగా వున్న వ్యవసాయం మరింత శక్తివంతం కావాలన్నారు. జాతీయ స్థాయిలో గుర్తింపును సాధించే విధంగా వ్యవసాయరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చేందుకు ప్రభుత్వం కార్యచరణ చేపట్టింది. రాష్ట్రానికి అత్యంత ప్రాధాన్యతతో కూడిన ఆర్థిక వనరుగా వ్యవసాయరంగాన్ని తీర్చిదిద్దాలని భావిస్తోంది. ఇప్పటికే రాష్ట్ర ఆదాయ వనరుల్లో అగ్రగణ్యంగా ఉంది.

ఇప్పటికే రైతు భరోసా కేంద్రాలు,ఇ- క్రాపింగ్, బహు ళార్ధక ప్రయోజన కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.విత్తనం నుంచి నాణ్యమైన పంట ఉత్పత్తి,మార్కెటింగ్ బాధ్యతల్లో ప్రభుత్వం రైతుకు అండగా ఉంటుంది.50శాతం రాయితీపై కిసాన్ డ్రోనులను అందిస్తోంది. కేంద్రీకరించారు.రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయంగాన్ని అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలపై అధికారులకు ఎప్పటికప్పుడు మార్గదర్శకాలు జారీ చేస్తున్నారు.ఈ క్రమంలో ఆయన ఎప్పటికప్పుడు కీలకా సూచనలను చేస్తూ రైతులకు వ్యవసాయ అవసరాల కోసం తొమ్మిదగంటల పాటు పగటి సమయాల్లో ఉచిత విద్యుత్తును అందిస్తామన్న వాగ్దానాన్ని మనం కచ్చితంగా అమలు చేస్తున్నామన్నారు. ఈ పథకానికి అనుగుణంగా విద్యుత్తుకు ఇబ్బంది లేకుండా 10వేల మెగా వాట్ల సోలార్ విద్యుత్తు ప్లాంటు ఏర్పాటు చేస్తున్నామన్నారు.పవన విద్యుత్తును వినియోగించే దిశలో చర్యలు తీసుకుంటున్నామన్నారు. తద్వారా వ్యవసాయానికి ఎటువంటి ఆటంకం తలెత్తకుండా విద్యుత్తును అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. మనం ఒక పథకాన్ని ప్రకటించిన తరువాత కార్యచరణలో జాప్యం ఉండకూడదన్నారు.ప్రజలకు మన మీద విశ్వసనీయత ఉంది. అందుకు అనుగుణంగానే మన అడుగులు ముందుకు పడాలన్నారు.

గత ప్రభుత్వం రైతులకు విద్యుత్తు సరఫరా విషయంలో తీరని అన్యాయం చేసిందన్నారు.తమ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానానికి అనుగుణంగా రైతులందరికి పగటి పూట వ్యవసాయ అవసరాల కోసం తొమ్మిదిగంటల పాటు నిరాటంకంగా విద్యుత్తును సరఫరా చేస్తుందన్నారు.ఉచిత విద్యుత్తు,మోటార్ల బిగింపు,రైతులకు అవగాహన తదితరంశాలపై సిఎం జగన్ అధికారులకు కీలక ఆదేశాలను జారీ చేసారు. గత ప్రభుత్వం రైతులకు రాత్రి సమయాల వ్యవసాయ అవసరాలకు విద్యుత్తును సరఫరా చేస్తామని ప్రకటించి అందుకు విరుద్ధంగా వ్యవహారించిందన్నారు. రైతు అవసరాలకు ఏనాడు సక్రమంగా విద్యుత్తును సరఫరా చేయలేదన్నారు,రాత్రి సమయాల్లో విద్యుత్తు ఇస్తామనడంతో చేలకు నీరు పెట్టేందుకు వెళ్లి రైతులు నానా ఇబ్బందులు పడేవారన్నారు. గత ప్రభుత్వం వ్యవసాయాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. ఈ పరిస్థితులను పాదయాత్ర సమయంలో తాను స్వయంగా చూసానన్నారు.ఎన్నికల ప్రణాళికలోను తాము వ్యవసాయానికి పగటి పూట తొమ్మిదిగంటల పాటు ఉచిత విద్యుత్తును అందిస్తామని ప్రకటించామన్నారు. అన్నట్లుగా ఆ వాగ్దానాన్ని నిలబెట్టుకున్నామన్నారు. రైతులకు గతప్రభుత్వం విద్యుత్తు రాయితీని భారీమొత్తంలో పెండింగ్ పెట్టిందన్నారు. తమ ప్రభుత్వం రూ.8655కోట్లు ≫2

## లోకేష్ రెడ్‌బుక్ కేసు విచారణ 30కి వాయిదా

**విజయవాడ,జనవరి24,ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం ప్రభుత్వహయాంలో కుంభకోణాలపై కేసుల దర్యాప్తును ప్రభావితం చేసేలా కీలక సాక్షులను భయభ్రాంతులకు గురిచేసేలా నారా లోకేష్, అధికారులను బెదిరిస్తున్నారన్న సిఐడి పిటిషన్‌పై విచారణను విజయవాడ ఎసిబి కోర్టు ఈ నెల 30కి వాయిదా వేసింది. గతంలో ఆయన ఇచ్చిన 41ఏ నోటీసులకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని సిఐడి అధికారులు న్యాయ స్థానంలో పిటిషన్ దాఖలు చేసారు. ≫2

## 'జనసేన'కు గ్లాసు గుర్తు ఖరారు

**అమరావతి, జనవరి 24, ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేన పార్టీకి గాజు గ్లాసును గుర్తుగా ఖరారు చేస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు విడుదల చేసింది.. ఈ ఉత్తర్వులు ఈమెయిల్ ద్వారా జనసేనపార్టీ కేంద్ర కార్యాలయానికి అందాయి. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జనసేనపార్టీ అభ్యర్థులకు గాజుగ్లాసు గుర్తును కేటాయించాల్సిందిగా ఎపి ఎన్నికలసంఘానికి కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీచేసింది.

గత సార్వత్రిక ఎన్నికలు, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గాజు గ్లాసు గుర్తుపైనే జనసేన అభ్యర్థులు పోటీ చేసిన సంగతి విదితమే. ఈ ఉత్తర్వు కాపీలను పార్టీ లీగల్ సెల్ చైర్మన్ ఇవన సాంబశివ ప్రతాప్ బుధవారంపార్టీ అధ్యక్షుడు పవన్‌కల్యాణ్‌కు అందజేశారు.



## పవన్‌తో కొణతాల భేటీ

**అమరావతి, జనవరి 24, ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేన పార్టీలోకి చేరికలు ఊపందుకున్నాయి.. తాజాగా ఎస్వీబిసి మాజీ చైర్మన్ ప్రముఖ నటుడు పృధ్వీరాజ్, ప్రముఖ సినీ నృత్య దర్శకుడు షేక్ జానీ మాస్టర్ పార్టీలో చేరారు. బుధవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో అధ్యక్షుడు పవన్ కల్యాణ్ సమక్షంలో పార్టీలో చేరారు. ≫2

## నీటిలో తేలిన ఆధార్ కార్డులు!

### గిరిజనుల 236 ఆధార్ కార్డులు రాళ్లగెడ్డలో ప్రత్యక్షం

### ఈ ఘటనపై ఉన్నతధికారుల విచారణకు ఆదేశాలు

### హుకుంపేట పోస్టుమాస్టర్‌కు షోకాజ్ నోటీసులు జారీ

### కార్డులను ఆరబెట్టి గిరిజన లబ్ధిదారులకు అందజేత



రాళ్లగెడ్డలో నీటిలో పడేసి ఉన్న వాటిని తీస్తున్న వాలంటీర్

**పాడేరు/ హుకుంపేట,జనవరి24,ప్రభాతవార్త:** గిరిజనులకు సంబంధించిన ఆధార్ కార్డులు పోస్టల్ ద్వారా లబ్దిదారులకు అందించాల్సి ఉండగా హుకుంపేట తపాలా శాఖ పోస్టుమాస్టర్ విధులపట్ల ఎంతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వాటిని ఆధార్ కార్డులను పంపిణీ చేయకుండా సమీపంలో ఉన్న రాళ్లగెడ్డలో పారేసిన సంఘటనపై అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ విచారణకు ఆదేశించారు. అంతేకాకుండా విధులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహారించిన హుకుంపేట పోస్టు మాస్టర్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేస్తూ సంబందిత వ్యవహారంపై హుకుంపేట మండల తహశీల్దార్ రాజ్యలక్ష్మి విచారణ జరిపించామన్నారు. రాళ్లగెడ్డలో గిరిజనులకు సంబందించిన ఆధార్ కార్డులు పారేయడంపై విచారణ జరిపి ఈ నివేదికను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్,పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి అభిషేక్,హుకుంపేట పోలీస్ స్టేషన్,తపాలాశాఖ ఉన్నతధికారులను ఫిర్యాదు చేసినట్టు మండల తహశీల్దార్ రాజ్యలక్ష్మి తెలిపారు.వివరాల్లోకి వెళితే హుకుంపేట మండలం దిగుడుపుట్టు,డి.చింతలవీధి,గత్తూం,దాలిగుమ్మడి,జీలుగుపుట్టు,శోభకోట,మర్రిపుట్టు,బారాపల్లి,బారామసి,కుంతుర్ల గ్రామాలకు చెందిన 236 ఆధార్ కార్డులు హుకుంపేట పోస్టల్ బ్రాంచ్ పోస్టాఫీసుకు వచ్చాయి. అయితే వీటిని సంబందిత గిరిజనులకు పోస్టల్ సిబ్బంది ద్వారా ఆయా గ్రామాలకు వెళ్లి డెలివరీ చేయాల్సి ఉంది.

అయితే పోస్టు మాస్టర్ విధులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహారిస్తూ గిరిజనులకు ఎంతగానో ఉపయోగపడే ఆధార్ కార్డులను కొన్నిరోజులు పోస్టాఫీసులో లబ్దిదారులకు పంపిణీ చేయకుండా ఎవరికీ తెలియకుండా హుకుంపేట రాళ్లగెడ్డలో వీటిని పారేయడంతో గెడ్డలో ప్రత్యక్షం అయ్యాయి. ఈ కార్డులు గెడ్డలో కొట్టుకుపోతాయనుకున్నారు. అయితే మరుసటి రోజు హుకుంపేటకు చెందిన వాలంటీర్ హరి బహిర్భూమికి వెళ్లగా గెడ్డలో కొన్ని కొట్టుకుపోతూ,నీటిలో పడి ఉన్న ఆధార్ కార్డులను గుర్తించి వాటిని కొంతమంది సహకారంతో నీళ్లలో నుంచి బయటకు తీసారు. దీంతో ఆధార్ కార్డులను పరిశీలించగామండలంలో ఉన్న ≫2



బుధవారం విశాఖలో మాట్లాడుతున్న షర్మిల

## ప్రభుత్వ కంపెనీలనూ అమ్మేస్తున్న జగన్

### టిడిపి, బిజెపితో కుమ్మక్కై రాష్ట్రాన్ని నాశనం చేసిన వైఎస్సార్సీ

### జగన్ పార్టీనుంచి కాంగ్రెస్‌లోకి రానున్న 120 మంది

### విశాఖలో మీడియాతో పిసిసి చీఫ్ షర్మిల

**విశాఖసిటీ, జనవరి 24 ప్రభాతవార్త:** బిజెపితో వైఎస్సార్సీ కంటికి కనిపించని పొత్తు అని, టిడిపి అందరికీ చెప్పుకుంటూ పెట్టుకున్న పొత్తు అని రెండు పార్టీల వారు బిజెపికి తొత్తులుగా మారి వారి భుజాలపై మోస్తూన్నారని ఎపిపిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. బుధవారం ఆమె ఒక హోటల్‌లో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడారు. ముందుగా కొంత మంది వైఎస్సార్సీ నుండి ముఖ్యనాయకులు ≫2

## చంద్రబాబు బెయిలుపై 'సుప్రీం'కు ప్రభుత్వం

**విజయవాడ,జనవరి 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఇన్నర్ రింగు రోడ్డు కేసులో మాజీ ముఖ్యమంత్రి. టిడిపి అదినేత చంద్రబాబు బెయిల్‌పై ఎపి ప్రభుత్వం ఆశ్రయించింది. హైకోర్టు చంద్రబాబుకు బెయిల్ ఇవ్వడాన్ని సవాల్ చేసింది.ఈ కేసులో ఆయన సాక్షులను ప్రభావితులను చేసే అవకాశం ఉన్నందున ముందస్తు బెయిల్ రద్దు చేయాలని కోరింది,ఇన్నర్ రింగు రోడ్డు కేసులో చంద్రబాబు కీలక నిందితునిగా ఉన్నారు.ఆయన ఇన్నర్ రింగ్ రోడ్డు అంశంలో తన వ్యక్తిగత ప్రయోజనాల కోసం కొందరు సన్నిహితులకు అనుకూలరీతిలో వ్యవహరించారని సిఐడి ఆరోపణ,ఆ క్రమంలోనే ఆయన ఉండవల్లిలో ఉంటున్న నివాసగృహాన్ని లింగమనేని రమేష్ అనే వాణిజ్య,స్థిరాస్థి వ్యాపారి నుంచి పొందారని సిఐడి అభియోగించింది.ఈ కేసులో ఆయనతో పాటు అప్పటి పురపాలకశాఖ మంత్రి పి,నారాయణ, ఆయన బంధువులు నిందితులుగా ఉన్నారు.ఈ వ్యవహారంలో హైకోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేయడాన్ని సవాల్ చేసూనత సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేసింది. బెయిల్ రద్దు చేయాలని ఏపీ ప్రభుత్వం కోరింది.చంద్రబాబు ఇన్నర్‌రింగ్ రోడ్డు కేసులో ఎపి హైకోర్టు బెయిల్ ఇచ్చింది.దానిపై సిఐడి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.

**కోడికత్తి కేసులో శ్రీను బెయిల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్**

కోడికత్తి కేసులో నిందితుడు శ్రీను బెయిల్ పిటిషన్‌పై తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసింది. హత్యాయత్నం కేసులో నాలుగున్నరేళ్లకు పైగా నిందితుడు జైల్లో మగ్గుతున్నాడని. బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ గతంలో ఎస్ఐఏ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించడంతో ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. సీఎం జగన్ కోర్టుకు వచినచ సాక్ష్యం చెప్పకుండా విచారణ ప్రక్రియ ఆలస్యం అయ్యేలా చేస్తున్నారని. దీంతో నిందితుడు జైల్లోనే మగ్గుతున్నాడని పిటిషనర్ తరపు న్యాయవాది ధర్మాసనం దృష్టికి తెచ్చారు. హత్యాయత్నం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యకినత ఇంతకాలం జైల్లో ఉండటం సరికాదని కోర్టును వివరించారు. వాదనలు విన్న ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది.

## వేడెక్కుతున్న ఎన్నికల రాజకీయం

### నేడు షర్మిల, 29న చంద్రబాబు, 30న జగన్ ఏలూరు రాక

### వివిధ పార్టీల అగ్రనేతల పర్యటనలతో పెరిగిన ప్రచార హోరు

**ప్రభాతవార్త ప్రతినిధి-ఏలూరు :** రాష్ట్రంలో ఎన్నికల రాజకీయం వేడెక్కింది. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ప్రధాన పార్టీలైన వైఎస్సార్సీ, టిడిపి, జనసేన పార్టీలు పోటా పోటీగా ఎన్నికల వ్యూహాలు అమలు చేస్తూ తమ సత్తా చాటుకుంటుంటే బిజెపి సైతం తనదైన శైలిలో రాష్ట్రంలో పురంధరేశ్వరి ద్వారా ప్రచార కార్యక్రమాలకు పదును పెట్టింది. ఈ తరుణంలో కాంగ్రెస్ పార్టీ సైతం తామేమి తక్కువ కాదంటూ రాష్ట్ర రాజకీయాల్లో నూతన మార్పులు తీసుకువచ్చేందుకు వైఎస్.రాజశేఖరరెడ్డి తనయు రాలు వైఎస్.షర్మిలను ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా నియమించి రాష్ట్ర రాజకీయాల్లో రసవత్తర పోరుకు తెరలేపింది. ఈ తరుణంలో రాష్ట్ర రాజకీయాల్లో కీలక భూమిక పోషించే ఏలూరు జిల్లా వ్యాప్తంగా ఎన్నికల వాతావరణం జోరందుకుంది. ఇందులో భాగంగానే రాజకీయ పార్టీల అగ్రనేతలు ముందస్తు ఏలూరు జిల్లా పర్యటనలు తీవ్ర చర్చకు దారితీసి 2024వ సంవత్సరం ఏప్రిల్ నెలలో జరిగే సార్వత్రిక ఎన్నికల రణరంగం తీవ్ర పోటీని తలపిస్తుందని చెప్పవచ్చు. ప్రధానంగా ఏలూరు జిల్లాలో ప్రధాన పార్టీల అగ్రనే తలు తరచు పర్యటనలు చేస్తూ బహిరంగ సభలు, సదస్సులు నిర్వహిస్తుండటం రాజకీయ నేతల్లో తీవ్ర ఉత్కంఠకు దారితీసింది. ఇప్పటికే అధికార పార్టీ జిల్లాలో అసెంబ్లీ బరిలోకి దింపే ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించి ఆయా నియోజకవర్గాల్లో క్షేత్రస్థాయి పర్యటనలకు శంఖం పూరించి గత నాలుగున్నర సంవత్సరాలుగా వైఎస్సార్సీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించి 2024 సార్వత్రిక ఎన్నికల్లో తిరిగి అధికారం చేపట్టే విధంగా కృషి చేస్తుంది.

అదే విధంగా ప్రతిపక్ష టిడిపి, జనసేన పార్టీలు సైతం తమ అభ్యర్థులను అధికారికంగా ఇంకా పూర్తిగా ప్రకటించకపోయినప్పటికీ అసెంబ్లీ నియో జకవర్గ ఇన్‌చార్జిలను నియమించి వారిని సైతం నిత్యం క్షేత్రస్థాయిలో పర్యటనలు చేస్తూ అధికార పార్టీ పాలనపై విమర్శలు గుప్పిస్తూ ప్రజలకు దగ్గరయ్యేందుకు ప్రయత్నాలు చేస్తుంది. వీటితో పాటు బిజెపి సైతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో తమ పునాదులు వేసేందుకు అవగాహన సదస్సులు నిర్వహిస్తుంది. అయితే ఎన్నికల కమిషన్ ఏప్రిల్ నెలలో ఎన్నికలు జరుగుతాని స్పష్టం చేయడంతో ఏలూరు జిల్లలో పార్టీల అగ్రనేతలు సభలు నిర్వహించడానికి తేదీలు ఖరారు చేశారు. ఇందులో భాగంగానే ఈ నెల 25వ తేదీన ఏలూరు నగరంలో నూతన పిసిసి అధ్యక్షురాలు వైఎస్.షర్మిల తొలిసారి పార్టీ ముఖ్య నేతలతో ఎన్నికల సన్నాహక సదస్సు నిర్వహిస్తుండగా, 29వ తేదీన ఏలూరు జిల్లాలోని ఉంగుటూరు నియోజకవర్గ పరిధిలో గల భీమడోలు గ్రామంలో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు బహిరంగ సభ నిర్వహణకు టిడిపి నేతలు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మరో వైపు ఈ నెల 30వ ≫2



ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ కార్యకర్తలు బుధవారం న్యూఢిల్లీలో నిర్వహించిన రిపబ్లిక్‌డే వేడుకలకు హాజరైన ప్రధాని మోడీ

## కాంగ్రెస్ పార్టీవి చెత్త రాజకీయాలు: సిఎం జగన్

**తిరుపతిరూరల్, జనవరి 24 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ చెత్త రాజకీయాలకు నాంది పలుకుతూ, కుటుంబంలోనే చీలిక తెచ్చి డర్టీ రాజకీయాలు చేయడం పార్టీ సాంప్రదాయమని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం తిరుపతిలో జరిగిన ఓ మీడియా సంస్థ విద్యాసదస్సుకు ముఖ్యమంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యారంగంలో తమ ప్రభుత్వం తీసుకున్న అనేక మార్పులను వివరిస్తూ, అభివృద్ధి అంశాలను ప్రస్తావించారు. రాజకీయాల అంశానికివస్తే రాష్ట్రంలో చెత్తరాజకీయాలు నడుస్తున్నాయని, ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ కుటుంబంలో చీలిక తెచ్చి, తమ బాబాయిని వివేకానందరెడ్డిని మంత్రిగా చేసి, తమపై పోరాటానికి పావుగా వాడారనే విషయాన్ని గుర్తు చేశారు. చరిత్ర నుంచి గుణపాఠాలు నేర్చుకోని కాంగ్రెస్ మరోసారి తమపై తమ సోదరిని ప్రయోగించిందని, దేవుడే వారికి గుణపాఠం చెబుతారని సిఎం జగన్ వ్యాఖ్యానించారు. ప్రతి పక్షాలన్నీ ఏకమై తమ ప్రభుత్వంపై కుట్రరాజకీయాలకు పాల్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. పేదరిక నిర్మూలనకు నాణ్యమైన విద్య ప్రతి ఒక్కరికి అందాలన్న దృఢ సంకల్పంతో విద్యారంగంలో సమూలంగా మార్పులు తీసుకొచ్చామని తెలిపారు. మనబడి నాడు-నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను ఆధునీకరించి మౌలిక వసతులు కల్పించడంతో పాటు ప్రాథమిక విద్య నుండి ఇంగ్లీషు మీడియంను విద్యార్థులకు బోధిస్తున్నట్లు తెలిపారు. అమ్మఒడి ద్వారా ఆర్థిక చేయూతను అందిస్తున్నామన్నారు. నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇంగ్లీషు మీడియంను ప్రాథమిక విద్య నుండి అమలు చేయాలన్న ఉద్దేశాన్ని కొందరు పెద్దలు వ్యంగ్య వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. తాము ఎవరిపైన కక్ష పూరిత రాజకీయాలు చేయడం లేదన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విషయంలో కూడా చట్టం తన పని తాను చేసుకొంటూ వెళుతుందన్నారు.

# నిరాటంకంగా ఉచిత విద్యుత్తు

≫ విద్యుత్తు రాయితీలను రైతులకు చెల్లించిందన్నారు.నాణ్యమైన విద్యుత్తును తొమ్మిదిగంటల పాటు,నిరంతరాయంగా సరఫరా చేయడం కోసమే మీటర్ల ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ విషయంపై రైతులకు అధికారులు అవగాహన కలిగించాలన్నారు.ఉచిత సరఫరా,మీటర్ల అమరిక తదితరంశాలపై రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కలిగించాలని అధికారులను ఆదేశించారు.వ్యవసాయానికి అవసరమైన విద్యుత్తు విషయంలో మరో మూడు,నాలుగు దశాబ్దాలు పాటు ఇబ్బందులు లేకుండా మనం చర్యలు తీసుకుంటున్నామన్నారు. 10వేలమేగావాట్ల విద్యుత్తు ప్లాంట్లు ఏర్పాటుకు సంబంధించిన ప్రణాళిక, ఒప్పందం తదితరఏర్పాట్లు చురుగ్గా ముందుకు సాగాలన్నారు..క్షేత్ర స్థాయిలో గ్రామసచివాలయాల ఉద్యోగులు,గ్రామ వాలంటీర్లు ఉచిత విద్యుత్తు.మోటారుల గురించి రైతులకు నేరుగా వివరించాలన్నారు.వ్యవసాయ మోటార్లు అమర్చినంత మాత్రం చేత రైతులకు అదనంగా ఒక్క రుపాయి కుడా పడదన్నారు. మీటర్లు ఏర్పాటు చేయడం వలన ప్రతి 15 నిమిషాలకు ఒక పర్యాయం విద్యుత్తు సరఫరాను గురించి తెలుసుకునే వీలు కలుగుతుందన్నారు.దీని వల్ల ఎటువంటి అంతరాయం కలుగకుండా తొమ్మిదిగంటల పాటు విద్యుత్తు సరఫరా చేయవచ్చునన్నారు.విద్యుత్తు బిల్లుల మొత్తాన్ని ప్రభుత్వం నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమచేస్తుందన్నారు,.ఆ తరువాత రైతులు అదే నగదును విద్యుత్తు బిల్లు కింద డిస్కములకు చెల్లిస్తారన్నారు.ఈ మొత్తం ప్రక్రియలో రైతులకు ఏ మాత్రం భారంపడదన్నారు.ఈ విషయమై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు.ఆ మేరకు అన్ని గ్రామ సచివాలయాల్లో పోస్టర్లు తప్పని సరిగా ప్రదర్శించాలనా న్నరు.నాణ్యమైన విద్యుత్తును పగటిపూట తొమ్మిదిగంటల పాటు సరఫరా చేయడానికే మీటర్లు వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు అధికారులు రైతులకు అర్థమయ్యే విధంగా చెప్పాలన్నారు.ఆ ప్రక్రియలో భాగంగా గ్రామ,మండల,డివిజన్.జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన కమిటీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

# విచారణ 30కి వాయిదా

≫ గతంలో 41ఏ నోటీస్ కింద సిఐడి విచారణకు హాజరైన సందర్భంగా విధించిన ఆంక్షలను ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించడం,ఈ కేసుల్లో కీలక సాక్షులుగా ఉన్న అధికారులు,న్యాయస్థానంలో వాంగ్మూలాలు ఇచ్చిన అధికారులు పేర్లను రెడ్‌బుక్‌లో రాసానన్నారు.
వారి సంగతి తేలుస్తానని లోకేష్ పలు మీడియా సంస్థలకు ఇచ్చిన ఇంటర్వ్యూల్లో బెదిరించిన విషయాన్ని ఆధారాలతో సహా నివేదించింది.రెడ్ డైరీ పేరుతో కీలక సాక్షులను బెదిరిస్తున్న లోకేశ్ అరెస్ట్ చేసేందుకు అనుమతించాలని పిటిషన్‌లో అభ్యర్థించింది.ఈ కేసులో జారీ చేసిన నోటీసులను తీసుకునేందుకు లోకేష్ విముఖత వ్యక్తం చేసారు.ఈ నోటీసులు అందించేందుకు వెళ్లిన సిఐడి అధికారులకు అందుబాటులోకి రాలేదు.దాంతో నోటీసులను పోస్టు లోకేష్ నివాసానికి పంపారు.ఆ నోటీసులను తీసుకునేందుకు లోకేష్ నిరాకరించారు.
నోటీసులను లోకేష్ మొబైల్ నంబర్‌కు వాట్సాప్ ద్వారా పంపించినా కుడా ఆయన స్పందించలేదన్నారు.దాంతో ఆ విషయాన్ని కుడా సిఐడి అధికారులు న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు.
న్యాయస్థానం ద్వారా నోటీసులు జారీ చేయాలని కోర్టు రిజిస్ట్రార్‌ను న్యాయమూర్తి ఆదేశించారు.
లోకేష్‌గాని,ఆయన తరపున న్యాయవాదులుగాని విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొంది.
ఈ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేసేందుకు గడువు కావాలని లోకేష్ తరపు న్యాయవాదులు ఏసీబీ న్యాయస్థానాన్ని కోరారు.ఈ కేసులో తదుపరి విచారణను ఈ నెల 30కి వాయిదా వేసింది.

# నీటిలో తేలిన ఆధార్ కార్డులు!

≫ గిరిజన గ్రామాలకు చెందిన 236 మంది గిరిజనుల పేర్లతో ఆధార్ కార్డులు ఉన్నాయి.ఈ విషయంపై సంబందిత అధికారులకు సమాచారం అందటంతో ఎంతో విలువైన ఆధార్‌కార్డులను లబ్దిదారులకు అందించ కుండా గెడ్డలో పోస్టు మాస్టార్ పారేయడంతో ఉన్నతధికారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఈ ఘటనపై తీవ్ర స్థాయిలో స్పందించి విచారణకు ఆదేశించారు. రాళ్లగెడ్డలో పారేసిన ఆధార్ కార్డులను బయటకు తీసి ఈ కార్డులను ఆరబెట్టి సంబందిత గ్రామాలకు వెళ్లి ఆధార్ కార్డులను అందజేసారు.అయితే ఉద్దేశ పూర్వకంగానే పోస్టు మాస్టర్ రాళ్లగెడ్డలో ఆధార్ కార్డులను పారేసారని నిర్ధారణకు వచ్చినట్టు తెలిసింది.ఇదిలా ఉండగా ఆధార్ కార్డులను గెడ్డలో పడేసిన సంఘటనపై తపాలాశాఖ ఉన్నతధికారులు తీవ్రంగా పరిగణిస్తూ ఈఘటనపై బుధవారం హుకుంపేటవచ్చి విచారణ నిర్వహించి వెళ్లినట్టు తెలిసింది.ఆధార్‌కార్డు అన్నింటికీ ఆధారంగా ఉండటమే కాకుండా ప్రభుత్వ పథకాలు పొందటానికి ముఖ్యభూమిక పోషిస్తున్న ఈ కార్డులను పోస్టు మాస్టార్ ఈ విధంగా వ్యవహరించడం పట్ల పలువురు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

# కొణతాల భేటీ

≫ ఈసందర్భంగా వీరికి పార్టీ కండువాలు కప్పి పవన్ సాదారంగా ఆహ్వానించారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పార్టీ గెలుపుకోసం కృషిచేయాలని, పార్టీ విధానాలను, సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పవన్ సూచించారు.ఎన్నికల ప్రచారంలో చురుగ్గా ముందుకు వెళ్లాలని, పార్టీ కార్యక్రమాల్లో ఉత్సా హంగా పాల్పంచుకోవాలనిచెప్పారు.
ఈసందర్భంగా పృధ్వీరాజ్ తన కుటుంబసభ్యులను పవన్‌కు పరిచయం చేశారు.ఇదిలా ఉండగా మాజీ సీనియర్ నాయకుడు కొణతాలరామకృష్ణ బుధవారం జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్‌తో భేటీ అయ్యారు. ఈసందర్భంగా రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై చర్చించారు.

| SINGAM KUIL RED WEDNESDAY DrawDate on:24/01/24 | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:223 | DAY - KUIL SERIES Dr No:223 |
| 1st Prize Rs.100000/- 294972 | 1st Prize Rs.100000/- 963856 |
| 2nd Prize Rs.7000/- 32840 | 2nd Prize Rs.7000/- 34904 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10761 25019 51959 51962 55842 | 09135 09626 21864 41239 47288 |
| 60194 80594 86232 94785 98565 | 49531 60888 65350 66586 96031 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0640 1367 2071 2794 4323 4568 5698 | 0866 4848 6354 6522 7208 7298 7870 |
| 6485 6543 9027 | 8807 9336 9868 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0152 1687 1826 3436 4214 4805 4866 | 1281 2158 2507 4276 4954 7052 7388 |
| 6863 6988 9491 | 8326 8380 8874 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0076 1295 2215 3544 5302 7366 9100 | 0028 1057 2683 5097 6201 7963 9520 |
| 0083 1298 2444 3710 5353 7597 9132 | 0070 1086 2714 5121 6323 8061 9552 |
| 0087 1325 2453 3791 5713 7815 9143 | 0197 1308 2859 5151 6422 8113 9558 |
| 0147 1378 2478 3830 5928 7905 9208 | 0336 1419 2995 5166 6458 8289 9599 |
| 0229 1411 2520 3967 5975 8107 9309 | 0353 1602 3283 5333 6549 8444 9686 |
| 0271 1431 2559 3984 6009 8142 9360 | 0416 1609 3348 5387 6626 8542 9728 |
| 0755 1452 2599 4489 6055 8225 9457 | 0474 1674 3512 5540 6884 8543 9799 |
| 0809 1513 2771 4624 6217 8226 9684 | 0492 1678 3701 5552 7233 8650 9916 |
| 0826 1602 2778 4679 6339 8242 9895 | 0524 1762 3707 5582 7270 8886 9931 |
| 0854 1794 2801 4800 6492 8356 9994 | 0610 1896 4219 5618 7490 9118 9959 |
| 0872 1951 2941 4826 6512 8437 | 0688 1913 4265 5801 7735 9142 |
| 1001 2047 3093 4858 6585 8546 | 0689 2155 4482 6039 7776 9184 |
| 1148 2159 3165 5193 6606 8618 | 0748 2391 4489 6056 7787 9421 |
| 1281 2198 3434 5206 7185 8622 | 0997 2474 4854 6104 7837 9462 |
| 1282 2203 3529 5298 7336 8900 | 1016 2622 4885 6186 7878 9504 |

| ROSA DEAR PEARL WEDNESDAY DrawDate on:24/01/24 | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:223 | DAY - DEAR SERIES Dr No:223 |
| 1st Prize Rs.100000/- 651177 | 1st Prize Rs.100000/- 469647 |
| 2nd Prize Rs.7000/- 03683 | 2nd Prize Rs.7000/- 92803 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02200 03739 12703 13630 47068 | 07434 38155 38635 41038 48973 |
| 63301 68038 71503 78002 99056 | 54405 61444 62027 71186 86449 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0875 0961 2426 6658 7229 8387 8706 | 0404 2938 4232 4915 5109 5340 6560 |
| 8890 8989 9283 | 6796 8018 8267 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0470 1889 2284 4241 4396 5062 5277 | 1191 1425 3128 3832 4122 4812 7555 |
| 6549 8530 9441 | 8777 8897 9993 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0055 1624 2927 4618 6071 7729 9102 | 0093 1236 2179 3992 5311 6735 8788 |
| 0109 1798 3068 4633 6102 7812 9107 | 0137 1373 2207 4149 5432 6994 8901 |
| 0151 2049 3142 4852 6338 7887 9201 | 0160 1407 2268 4359 5522 7011 8923 |
| 0203 2085 3280 4888 6396 7920 9263 | 0228 1424 2275 4446 5575 7191 8972 |
| 0242 2189 3488 5064 6417 7975 9417 | 0301 1498 2306 4589 5576 7212 9223 |
| 0707 2253 3505 5352 6636 8032 9503 | 0446 1501 2411 4698 5809 7231 9411 |
| 0785 2329 3607 5404 6882 8122 9575 | 0476 1583 2498 4772 6121 7273 9452 |
| 0793 2359 3658 5434 6908 8155 9634 | 0534 1642 2654 4918 6181 7291 9553 |
| 0974 2489 3820 5563 7152 8328 9661 | 0571 1662 2714 4921 6255 7449 9643 |
| 1099 2505 3933 5710 7187 8573 9741 | 0924 1786 2838 4940 6357 7473 9717 |
| 1212 2520 4079 5759 7349 8686 | 0967 1789 3008 4953 6402 7501 |
| 1446 2581 4213 5919 7366 8728 | 0978 1891 3264 5071 6467 7624 |
| 1456 2583 4319 5936 7374 8772 | 1084 1901 3337 5078 6552 7659 |
| 1467 2588 4326 5950 7576 8925 | 1141 2050 3541 5111 6555 8096 |
| 1504 2842 4400 5988 7634 8938 | 1196 2125 3853 5215 6710 8481 |

| THANGAM VAIRAM FORTUNE WEDNESDAY DrawDate on:24/01/24 | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:223 | DAY - VAIRAM SERIES Dr No:82 |
| 1st Prize Rs.100000/- 867321 | 1st Prize Rs.50000/- 126117 |
| 2nd Prize Rs.7000/- 15781 | 2nd Prize Rs.7000/- 41708 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 21079 38604 38847 49935 62925 | 06945 20366 24791 28512 57640 |
| 65481 67669 89686 97216 99128 | 60479 65805 73073 95986 96574 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0351 2454 3264 3273 4475 4906 5175 | 0189 0800 2207 2706 4026 4358 4548 |
| 5981 8976 9571 | 6464 7379 7990 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0418 2522 2781 4435 4979 5706 6740 | 0148 0238 3621 6528 6745 7007 7772 |
| 8091 8329 8421 | 9230 9263 9995 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0099 1216 2585 4399 5867 7769 8981 | 0247 1960 3876 5371 6731 7726 8937 |
| 0252 1291 2597 4423 6004 7839 9162 | 0351 2075 4038 5645 6770 7774 9021 |
| 0392 1485 2658 4445 6009 7872 9196 | 0522 2089 4092 5702 6779 7776 9305 |
| 0409 1512 2780 4491 6034 7917 9282 | 1049 2134 4115 5751 6901 7817 9477 |
| 0554 1622 2803 4588 6116 8071 9439 | 1072 2258 4286 5773 6953 7855 9562 |
| 0594 1639 3086 4668 6156 8212 9529 | 1125 2505 4360 5793 7102 7892 9636 |
| 0620 1743 3239 4720 6175 8237 9615 | 1178 2512 4574 5876 7114 7971 9705 |
| 0667 1787 3544 4868 6378 8419 9677 | 1188 2779 4614 5960 7171 8037 9722 |
| 0849 1811 3641 5031 6401 8634 9825 | 1226 2830 4672 5988 7326 8207 9897 |
| 0910 2028 3891 5401 6479 8639 9970 | 1300 2911 4704 5998 7380 8251 9951 |
| 0947 2058 3895 5502 6488 8678 | 1308 2994 4934 6046 7436 8257 |
| 0975 2060 4169 5511 6572 8769 | 1539 3025 4989 6258 7643 8580 |
| 0993 2147 4320 5530 7130 8854 | 1819 3152 5112 6263 7651 8648 |
| 1072 2548 4347 5712 7426 8965 | 1900 3418 5182 6379 7675 8673 |
| 1089 2571 4384 5764 7718 8972 | 1947 3860 5315 6639 7676 8840 |

| NALLANERAM MANI FORTUNE WEDNESDAY DrawDate on:24/01/24 | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:223 | DAY - MANI SERIES Dr No:82 |
| 1st Prize Rs.50000/- 335282 | 1st Prize Rs.50000/- 583731 |
| 2nd Prize Rs.7000/- 50602 | 2nd Prize Rs.7000/- 28817 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 22792 28315 30490 38817 57658 | 12661 24958 28045 46282 47863 |
| 59121 62706 65445 76484 78485 | 51101 54656 74472 83653 87469 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0353 1644 2913 4355 5756 6437 7908 | 0848 1897 2098 6043 6386 6714 8507 |
| 8322 8365 8691 | 9213 9454 9570 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0152 0839 1025 1431 5517 5816 5965 | 1452 1966 4375 4880 5052 7080 8049 |
| 6132 6512 9938 | 8154 8574 9485 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0205 2075 2981 4440 6478 7997 9324 | 0054 1467 2753 4602 6190 8283 9135 |
| 0240 2104 3041 4484 6558 8249 9342 | 0253 1608 2955 4741 6192 8295 9214 |
| 0479 2114 3136 4491 6588 8379 9628 | 0342 1723 3138 4754 6274 8316 9288 |
| 0634 2197 3140 4512 6831 8447 9643 | 0386 1758 3188 4783 6339 8363 9437 |
| 0796 2240 3230 4522 6868 8511 9648 | 0536 1797 3226 4962 6364 8430 9531 |
| 0993 2252 3311 4696 7011 8519 9694 | 0643 1863 3304 5104 6559 8477 9543 |
| 1028 2320 3340 4745 7231 8582 9719 | 0713 1956 3310 5387 6658 8519 9784 |
| 1112 2327 3636 5138 7484 8656 9751 | 0787 2291 3363 5578 6685 8592 9830 |
| 1147 2485 3667 5376 7687 8940 9867 | 0890 2304 3785 5742 6710 8612 9853 |
| 1273 2642 3722 5443 7701 8973 9887 | 1025 2327 3830 5849 6907 8632 9904 |
| 1407 2682 3847 5660 7729 9066 | 1064 2475 4367 5903 6951 8707 |
| 1805 2685 3910 6096 7787 9119 | 1065 2497 4462 5907 7793 8793 |
| 1860 2709 3928 6216 7927 9129 | 1167 2617 4515 5937 7831 8815 |
| 2044 2716 4317 6268 7948 9132 | 1168 2632 4521 5999 7924 8846 |
| 2058 2944 4333 6303 7954 9176 | 1433 2639 4585 6163 8279 8926 |

| KUMARAN VISHNU STAR WEDNESDAY DrawDate on:24/01/24 | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:223 | DAY - VISHNU SERIES Dr No:223 |
| 1st Prize Rs.50000/- 155180 | 1st Prize Rs.50000/- 237343 |
| 2nd Prize Rs.7000/- 25571 | 2nd Prize Rs.7000/- 65622 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18689 24192 26750 43327 53333 | 03376 05232 13920 18318 19202 |
| 91143 93936 94183 95980 97645 | 25700 39226 63923 72267 96066 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2254 2410 3226 4727 4817 4857 4887 | 0251 1631 2249 2672 3326 3494 5814 |
| 7304 8479 9445 | 6166 6332 8113 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0726 0753 2038 4859 4955 6010 6379 | 1909 2947 4005 4623 5624 6446 6893 |
| 7319 9008 9851 | 8291 8380 9384 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0235 1829 3131 4429 6107 8009 9357 | 0189 1544 2801 4443 5608 6872 8532 |
| 0306 1880 3416 4553 6167 8036 9440 | 0301 1606 2880 4521 5639 7052 8746 |
| 0594 2013 3520 4580 6329 8199 9482 | 0489 1820 3169 4572 5647 7216 8994 |
| 0700 2087 3552 4835 6619 8246 9541 | 0555 1879 3252 4629 5657 7356 9356 |
| 0968 2148 3691 4928 6785 8362 9621 | 0606 2181 3391 4720 5754 7529 9664 |
| 0974 2198 3827 5044 6802 8388 9694 | 0717 2213 3499 4789 6038 7714 9737 |
| 1110 2226 3976 5427 6823 8441 9753 | 0774 2234 3595 4932 6161 7981 9818 |
| 1114 2435 3992 5523 7088 8454 9774 | 0828 2279 3770 5070 6262 8037 9898 |
| 1188 2488 4055 5565 7179 8518 9879 | 0883 2282 3868 5142 6427 8094 9911 |
| 1208 2494 4100 5636 7226 8739 9915 | 0906 2341 4149 5143 6461 8143 9942 |
| 1229 2670 4136 5686 7545 8891 | 0913 2421 4169 5182 6601 8206 |
| 1265 2703 4343 5703 7677 9062 | 0996 2536 4306 5304 6612 8310 |
| 1404 2861 4349 5785 7721 9081 | 1119 2548 4340 5394 6629 8356 |
| 1601 2923 4391 5799 7950 9084 | 1147 2729 4361 5459 6700 8393 |
| 1640 3049 4406 6086 8008 9286 | 1423 2773 4437 5583 6750 8492 |

| SWARNALAXMI LION EMERALD WEDNESDAY DrawDate on:24/01/24 | |
|---|---|
| SWARNALAXMI SERIES Dr No:223 | DAY - LION SERIES Dr No:82 |
| 1st Prize Rs.50000/- 638896 | 1st Prize Rs.50000/- 237191 |
| 2nd Prize Rs.7000/- 84433 | 2nd Prize Rs.7000/- 26604 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16236 27865 38217 49645 51413 | 15484 26926 37988 48714 59630 |
| 62122 73206 73983 84980 95885 | 61777 72968 83767 83984 94300 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1307 1801 2345 2585 2834 4291 5346 | 0267 2545 3661 4352 4722 6418 6474 |
| 7070 7838 8393 | 6821 7103 7362 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0788 1023 1121 5598 7832 8644 8792 | 0924 0933 1686 4226 4558 4914 5565 |
| 9274 9398 9962 | 8577 8977 9986 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0128 1933 3446 4795 6149 7659 9100 | 0095 1130 2302 3565 5248 7037 9095 |
| 0315 2041 3566 4828 6191 7942 9190 | 0097 1163 2487 3673 5355 7105 9105 |
| 0341 2082 3587 4874 6241 7975 9236 | 0119 1324 2558 3843 5448 7118 9266 |
| 0418 2197 3889 4997 6379 8255 9239 | 0121 1450 2601 3846 5668 7148 9320 |
| 0540 2281 3914 5015 6412 8261 9334 | 0154 1461 2698 3867 5724 7600 9432 |
| 0738 2300 3919 5107 6632 8287 9350 | 0195 1583 2753 3876 5752 7822 9473 |
| 0836 2675 3963 5210 6984 8401 9501 | 0279 1617 2854 3983 6020 8013 9750 |
| 0844 2687 4109 5248 7013 8719 9712 | 0404 1630 2888 4176 6116 8057 9823 |
| 1200 2849 4173 5488 7022 8752 9741 | 0467 1635 2966 4260 6299 8118 9936 |
| 1299 2883 4314 5592 7171 8773 9933 | 0653 1682 3016 4274 6333 8212 9984 |
| 1414 2964 4414 5610 7272 8839 | 0705 1928 3042 4407 6348 8739 |
| 1671 3039 4437 5834 7281 8856 | 0736 1995 3105 4723 6721 8803 |
| 1795 3070 4479 5895 7298 9012 | 0798 2022 3226 4852 6726 8896 |
| 1815 3148 4515 5931 7311 9014 | 1023 2205 3484 4933 6904 8916 |
| 1846 3423 4682 6045 7608 9077 | 1062 2287 3495 4938 7003 8933 |



న్యూఢిల్లీలో రిపబ్లిక్‌డే వేడుకలకు సిద్ధమైన డిఆర్‌డిఓ శకటం

## అణగారిన వర్గాల అస్తిత్వాన్ని నిలిపేందుకే వారికి సంక్షేమంలో భాగస్వామ్యం: సజ్జల

**విజయవాడ,జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** అణగారిన వర్గాల అస్తిత్వాన్ని నిలిపేందుకు, సంక్షేమంలో వారిని భాగస్వామ్యులను చేసేందుకు సిఎం జగన్ ఎందరు ఎన్ని అడ్డంకు సృష్టించినా అడుగులు ముందుకు వేస్తుంటారని ఏపీ ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేసారు.విజయవాడలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఎస్సీ,ఎస్టీ గెజిటెడ్ ఆఫీసర్ల సంక్షేమ సంఘం 2024- డైరీని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం జగన్, అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసి తన చిత్తశుద్ధి నిరూపించుకున్నారన్నారు.
పథకాలు, సంస్కరణల్లో సీఎం జగన్ బడుగు బలహీన వర్గాలకు పెద్ద పీట వేసారు.అణగారిన వర్గాలను తీర్చిదిద్దిన ఘనత సీఎం జగన్‌కే దక్కిందన్నారు. టిడిపి హాయంలో పథకాలు కొందరికే దక్కేవన్నారు.సిఎం జగన్ అర్హులైన వారిని వెతికి మరీ ఇచ్చారన్నారు.ఈ నాలుగున్నర ఏళ్ళలో జరిగినంత సంక్షేమం స్వాతంత్ర్యం వచ్చిన తరువాత జరుగలేదన్నారు.ఎన్నికలు జరుగబోతున్నాయి.మీ భవిష్యత్తు మారాలంటే, మీరంతా ప్రభుత్వం చేస్తున్న మేలును ప్రజల్లోకి తీసుకుని వెళ్ళాలి,ఏ చిన్న తేడా జరిగినా పేదలకు జరుగుతున్న మంచి దూరరమైపోతుంది.ప్రభుత్వం ఏమీ చేయడం లేదని విపక్షాలు విష ప్రచారం చేస్తున్నాయి.వారి అనుకూల ప్రసారమాధ్యమాలు రెచ్చిపోయి వ్యవహరిస్తున్నాయి. అభివృద్ధికి పబ్లిసిటి అవసరంలేదని సిఎం జగన్ భావించారు. ఎంఎల్‌సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్ మాట్లాడుతూ దళిత,బహుజన బంధువు సిఎం జగన్ ఉన్నారు.

## జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలుగా గ్రామ, వార్డు సచివాలయాలు

**విజయవాడ,జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలుగా గ్రామ, వార్డు సచివాలయాలను మార్పు చేస్తూ నిర్ణయం తీసుకుంది. పంచాయతీ కార్యదర్శులు, వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలను జాయింట్ సబ్ రిజిస్ట్రార్‌లుగా గుర్తింపును ఇచ్చింది.

## వైఎస్ వివేకా హత్యకేసు నిందితుడు దస్తగిరికి బెయిల్ మంజూరు

**పులివెందుల, జనవరి 24, ప్రభాతవార్త :** మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో నిందితుడిగా ఉన్న షేక్ దస్తగిరికి కిడ్నాప్‌కేసుకు సంబంధించి హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ విషయాన్ని దస్తగిరి తరపు న్యాయవాది జడ శ్రావణ్ కుమార్ వెల్లడించారు. ఎర్రగుంట్లలో ఓ ప్రేమ వ్యవహారంలో అమ్మాయిని కిడ్నాప్ చేశారన్న కేసులో దస్తగిరిని పోలీసులు అదుపులోకి తీసుకుని న్యాయస్థానంలో హాజరు పరిచారు. న్యాయమూర్తి ఆదేశాల మేరకు గత 86 రోజులుగా కడప జైలులో రిమాండ్‌లో ఉన్నారు. వేముల పోలీసుస్టేషన్‌లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కింద కేసు నమోదైంది. ఈ కేసును అటాచ్ చేశారు. ఈ రెండు కేసులపైన సబ్‌జైలులో రిమాండ్‌లో ఉన్న దస్తగిరికి బెయిల్ మంజూరైంది.

# పోస్టుల భర్తీ ఆరంభం

≫ సడలింపు కల్పించారు.అభ్యర్థులు దరఖాస్తు రుసుం రూ.250తో పాటు ప్రాసెసింగ్ ఫీజు రూ.120 చెల్లించాల్సి ఉంటుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులు, ఎక్స్‌సర్వీస్‌మెన్, తెల్లరేషన్ కార్డు కలిగిన మహిళలతో పాటు మరికొందరికి ప్రాసెసింగ్ ఫీజు నుంచి మినహాయింపు.పరీక్ష విధానం,మార్కులు కేటాయింపు విధానాన్ని గమనిస్తే, డిగ్రీ కాలేజీ లెక్చరర్ పోస్టులకు కంప్యూటర్ ఆధారిత పరీక్ష ఆబ్జెక్టివ్ రూపంలో ఉంటుంది.మెత్తం 450 మార్కులకు పరీక్ష ఉంటుంది.పేపర్-1జనరల్ స్టడీస్,మెంటల్ ఎబిలిటీతో ఉంటుంది.150 ప్రశ్నలకు 150మార్కులు. ఈపరీక్షకు150 నిమిషాలు కేటాయించారు. అలాగే, అభ్యర్థులు ఎంచుకున్న సబ్జెక్టుపైనే పేపర్-2 పరీక్ష ఉంటుంది.150 ప్రశ్నలకు 300 మార్కులు ఉంటాయి.150 నిమిషాల్లో పరీక్ష పూర్తి చేయాల్సి ఉంటుంది.ఒక్కో తప్పు సమాధానానికి 1/3 నెగెటివ్ మార్కు ఉంటుంది.ఈపరీక్షకు దరఖాస్తు చేసుకొనే అభ్యర్థులకు ఉండాల్సిన విద్యార్హతలు,సబ్జెక్టుల వారీగా పరీక్ష సిలబస్, కేటగిరీలు, జోన్‌లవారీగా పోస్టులు.. తదితర పూర్తి వివరాలను పిడిఎఫ్‌లో చూడోచ్చని ఎపిపిఎస్సీ అధికారులు తెలిపారు.

# ప్రభుత్వ కంపెనీలనూ అమ్మేస్తున్న జగన్

≫ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలోకి చేరే వారికి కండువా కప్పి స్వాగతం పలికారు. కాంగ్రెస్ నగర అధ్యక్షుడు గొంపా గోవింద్ ఆధ్వర్యంలో వైసీపీ నాయకుడు కొయ్యా ప్రసాద్‌రెడ్డి తో పాటు సుమారు 120 మంది కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో కుమ్మక్కు రాజకీయాలు జరుగుతున్నాయని వాటికి టిడిపి , వైఎస్సార్సీ బిజెపి కుమ్మక్కు రాజకీయాలే నిదర్శనం అని ఏపీ పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. రాష్ట్రం విడిపోయిన తరువాత పది సంత్సరాలు ప్రత్యేకహోదా కల్పిస్తామని చెప్పితే కాదు 15 సంత్సరాలు ప్రత్యేక హోదా కావాలని మాయ మాటలు చెప్పిన బిజేపీ అధికారంలోకి వచ్చిందని అప్పుడు అధికారంలో ఉన్న టీడీపీ ప్రత్యేక హోదా కోసం మాట్లాడకుండా ఉండి పేకేజీ అని ప్రజల వద్దకు తీసుకుని చంద్రబాబు వచ్చారని తెలిపారు. అదే సమయంలో అధికారం కోసం వైసీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి చంద్రబాబు ప్రత్యేక హోదా తీసుకొని రాలేరని తాను అధికారంలోకి వచ్చిన వెంటనే కేంద్రం మెడలు వంచి ప్రత్యేకహోదా తీసుకొని వస్తానని చెప్పి తనకు 25 మంది ఎంపీలు కావలని అడిగారని గుర్తు చేసారు. దీంతో ఆంధ్ర ప్రజలు జగన్‌కు ఎన్నుకోవడం తో అధికారంలోకి వచ్చినతరువాత ఒక్క సారైనా ప్రత్యేక హోదా కోసం గాని పేకేజీ కోసం గాని అడిగిన దాఖలాలు లేవని ఆమె విరుచుకుపడ్డారు. అధికారంలోకి రాకముందు జగన్‌మోహన్‌రెడ్డి ప్రతేక హోదా అని రైల్వే జోన్ అని ఎన్నో చెప్పి వాటికి కోసం పోరాటాలు చేసారని ఇప్పుడు ఆ పోరాటాలు ఎక్కడ ఉన్నాయని ఎద్దేవా చేసారు. కాంగ్రెస్ హైయాంలో గంగవరం పోర్టు నిర్మాణం చేపట్టి కొంత వాటా ప్రభుత్వానికి ఉంచి గంగవరం పోర్టుకు అనుమతులు ఇచ్చిన మహానుభావుడు రాజశేఖర్‌రెడ్డి అని ఆమె చెప్పారు. అటువంటి ఆయన కడుపున పుట్టిన కుమారుడు జగన్‌మోహన్‌రెడ్డి ఆ గంగవరం పోర్టు ను సర్వనాశనం చేసి ఆరు వందల కోట్లు రూపాయలకు అమ్మకాలు చేసారని ఆదాని చేతుల్లో పెట్టారని దీంతో ప్రజలకు గంగవరం పోర్టు పూర్తిగా దూరం చేసారని ఆమె ఆవేదన వ్యక్తంచేసారు. ఇందిరాగాంధీ శంఖుస్థాపన చేసిన స్టీల్‌ప్లాంట్‌ను అడ్డుగోలుగా అమ్మేస్తానని ప్రకటిస్తే వాటి కోసం మాట్లాడేది లేదని , పోలవరం రాష్ట్రానికి ఒక వరం అని అటువంటి పోలవరం సర్వనాశనం చేసారని , పేకేజీలు తీసుకొనిరాలేరని , ప్రత్యేకహోదా తేలేరని రైతులను ఆదుకోలేరని ఆమె ఆవేదన వ్యక్తం చేసారు. వైఎస్సార్సీ, టిడిపి పోవాలని తిరిగి కాంగ్రెస్ అధికాంలోకి వస్తుందని ఆమె ఆశా భావాన్ని వ్యక్తం చేసారు. అప్పట్లో స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి అన్ని కార్యక్రమాలు చేపట్టారంటే కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో రాజశేఖరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండటంతో ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని ఆమె తెలియజేశారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత మన రాష్ట్రాన్ని తుంగలోకి తొక్కిందని అటువంటి పార్టీని బంగాళఖాతంలో కలిపేందుకు ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త నడుంబిగించి ఒక సైనికుడై పోరాటం చేయ్యాలని ఆమె పిలుపు నిచ్చారు. ప్రతీ కార్యకర్త కూడా రెండు నెలలపాటు కష్టపడాల్సిన సమయం ఆశన్నమైందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి జేడీ శీలం, ఏపీ మాజీ మంత్రి రఘువీరా రెడ్డి , ఆంధ్రప్రదేశ్ పిసిసి మాజీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు. ఎపిసిసి ఉపాధ్యక్షులు వేగి వెంకటేష్, సోడదాసు సుధాకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేడెక్కుతున్న ఎన్నికల రాజకీయం

≫ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి, వైఎస్సార్సీ పార్టీ అధినేత వైఎస్.జగన్మోహనరెడ్డి ఏలూరు జిల్లాలో సభ నిర్వహించడానికి తేదీ ఖరారు చేసి సభను విజయవంతం చేయడానికి ఏర్పాట్లు ముమ్మరం చేశారు. ఈ విధంగా ఏలూరు జిల్లాలో పార్టీ అగ్రనేతల వరుస పర్యటనలు చేయనుండటం ఎన్నికల సభలకు శంఖారావం పూరించినట్లు అయ్యింది. ఈ సభలు తర్వాత ప్రజల నాడి తెలుసుకునేందుకు కొంత వరకు అవకాశం ఏర్పడుతుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. కాగా నెల రోజులు ముందు మాత్రమే ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వనున్న నేపథ్యంలో ఫిబ్రవరి నెలాఖులోగా పార్టీల ముఖ్య నేతలు ప్రాథమిక స్థాయిలో ముఖ్య నాయకులను ఉత్సాహపరిచి ఆయా పార్టీలను క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు 25,29,30 తేదీల్లో జరిగే పార్టీల అగ్రనేతల పర్యటనలు పార్టీ కేడర్‌కు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పవచ్చు. ఇదిలా వుంటే ఐదు రోజుల తేడాలో మూడు ప్రధాన పార్టీల ప్రజాకర్షణ కలిగిన అధినేతలు పర్యటించనుండటంతో ఆయా పార్టీల జిల్లా నేతలు ఏర్పాట్లలో తీవ్రంగా నిమగ్నం అవ్వగా మరోవైపు ఆయా సభల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వుండేందుకు పోలీసు శాఖ గట్టి భద్రతా చర్యలు చేపడుతుంది. ఇంత తక్కువ సమయంలోనే మూడు ప్రధాన పార్టీలు ఏలూరు జిల్లాలో సభలు నిర్వహిస్తుండటం బట్టి రాబోయే సార్వత్రిక ఎన్నికలను ఆయా ప్రధాన పార్టీలు ఏ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయనేది అర్థం చేసుకోవచ్చు. అంతేకాకుండా అగ్రనేతల వరుస పర్యటనలతో ఏలూరు జిల్లాకు ప్రాధాన్యత సంతరించుకుంది. ఇప్పటి నుండి రాబోయే రెండు నెలల కాలం ఎన్నికలకు ముఖ్యపాత్ర పోషించనున్న నేపథ్యంలో ఇప్పటికే అధికార పార్టీ తమ వ్యూహాలకు పదును పెడుతుండగా ప్రతిపక్ష పార్టీ ప్రతి వ్యూహాలు రచిస్తుంది. ఏది ఏమైనప్పటికీ ఏలూరు జిల్లాలో అప్పుడే ఎన్నికల వాతావరణం జోరందుకుందని చెప్పవచ్చు.

## వారం - వర్జ్యం

తేది : 25-01-2024, గురువారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
పౌర్ణమి రా.11.24, పునర్వసు ఉ.8.16
వ.సా.5.00-6.44, దు.ఉ.10.35-11.20
2) మ.3.05-3.50, శ్రావణ కార్తె
శుభసమయం ఉ.7.45-8.30,
రాహుకాలం-మ.1.30-3.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** వృత్తి, ఉద్యోగాల పరంగా అదనపు బాధ్యతలను స్వీకరిస్తారు. దురభ్యాసాలకు దూరంగా ఉంటారు.

**వృషభం:** అధిక ధనవ్యయాన్ని కలిగి ఉంటారు. మీ భావజాలంలో మార్పులు చోటు చేసుకుంటాయి.

**మిథునం:** చిరు పరిచయాలు మరింతగా బలపడతాయి. చిరునవ్వును చెరగనివ్వరు.

**కర్కాటకం:** కొత్త వర్గం ఆత్మీయ వర్గంగా పరిణమిస్తుంది. ఆర్థికంగా మెరుగైన ఫలితాలను సాధిస్తారు.

**సింహం:** అభిరుచి కలిగిన పనులను పూర్తి చేయగలుగుతారు. ఋణాలు లభిస్తాయి. ధనలాభం.

**కన్య:** శక్తి సామర్థ్యాలు, పట్టుదల, ఓర్పునేర్పు కలిగి ఉంటారు. పొగడ్తలకు ఏమాత్రం లొంగరు.

**తుల:** ఇతరుల నుండి సలహాలను ఎక్కువగా తీసుకుంటారు. సొంత నిర్ణయాలనే అమలు చేస్తారు.

**వృశ్చికం:** స్థిరాస్తి విషయమై అభిప్రాయ భేదాలు చోటు చేసుకుంటాయి. దైవదర్శనం.

**ధనుస్సు:** దైనందిన కార్యక్రమాలతో హడావుడిగా కాలాన్ని గడుపుతారు.

**మకరం:** జీవితం ఒకే చట్రంలో సాగుతున్నట్టుగా భావిస్తారు. కొత్తదనం కోరుకుంటారు.

**కుంభం:** అనుకున్న విధంగా కాకపోయినా పనులను కొంతవరకు పూర్తి చేయగలుగుతారు.

**మీనం:** బంధుమిత్రులను కలుసుకుంటారు. సేవాశ్రమాలను సందర్శిస్తారు. వస్తు కొనుగోలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# భరద్వాజ తీర్థంలో త్రైలమావాస్య తెప్పోత్సవం నిర్వహించండి: హిందూ ధార్మిక మండలి



ధర్మకర్తల మండలి చైర్మన్‌కు ధార్మిక మండలి వినతి పత్రం ఇస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి,జనవరి 24 ప్రభాతవార్త** పురాణప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో సంప్రదాయాలకు,స్థానిక ఆచారాలకు ప్రాధాన్యత ఇవ్వాలని బుధవారం హిందూ ధార్మిక మండలి సభ్యులు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,ఆలయ కార్యనిర్వహణాధికారి కె.యస్.రామారావు కు రాతమూలకంగా విన్నవించారు. ఇక్కడ ప్రస్తుతం తై అమావాస్య సందర్భంగా స్వామి అమ్మవార్లకు షోడషాభిషేకాలు నిర్వహిస్తున్నారని వివరించారు.

**తెప్పోత్సవం నిర్వహించండి:**

కాళహస్తీశ్వరాలయానికి సంబందించిన స్థల పురాణంలో ఆలయానికి సంబంధించిన కైలాస గిరుల్లో వెలసిన దేవుళ్ల వారికి నిర్వహించే పూజలు, అభిషేకాలకు సంబంధించి స్పష్టంగా పేర్కొన బడి ఉందని చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులుకు వివరించారు. కొన్ని ప్రధాన ప్రాంతాల్లో వెలసిన దేవాలయాలకు సంబంధించి వివరిస్తూ అక్కడ ఏడాదిలో ఒక్క రోజే స్వామి అమ్మవార్లను తరలించి అక్కడ పూజలు అభిషేకాలు నిర్వహిస్తారని ధార్మిక మండలి పేర్కొంది.ఈ ఏడాది ఫిబ్రవరి 9న తై అమావాస్య సందర్భంగా భరద్వాజ తీర్థంలో పూజలు నిర్వహిం చుటకుఆలయం సన్నాహాలు చేస్తుందని వివరించారు. భరద్వాజ మహర్షి ఇక్కడ తపస్సు చేసుకొనుటకు తీర్థాన్ని ఏర్పాటు చేసు కున్నారని ఇక్కడ శివలి ఒగాన్ని ఏర్పాటు చేసుకొని తపస్సు చేసుకుంటూ స్నాన మాచరించటానికి కొలను ఏర్పాటు చేసుకున్నారని దాంతో ఇక్కడ వెలసిన స్వామిని భరద్వాజేశ్వరుడని, తీర్థాన్ని భరద్వాజ తీర్థంగా స్థల పురాణంలో పేర్కొన్నట్లు మండలి సభ్యులు గరికపాటి రమేష్‌బాబు వివరించారు.1893లోనే ఇక్కడ తెప్పోత్సవం నిర్వహించేవారని వివరించారు.నేడు భక్తుల సంఖ్య పెరిగిందని పురాతన ఆచార వ్యవహారాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అంతేకాక దేవస్థానం లోబావి పరిసరాలను అభివృద్ధి చేయటం అభినందనీయమని అలాగే తెప్పోత్సవంను నిర్వహిస్తే సంప్రదాయాలకు ప్రాధాన్యత ఇచ్చినట్లు అవుతుందని వివరించారు.

**ఆచార వ్యవహారాలకు ప్రాధాన్యత: చైర్మన్**

శ్రీకాళహస్తీశ్వరాలయ గత రెండేళ్ళుగా తాను చైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత ఆచార వ్యవహారాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ధార్మిక మండలికి వివరించారు.భరద్వాజ తీర్థంలో 1893వరకు తెప్పోత్సవం నిర్వహించినట్లు చెబుతున్నారని ఏ కారణాల చేత ఆపివేసారో తెలియదన్నారు. కానీ తై అమావాస్య రోజు ఇక్కడ స్వామి అమ్మవార్ల ఉత్సవర్లను తరలించి ఇక్కడ పూజలు అభిషేకాలు నిర్వహించి ప్రజలకు దర్శనం కల్పిస్తున్నట్లు తెలిపారు.ఇక్కడ తెప్పోత్సవం నిర్వహించుటకు తానుకూడా ఆలయ ఇఓ రామారావు, అర్చకులు,స్థానాచార్యులకు సూచిం చామన్నారు. అయితే ఆగిన ఉత్సవంను నిర్వహించుటకు సంబంధించిన సాధ్యాసాధ్యాలను పరిశీలించుకోవాల్సి ఉందన్నారు.ప్రయత్నం అయితే చేస్తున్నామని చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ధార్మిక మండలి సభ్యులకు వివరించారు.వినతి పత్రం అందించిన వారిలో ధార్మిక మండలి సభ్యులు గరికపాటి రమేష్,మద్దు వాసుయాదవ్, పుణ్యం ఢిల్లి కుమార్,కన్నా వెంకటేశ్వర్లు,జీవి అమర్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.



## మోడీతో కలిసి నడవడానికి పోటీనా?

### రాష్ట్రానికి అన్యాయం చేసినా బాబు, జగన్, పవన్ మాట్లాడరా?

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

**విజయవాడ జనవరి 24 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌కి ప్రధాని నరేంద్ర మోడీ అన్యాయం చేసినా. చంద్రబాబు, సీఎం వైఎస్ జగన్, పవన్ కల్యాణ్ మాట్లాడరా? అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు నిలదీశారు విజయ వాడలో మీడియాతో మాట్లాడిన ఆయన దేశంలో మత ఘర్షణలు, రెచ్చ గొట్టేలా బీజేపీ కుట్ర చేస్తుందని విమర్శించారు. దేశ ఐక్యత గురించి కాకుండా మతం గురించి ఆలోచన చేసేలా మోడీ విధానాలు ఉన్నాయని దుయ్యబట్టారు. ప్రధాని హోదాలో మోడి ఒక మతానికి ఎలా కొమ్ముకాస్తారు? అని నిలదీశారు. ఇక ఏపీకి మోడీ అన్యాయం చేసినా బాబు, జగన్ పవన్‌లు మాట్లాడరా? మోడీతో కలిసి నడవడానికి వీరు పోటీ పడుతున్నారా ? అని మండిపడ్డారు. జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పిన చంద్ర బాబును అవమానించారని వ్యాఖ్యానించారు. శ్రీనివాసరావు. పోలీసులు కూడా చట్ట ప్రకారం పని చేయాలని సూచించిన ఆయన ప్రజలే నా స్టార్లు అంటున్న సీఎం వైఎస్ జగన్ కు ఆ ప్రజలే బుద్ధి చెబుతారు అని హెచ్చరించారు. ఈ రెండు నెలలు ఎన్నికల సంఘం ఏపీని తమ ఆధీనంలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆసరా పేరుతో మళ్లీ మహిళలని మాయ చేస్తున్నారు అని విమర్శించారు. అంగన్వాడీ మహిళలపై ఇచ్చిన జీవో నంబర్ 2 ని రద్దు చేయాలి డిమాండ్ చేశారు. ఇక టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు రాజీనామా ఆమోదంపై స్పందించిన ఆయన. మూడేళ్లు స్పీకర్ తమ్మినేని సీతారాం నిద్ర పోయారా? ప్రజాస్వామ్య విలువ ఉందా? గంటా శ్రీనివాసరావు మూడేళ్ల క్రితం రాజీనామా చేస్తే ఇప్పుడు ఆమోదించారు. విలువలు లేని, రూల్స్ పాటించని స్పీకర్‌ను ముందుగా తొలగించాలి డిమాండ్ చేశారు సీపీఎం ఏపీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు.

## తిరుమల సమాచారం

## కాంగ్రెస్‌కు మంచిరోజులు రావాలి

### - శ్రీవారి సేవలో మాజీమంత్రి పల్లంరాజు

**తిరుమల,జనవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోని ప్రజలకు అన్ని విధాలా సంక్షేమపథకాలు అందించి, వారిని ఆదుకునేది కాంగ్రెస్ పార్టీఅని, మళ్లీ దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి మంచి రోజులురావాలని దేవదేవుడు ఏడుకొండలస్వామిని వేడుకున్నట్లు మాజీకేంద్ర మంత్రి పల్లంరాజు తెలిపారు. తెలుగురాష్ట్రాల ప్రజలు సంతోషంగా ఉండాలని, రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ బలంగా ఉంటుందన్నారు. రానున్న ఎన్నికల్లో పార్టీ నాయకత్వం బలపడుతుందని ఆకాంక్షించారు. బుధవారం ఉదయం కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చిన ఆయన విఐపి బ్రేక్ దర్శనంలో వెంకన్నను దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు.



రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వేసవి సెలవుల దర్శనాలకు ఆన్‌లైన్ టిక్కెట్లకు అనూహ్య స్పందన

### - ఎస్ఇడి, అంగప్రదక్షిణ, బుక్ చేసుకున్న భక్తులు

**తిరుమల, జనవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** అఃలాండకోటిబ్రహ్మాండనాయకుడు...ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి దేశవిదేశాల్లోని భక్తులు సమయం దొరికినపుడు వ్యయప్రయాసలకోర్చి తిరుమలకు రావడానికి ఉవ్విళ్ళూరుతుంటారు. ఇందుకు తమతమ ప్రయత్నాలు చేసుకుని ఆ దేవుని దివ్యమంగళరూపాన్ని దర్శించుకునేందుకు లక్షలాదిగా తరలివస్తున్నారు. అలాంటిది వేసవిసెలవుల్లో భక్తుల రద్దీ ఏమేరకు ఉంటుందో ఊహించుకోవచ్చు. రానున్న ఏప్రిల్‌నెలకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం వేంకటేశ్వరస్వామి దర్శనాలను బుధవారం ఆన్‌లైన్‌లో విడుదల చేసింది. ఇందులో ప్రతిరోజూ 25వేల వరకు 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లు, ఉచితంగా రోజువారీగా జారీచేసే 750 అంగప్రదక్షణ టోకెన్లుతోబాటు వెయ్యిమందికిపైగా దివ్యాంగులు,వయోవృద్ధుల దర్శనాల టోకెన్లను టిటిడి ఐటి విభాగం విడుదల చేసింది. ఉదయం 11గంటలకు విడుదలైన ఈ టిక్కెట్లన్నీ కొన్నినిమిషాల్లో లక్షలాదిమంది భక్తులు బుక్‌చేసుకోవడం విశేషం. వేసవిసెలవులు రానున్న మార్చి 30నుండి మొదలవుతాయి. దీంతో ఏప్రిల్‌నెల పూర్తిగా భక్తుల రద్దీతో ఏడుకొండలు కిటకిటలాడుతాయి. ఆనెలలో వారాంతంలో సిఫార్సులేఖలు కూడా స్వీకరించరు. సామాన్యభక్తులు దేవుని దర్శనానికి వచ్చి కష్టాలు పడకుండా ముందుగానే తమతమ దర్శనాలను వీలున్నరోజు బుక్‌చేసుకునేలా టిక్కెట్లు జారీఅయ్యాయి. ఇందులో 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లకు అనూహ్యస్పందన లభించింది. 7.50లక్షల టిక్కెట్లు 2.45గంటల వ్యవధిలో భక్తులు అందుకున్నారు. అంగప్రదక్షణ టోకెన్లను రోజుకు 750 టోకెన్లు లెక్కన (శుక్రవారం మినహాయించి)20వేల టోకెన్లు , వృద్ధులు,దివ్యాంగులుకు అదే రీతిలో దర్శనాల టోకెన్లు ముందుగానే 5నిమిషాల వ్యవధిలో బుక్‌చేసుకున్నారు. దీన్ని బట్టి రానున్న వేసవిసెలవుల ఏప్రిల్ నెలలో రద్దీ ఏమేరకు తిరుమలలో ఉండనుందో అంచనావేయవచ్చు. సాధారణరోజుల్లోనే లక్షమందివరకు భక్తులు తిరుమలకు వస్తున్నారు. సరాసరి 80వేలమందివరకు ఏడుకొండలస్వామిని దర్శించుకుంటున్నారు. వేసవిసెలవుల ముందుగానే విడుదలైన ఆన్‌లైన్‌లో టిక్కెట్లకు మాత్రం అనూహ్యస్పందన కనిపించింది.

## అందరికీ శుభాలు కలగాలి

### - తాండూరు ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి



**తిరుమల,జనవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలంగాణాప్రజలతో ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ శుభాలు కలగాలని వేడుకున్నట్లు తెలంగాణా తాండూరు ఎమ్మెల్యే బి.మనోహర్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చిన ఆయన ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఇష్టదైవమ్ వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## రహదారుల అభివృద్ధిలో రాష్ట్రం గణనీయ ప్రగతి

### - నాలుగేళ్లలో 2300 కిమీ నిర్మాణం

**విజయవాడ జనవరి 24 ప్రభాతవార్త :** రాష్ట్రంలో పటిష్టమై రవాణా.రహదారి వ్యవస్థ విస్తరించింది. రాష్ట్రంలో జాతీయ రహదారుల అభివృద్ధికి వరుసగా గతేడాది కూడా కేంద్రం నుంచి రికార్డు స్థాయిలో నిధులను సాధించింది. 2022-23 వార్షిక ప్రణాళికలో రాష్ట్రానికి రూ.12,130 కోట్లు రాబట్టింది. కేంద్ర ప్రభుత్వం ఏటా ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో వార్షిక ప్రణాళిక కింద ఆమోదించిన నిధులతో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న రహదారుల ప్రాజెక్టులను పరిశీలిస్తుంది.రాష్ట్ర ప్రభుత్వ పనితీరు పట్ల సంతృపినత చెందితేనే ఆ మేరకు ఆర్థిక సంవత్సరం ఆఖరులో నిధులు మంజూరు చేస్తుంది. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వ పనితీరుతో పూర్తి సంతృపినత చెందినందున రికార్డు స్థాయిలో వార్షిక ప్రణాళిక నిధులను కేంద్రం మంజూరు చేసింది. ఉత్తరప్రదేశ్ తర్వాత అత్యధికంగా ఆంధ్రప్రదేశ్ కే నిధులు మంజూరు చేయడం విశేషం.రోడ్డు రవాణా వ్యవస్థ రోజు రోజుకి విస్తరిస్తోం కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ జాతీయ రహదారుల అభివృద్ధికి కావసనిన అన్ని ఏర్పాటు చేస్తున్నారు. దీనికి దేశంలోని రాష్ట్రాలు కూడా సహకరిస్తున్నాయి.

ఇప్పటికే ప్రపంచంలోనే అతిపెద్ద రోడ్ నెట్‌వర్క్ కలిగిన దేశాల జాబితాలో భారత్. చైనాను అధిగమించిందని వరల్డ్ ర్యాంకింగ్ నివేదిక ద్వారా తెలుస్తోంది. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడినడ సారథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో కూడా జాతీయ రహదారుల అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. 2019 నుంచి 2023 వరకు రాష్ట్రంలో 2300 కిలోమీటర్ల పొడవైన జాతీయ రహదారుల నిర్మాణం జరిగింది.



## టిడిపి-జనసేన పొత్తుపై జగన్ కుయుక్తులు

### - జగన్‌రెడ్డి తుప్పు వదిలించే జాబితా త్వరలోనే ప్రకటిస్తాం: అచ్చెన్నాయుడు

**అమరావతి, జనవరి 24, ప్రభాతవార్త ప్రతినిధి:** సోషల్ మీడియా వేదికగా కథనాల ప్రచారంలో జగన్‌రెడ్డి గోబెల్స్‌ను మించిపోయారని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.. టిడిపి-జనసేన సీట్ల కేటాయింపులో నీచ రాజకీయానికి జగన్ తెరలేపారన్నారు. దురుద్దేశ్యంతో తప్పుడు నివేదికలు విడుదల చేస్తూ ప్రజల్లో గందరగోళం రేకెత్తించేందుకు ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు.. ఇలాంటి నీచ రాజకీయాలను ప్రజలు సహించరని జగన్‌రెడ్డి గుర్తించాలని అన్నారు. టిడిపి-జనసే సీట్ల కేటాయింపు పేరుతో వైకాపా నేతలు నకిలీ లేఖ విడుదల చేశారని, ఇందులోఎలాంటి వాస్తవం లేదన్నారు. ఈ విషయాన్ని ప్రజలు, తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ శ్రేణులు నమ్మొద్దని పేర్కొన్నారు.. తప్పుడు ప్రచారాలతో బతికే జగన్‌రెడ్డి తుప్పు వదిలించే జాబితా త్వరలో అధికారంగా విడుదల చేస్తామని, అంతవరకు ప్రజలు పార్టీ శ్రేణులు జగన్‌రెడ్డి తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలని అచ్చెన్నాయుడు విజ్ఞప్తి చేశారు.

## మంత్రి పెద్దిరెడ్డికి నిరసన సెగ.. కాన్వాయ్‌ని అడ్డుకున్న సొంత పార్టీ శ్రేణులు!

### - అధికార వైఎస్సార్సీలో మంచినీటి బిల్లుల కష్టాలు

**కుప్పం, జనవరి 24 ప్రభాతవార్త** అధికార వైఎస్సార్సీ పెద్ద నేతలకు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బిల్లుల చెల్లింపు వ్యవహారాలు తీవ్ర ఇబ్బందికరంగా మారుతున్నాయి. దీంతో తలలుపట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఏ ప్రతిపక్ష పార్టీకి చెందిన నేతలో, కార్యకర్తలో నిరసనలు, ధర్నాలు చేస్తే పర్వాలేదని భావించే అధికార పార్టీ నేతలకు సొంత పార్టీకి చెందిన శ్రేణులే రోడ్లపై వచ్చి



వి.కోటలో మంత్రి పెద్దిరెడ్డి కారును అడ్డుకున్న వైఎస్సార్సీ శ్రేణులు

బిల్లుల కోసం నిరసనలు తెలపడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. తాజాగా బుధవారం కుప్పం పర్యటనకు వచ్చిన రాష్ట్ర అటవీ,గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి నిరసన సెగ తగిలింది. వి.కోట పట్టణంలో మంత్రి కాన్వాయ్ రాగానే రోడ్డు పక్కన ఉన్న వైఎస్సార్సీ శ్రేణులు పలువురు పోలీసులను తోసుకుని రోడ్డుపై వచ్చి మంత్రి కారుకు అడ్డంగా నిలిచారు. దాదాపు నాలుగేళ్లు గడుస్తున్నా ఇంతవరకు తమకు మంచినీటి బిల్లులు చెల్లించకపోవడంతో తమ పరిస్థితిని మంత్రికి వివరించారు. దీంతో మంత్రి పెద్దిరెడ్డి పూర్తి వివరాలు ఇస్తే బిల్లులు అందేలా చూస్తామని చెప్పి వెళ్లిపోయారు. ఇదిలా ఉండగా వైఎస్సార్సీ అధికారంలో వచ్చిన సమయం నుంచి ఆ పార్టీకి చెందిన ద్వితీయ శ్రేణి నేతలు, కార్యకర్తలు పలువురు గ్రామాల్లో ట్యాంకర్ల ద్వారా మంచినీటిని సరఫరా చేయడం మొదలు పెట్టారు. ఈ నేపథ్యంలో బిల్లులు అందుతాయనే ఆశతో వీరు గ్రామాల్లో నీటిని సరఫరా చేశారు. అయితే ఏళ్లు గడుస్తున్నా బిల్లులు రాకపోవడంతో వారిలో ఆగ్రహం కట్టలు తెంచుకుంటోంది. ఒక్క కుప్పం నియోజకవర్గంలోనే సుమారు 17కోట్లు, పలమనేరులో దాదాపు 20కోట్ల దాకా మంచినీటి బిల్లులు సరఫరా దారులకు అందాల్సి ఉందని అధికార పార్టీ నేతలే పేర్కొంటున్నారు. కుప్పం నియోజకవర్గంలో అయితే ఇప్పటికే నీరు సరఫరా చేసిన వైఎస్సార్సీ శ్రేణులు ధర్నాలు, నిరసనలు తెలిపారు. పదిరోజుల క్రితం సైతం శాంతిపురం మండలంలో వీరు వైఎస్సార్సీ సమావేశంకు హాజరు కాకుండా బయట నిరసన తెలిపారు. నెలలు, ఏళ్లు గడుస్తున్నా తమకు బిల్లులు అందకపోవడంతో అప్పుల ఊబిలో కూరుకుపోయామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్పులు తెచ్చి, ఇళ్లల్లో ఉన్న బంగారం తాకట్టు పెట్టి సైతం నీటిని సరఫరా చేస్తే తమకు బిల్లులు రాకపోవడం పట్ల వారు తీవ్ర ఆందోళనకు లోనవుతున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మంచినీటి బిల్లుల చెల్లింపు వ్యవహారం అధికార పార్టీ పెద్ద నేతలకు తలనొప్పిగా మారిపోయింది. నీటి సరఫరా చేసిన సొంత పార్టీ నేతలకు ఎంత నచ్చజెబుతున్నా వారు అంగీకరించకపోవడంతో ఎక్కడ ఎన్నికల వేళ తంటాలు పడాల్సి వస్తుందోననే ఆందోళనకు సైతం లోనవుతున్నారు. ఏది ఏమైనా ప్రభుత్వం మంచినీటి సరఫరా దారులకు బిల్లులు చెల్లిస్తుందా లేదా అనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఎన్నికల షెడ్యూల్ లోపే బిల్లులు పడితే పరిస్థితులు చక్కబడుతాయని ఆ పార్టీ శ్రేణులు పేర్కొంటున్నారు.

## బాధపడొద్దు టిడిపి అండగా ఉంది!

### - కుటుంబ సభ్యులను కోల్పోయిన వారిని పరామర్శించిన నారా భువనేశ్వరి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , జనవరి 24, ప్రభాతవార్త:** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును తట్టుకోలేక మనస్తాపంతో మృతిచెందిన పార్టీ కార్యకర్తల కుటుంబాలను టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి పరామర్శించారు. కుటుంబ సభ్యులను కోల్పోయి దుంఖంలో మునిగిపోయిన కుటుంబాలను ఓదార్చారు. పార్టీ కార్యకర్తలు కుటుంబ సభ్యులేనని, వారికి పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో నిజం గెలవాలి మూడు రోజుల పర్యటనలో భాగంగా మొదటి రోజు జగ్గంపేట, పెద్దాపురం, తుని రూరల్, కాకినాడ సిటీ నియోజక వర్గాల్లో పర్యటించారు. మొదటగా జగ్గంపేట నియోజకవర్గం, జగ్గంపేట మండలం గుర్రప్పాలెం గ్రామంలో పార్టీ కార్యకర్త పడాల వీరబాబు (45) కుటుంబాన్ని పరామర్శించారు. వీరబాబు చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక గత ఏడాది సెప్టెంబర్ 19న గుండెపోటుతో మరణించారు. వీరబాబు భార్య మహాలక్ష్మి, కుమార్తెలు ఆశాజ్యోతి, హర్షిణి, తల్లి సూర్యాకాంతంలను భువనేశ్వరి ఓదార్చారు. కుటుంబ పెద్దను కోల్పోయిన ఆ కుటుంబానికి రూ.3లక్షలు ఆర్థిక సాయం అందించి బాసటగా



నిలిచారు. పెద్దాపురం నియోజకవర్గం పెద్దాపురం మండలం కాండ్రకోట గ్రామంలో పార్టీ కార్యకర్త బుద్దాల సుబ్బారావు ( 70) కుటుంబ సభ్యులను భువనేశ్వరి పరామర్శించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక సుబ్బారావు గత ఏడాది సెప్టెంబర్ 10వ తేదీన గుండెపోటుతో మరణించారు. వారి భార్య చెల్లాయమ్మ, కుమారులు సూరిబాబు, రాజబాబులను భువనేశ్వరి పరామర్శించి వారి యోగక్షేమాలు అడిగి తెల్సుకున్నారు. సుబ్బారావు కుటుంబానికి రూ.3లక్షలు ఆర్థిక సాయం అందించారు. అనంతరం తుని రూరల్ నియోజకవర్గం తేటగుంట గ్రామంలో పార్టీ కార్యకర్త ఈసరపు నూకరాజు (63) కుటుంబాన్ని భువనేశ్వరి కలిశారు. నూకరాజు కుమారులు రాజు, సత్తిబాబు, కుమార్తెలు నాగమణి, చిన్న నాగమణి, వరలక్ష్మిలను ఓదార్చారు.

## జగన్ వైనాట్ 175 వెనుక దొంగ ఓట్ల కుట్ర : పురందేశ్వరి




**విజయవాడ జనవరి 24 ప్రభాతవార్త :** సీఎం జగన్ వైనాట్ 175 వెనుక దొంగ ఓట్ల ద్వారా లబ్ది పొందాలనే కుట్ర దాగి ఉందని బాజపా (బిజెపి) రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఆరోపించారు. ఈ అంశంలో ఎన్నికల కమీషన్ మరోసారి పరిశీలన చేయాలన్నారు.కేంద్ర ప్రభుత్వ పథకాలను సొంత పథకాలుగా జగన్ చెప్పుకుంటూ మోసం చేస్తున్నారు.ఈ వాస్తవాన్ని ప్రజలకు వివరిస్తామన్నారు. విజయవాడలో గావ్ చలో అభియాన్‌ను ఆమె ప్రారంభించారు. ఓటర్ల జాబితాలో వైకాపా ఎన్నో అక్రమాలకు పాల్పడుతోందన్నారు. ఒక్క తిరుపతి ఉప ఎన్నికలోనే 35 వేల దొంగ ఓట్లు వేయించారని మండిపడ్డారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటిన్నింటినీ ప్రజలకు వివరించి జగన్ కుట్రలను అడ్డుకుంటామని చెప్పారు. జిల్లాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం రూ.కోట్లు మంజూరు చేసిందన్నారు. కేంద్రం సహకారం లేకుండా రాష్ట్రం చేసిందొక్కటీ లేదని విమర్శించారు . ఎన్నికల్లో పొత్తుల విషయం తమ అగ్రనాయకత్వం ఆలోచిస్తోందని పురందేశ్వరి తెలిపారు. ఏపీలో తమ పార్టీ బలీయంగా ఉందన్నారు.రాష్ట్రంలో అధికార పార్టీ బరి తెగించి వ్యవహరిస్తోందన్నారు. ఎక్కడిక్కడ అరాచకాలు చేస్తోందన్నారు.ఇందుకు తగిన మూల్యం ఆ ప్రభుత్వం చెల్లిస్తోందన్నారు. దేశంలో నరేంద్రమోడీ హ్యాట్రిక్ ప్రధానిగా రికార్డు సృష్టిస్తారన్నారు.



ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీల్లో క్రీడాకారులకు క్రికెట్ కిట్ అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్

## పోటాపోటీగా ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలు

**జగ్గయ్యపేట, జనవరి 24, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సంకల్పంతో కొనసాగుతున్న ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలు ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో పోటాపోటీగా జరుగుతుండటం అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అన్నారు. బుధవారం జగ్గయ్యపేట పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర హైస్కూలు క్రీడా మైదానంలో నియోజకవర్గస్థాయి ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలను ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా ప్రసంగిస్తూ ప్రభుత్వవిప్, స్థానిక ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను ఆధ్వర్యంలో మట్టిలో మాణిఖ్యాలను వెలికితీసి వారి క్రీడా నైపుణ్యాలను గుర్తించి బంగారు భవిష్యత్తును కల్పించేందుకు ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలు స్ఫూర్తిదాయకంగా జరుగుతున్నాయన్నారు.

కాగా కార్యక్రమంలో వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కౌన్సిలర్ కాశీ అనురాధకిషోర్, మున్సిపల్ కమిషనర్ సిహెచ్ నాగమల్లేశ్వరరావు, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## కామనగరువులో రైల్వేలైన్ ఏర్పాటుపై నిరసన

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 24, ప్రభాతవార్త:** కోటిపల్లి.. నర్సాపురం రైల్వేలైన్ ఏర్పాటులో భాగంగా అమలాపురం మండలం కామనగరువు గ్రామంలో స్థల సేకరణను స్థానికులు నిరసించి రైల్వేలైన్ సర్వే పనులను అడ్డుకున్నారు. కామనగరువు దసరా బుల్లోడు మేజర్ డ్రైన్‌ను ఆనుకుని రైల్వేలైన్‌కు స్థలాన్ని సేకరించడం వల్ల వ్యవసాయ రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు మేజర్ గ్యాస్ పైపులైన్ల మధ్యలో రైల్వేలైన్‌కు స్థలాన్ని సేకరించే తీరును నిరసించారు. తహసీల్దార్ పరమట శ్రీపల్లవి ఆ ప్రాంతానికి చేరుకుని రైతులతో స్థానిక నాయకులతో చర్చించారు.

కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజులపూడి భీముడు, నక్కా చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి జాతీయ కార్యాలయంలో పరిటాల రవి వర్ధంతి

**అమరావతి, జనవరి 24, ప్రభాతవార్త ప్రతినిధి:** తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి పరిటాల రవి 19వ వర్ధంతిని బుధవారం పార్టీ నేతలు ఘనంగా నిర్వహించారు. పార్టీ జాతీయ కార్యాలయంలో పరిటాల రవి విగ్రహానికి పలువురునేతలు పూలమాలలు వేసి అంజలి ఘటించారు..శాసన సభ్యునిగా, మంత్రిగా రాష్ట్రవ్యాప్తంగా ఆయన చేసినసేవలు చిరస్మరణీయమని గుర్తుచేసుకున్నారు. పార్టీ సీనియర్ నేతలు గోరంట్ల బుచ్చయ్యచౌదరి, శాసనమండలి సభ్యుడు వెంపాడ చిరంజీవి, మాజీ ఎమ్మెల్యేలు కూన రవికుమార్, జీవి ఆంజనేయులు, మాజీమేయర్లు పాల్గొన్నారు.




వార్త

సహనం కోల్పోవడం అన్నది యుద్ధంలో ఓడిపోవడమే అవుతుంది.

-మహాత్మాగాంధీ

# సంక్షోభంలో యువజన సంక్షేమం!

మేధస్సును పంచేవారు మనిషి, మనస్సును పంచేవారు మహర్షి అన్నారు పెద్దలు. మన విద్యాలయాల్లో అంతోఇంతో మేధస్సును అందిస్తున్నారు. కానీ మనస్సును పంచేవారు కరవైపోతున్నారేమోననిపిస్తున్నది. అన్నింటికంటే ముఖ్యంగా చదువుకున్న చదువులు జీవనోపాధికి ఉపయోగపడేలా తీర్చిదిద్దడంలో పాలక పెద్దలు విఫలమవుతున్నారనేచెప్పొచ్చు. దేశంలో కోట్లాది మంది యువతీయువకులు నిరాశానిస్పృహలతో నీరసించిపోతున్నారు. వారిలో నూతనోత్సాహాన్ని నింపి జీవితం పట్ల ఆసక్తిని రేకెత్తించి కార్యోన్ముఖులను చేసేందుకు తీసుకోవాల్సిన చర్యల గూర్చి పెద్దలకు తెలియందికాదు. కానీ ఆవైపు అడుగులు పడడం లేదు. రాజకీయ నాయకులు ఎప్పుడూ రాబోయే ఎన్నికలగూర్చి ఆలోచిస్తే రాజనీతిజ్ఞులు భావితరాల భవిష్యత్ గురించి మథనపడతారు. అధునాతన ప్రపంచంలో కాలాన్ని మించిన వేగంతో శాస్త్రసాంకేతికరంగాలు పురోగమిస్తున్నాయి. ఆధునిక మానవుడు అపూర్వమైన మేధాసంపత్తిని సంతరించుకొని శక్తియుక్తులు ప్రతిభా సామర్థ్యాలతో విశ్వాంతరాలపై సాధిస్తున్న విజయాల వెనుక యువశక్తిపాత్ర అత్యంత కీలకమైందని మన నేతలు ఎప్పుడూ వక్కాణిస్తుంటారు. నవభారత నిర్మాణానికి ఉద్యమించి దేశకీర్తిప్రతిష్టలను ఇనుమడింప చేయాల్సిన పవిత్ర బాధ్యత యువజన భుజస్కంధాలపై ఉందని, సమాజాన్ని ముందుకు నడిపేది కొత్త మార్పులకు, జాతి వికాసానికి చేతులు కలిపి దోహదం చేసేది యువజనులేనన్న విషయాన్ని పదే పదే పెద్దలు సెలవిస్తుంటారు. కాగితాలపై కలాల విన్యాసంతో సిద్ధించేవికావని, పల్లెపల్లెల్లో ప్రతి బస్తీలోనూ స్థితిగతులను చక్కదిద్ది ఆర్థికంగా, సామాజికంగా, సంస్కృతికంగా యువజనులందరూ కృషి చేస్తే ఉజ్వల భవిష్యత్ సుసాధ్యమవుతుందని పదేపదే చెప్తుంటారు. ఇందుకోసం ప్రధానంగా యువజనుల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టారు. దేశవ్యాప్తంగా కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. కానీ మారిన కాలానుగుణ పరిస్థితుల దృష్ట్యా ముఖ్యంగా విద్యావిధానంలో మార్పు చేయాల్సిన అవసరం ఉందని స్పష్టంగా తెలిసినా ఆ కోణంలో చర్యలు చేపట్టలేకపోతున్నారు. దేశంలో ఒకరిద్దరుకాదు కోట్లాది మంది విషయంలో చదివే చదువుకు జీవనోపాధి సంబంధం లేకుండాపోతున్నది. ఈ పరిస్థితి రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగిస్తున్నది. ఇంజినీరింగ్ విద్యను అభ్యసించిన విద్యార్థులు ఎందరో పోలీసు హోంగార్డు ఉద్యోగాలకు వెళుతున్నారు. ఏదో ఒకరిద్దరు కాదు. వేల సంఖ్యలో ఈ నియామక పరీక్షలకు సంసిద్ధులవుతున్నారు. ఇప్పటికే కొందరు ఇంజినీరింగ్ పట్టభద్రులు, మరి కొందరు పోస్టుగ్రాడ్యుయేషన్ చేసినవారు ఈ ఉద్యోగాలకు ఎగబడుతున్నారు. అంతేకాదు ఈ ఉద్యోగాల కోసం లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టేందుకు కూడా సిద్ధపడుతున్నారంటే అర్థం చేసుకోవచ్చు. ఈ ఆశల ఆరాటంలో దళారుల చేతుల్లో మోసపోయిన వారెందరో ఉన్నారు. అన్నింటికంటే ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగం అనేది ఒక బంగారు కొలువుగా మారిపోయింది. ఆ ఉద్యోగంలో చేరితే ఆ కుటుంబానికి ఆరోగ్య, ఆర్థిక సెక్యూరిటీ లభిస్తుందనే ఆశలు పెరిగిపోయాయి. ఇప్పుడు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆవిర్భావం తర్వాత ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి శ్రీకారం చుడుతున్నారు. గత ప్రభుత్వం కూడా కొన్ని ఉద్యోగాలు భర్తీచేసినా పేపర్లు లీక్‌కావడం లాంటి సమస్యలతో నియామకాలకు బ్రేక్‌పడింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి శ్రీకారం చుడుతున్నట్లు ప్రకటించింది. దీంతో గ్రామాల్లో ఉన్న యువత పట్టణాలకు చేరుకొని కోచింగ్ సెంటర్ల బాటపడుతున్నారు. వేలాది రూపాయలు వ్యయం చేస్తున్నారు. దీనిని సొమ్ము చేసుకునేందుకు కొన్ని కోచింగ్ సెంటర్లు తమ శక్తికొలది ప్రయత్నాలు చేస్తున్నాయి. పరీక్షలు ఆలస్యమయ్యేకొద్దీ కోచింగ్ సెంటర్లకు అంతగా లక్ష్మి ప్రసన్నం ఉంటుంది. గత యేడాది కొన్ని పరీక్షలకు సంబంధించిన ప్రశ్నపత్రాలు లీక్ కావడం, మరికొన్ని ప్రాంతాల్లో వాటిని అమ్ముకోవడం జరిగింది. ఈ కేసుకు సంబంధించి దాదాపు వందమందినిపైగా అదుపులోకి తీసుకొని విచారించారు. అందులో కొందరు ఇప్పటికీ జైళ్లల్లోనే ఉన్నారు. ఈసారి ఎలాంటి అవకతవకలకు, లీక్‌లకు అవ కాశం లేకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించబోతున్న ట్లు అధికార గణం ప్రకటిస్తున్నది. అయితే లక్షలాది మందికి ఉపాధి దొరక్క రోడ్ల మీద ఉంటే ఒకటో, రెండో లక్షల ఉద్యోగాలు భర్తీ చేసినంత మాత్రాన ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దొరకదు. ఒక్క తెలంగాణలోనే కాదు అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ, ఆమాటకొస్తే దేశవ్యాప్తంగా కోట్లాది మంది యువతీయువకులు ఉపాధి కోసం రోడ్లపై ఎదురుచూస్తున్నారు. వీరందరికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడమనేది సాధ్యమయ్యే పనికాదు. అలా కోరుకోవడం ఏమాత్రం సమంజసం కాదు. యువత భవిష్యత్‌గూర్చి పెద్దపెద్ద ప్రకటనలు ఇచ్చే నేతలు ఆచరణలో మొండి చేయిచూపుతున్నారు. దీనికితోడు వివిధ పథకాల కింద రుణాలు మంజూరు చేయిస్తామనే దళారుల చేతిలో మోసపోయిన యువజనులు ఎందరో ఉన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. యువతీ యువకుల్లో ఆత్మవిశ్వాసం పెంచాలి. కనీసం యువతీయువకుల సంక్షేమ కార్యక్రమాలు, ఉద్యోగాల నియామకాల్లో త్రికరణశుద్ధిగా అవినీతికి అవకతవకలకు అవకాశం లేకుండా వ్యవహరించగలిగితే కొంతమేరకైనా ఈ లక్ష్యాన్ని చేధించే అవకాశాలుంటాయి.



అత్యధిక శాతం జనాభా నిరుపేదలు, దౌర్భాగ్యులుగా ఉన్న సమాజం వర్ధిల్లదు.

ఆడమ్‌స్మిత్



నమ్మకాన్ని సాధించడం అన్నది ప్రేమించబడడానికి మించిన గొప్ప బహుమతి అవుతుంది.

జె.మెక్‌డొనాల్డ్

# వ్యవస్థనే మార్చుకునే వెలుగుచుక్క ఓటు

**ఓటు హక్కు వినియోగించుకోలేని వారిలో యువతతోపాటు వృద్ధులు, వికలాంగులు కూడా ఉన్నారు. పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు వేయడంలో ఎదురవుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని 80 ఏళ్లు పైబడిన వృద్ధులు, 40 శాతానికి మించి వైకల్యం ఉన్నవారు ఇంటివద్ద నుంచే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశాన్ని కల్పించింది. ఈ విధానాన్ని ఎన్నికల సంఘం ఇప్పటికే పలురాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో విజయవంతంగా అమలు చేయగా ఎపిలో త్వరలో జరగబోయే ఎన్నికలలో కూడా అమలుకు చర్యలు చేపట్టింది. ఓటంటే ఇంకు చుక్క కాదు. ఓటంటే వ్యవస్థనే మార్చుకునే వెలుగు చక్కని ప్రతి ఓటరు భావించి విలువైన ఓటును వినియోగించుకున్న నాడు ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది.**



రుద్రరాజు

ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు. ప్రజల చేతిలోనే సార్వభౌమాధికారం ఉంటుంది. అటువంటి ప్రజాస్వామ్య మనుగడకు నవసమాజ నిర్మాణానికి ఓటే పునాది. సమర్థ పాలనకు ఓటు ఆయువు. తమను పాలించే పాలకులను నిర్ణయించడానికి సమర్థులైన వారిని ఎన్నుకోవడానికి, అవినీతిపరులను గద్దె దింపడానికి ఓటు సామాన్యుడి చేతిలో ఉన్న పాశుపతాస్త్రంలాంటిది. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారత ప్రజాస్వామ్యానికి మూలస్తంభం ఎన్నికల వ్యవస్థ. 1952లో సాధారణ ఎన్నికల సందర్భంగా 326 అధికరణ కింద భారత రాజ్యాంగం కింద సార్వత్రిక వయోజన ఓటు హక్కును కల్పించింది. దీని ప్రకారం 21 యేళ్లు పైబడిన పౌరులు అందరూ కుల, మత, లింగ, ప్రాంత, ధనిక, పేద, వివక్ష లేకుండా అక్షరాస్యులకు నిరక్షరాస్యులకు సార్వత్రిక వయోజన ఓటు హక్కు కలిపించి ప్రజాస్వామ్యాన్ని పరిపుష్టం చేసే అవకాశాన్ని రాజ్యాంగం పౌరులందరికీ కల్పించింది. అయితే 1988 రాజ్యాంగ సవరణ ద్వారా అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ ప్రభుత్వం ఓటు హక్కు వయోపరిమితిని 21 ఏళ్ల నుంచి 18 యేళ్లకు తగ్గించారు. 18 ఏళ్లు నిండిన పౌరులందరూ ఐదేళ్లకోసారి జరిగే ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవడం ద్వారాతాము కోరుకున్న పాలనను ప్రజలే తెచ్చుకోవచ్చు. దీని ద్వారా మన భవిష్యత్తు మన చేతుల్లోనే ఉందనే విషయాన్ని ఓటు చాటుతుంది. ఈ ప్రజాస్వామ్య క్రతువులో ఓటర్లందరూ భాగస్వాములై ఓటు హక్కును వినియోగించుకున్నప్పుడే రాజ్యాంగం పౌరులకు కల్పించిన ఓటుహక్కుకు సార్థకత చేకూరుతుంది. మనం వేసే ఓటే మన భవిష్యత్తు, రాబోయే తరాల మనుగడ నిర్ణయిస్తాయి. ఓటు ఓ బ్రహ్మాస్త్రం అది ప్రభుత్వాల్ని మారుస్తుంది. ఓటు ఓ ఆగ్రహం. దుష్టనేతల్ని దునుమాడుతుంది. ఓటు ఓ వ్యక్తీకరణ, మన ప్రాధాన్యతలు ఏమిటో మనకెలాంటి పాలన కావాలో పాలకులకు అర్థమయ్యేలా ఓటు చెబుతుంది. అంతేకాదు ఓటుఅనేది ఓ బాధ్యత. ప్రజాస్వామ్యాన్ని ప్రేమించేవాళ్లంతా పాల్గొని తీరాల్సిన పవిత్ర ఉద్యమం. మనం ఓటు వేయకపోతే పోయేది ఏముంది? ఎవరో ఒకరు గెలుస్తారు. ఎవరు గెలిచినా ఏం జరుగుతుంది కనుకా 'ఇదీ మనలో చాలా మందిలో ఉన్న నిర్లిప్తత. అంతేకాదు సమకాలీన రాజకీయాల్ని అసహ్యించుకుని కొందరు అవినీతికి రగిలిపోయి, మరికొందరు అభ్యర్థి చరిత్ర తెలిశాక ఇంకొందరు మొత్తం వ్యవస్థంటేనే విరక్తి వచ్చి మరి కొందరు ఇలా ఆలోచించేవాళ్లూ ఆలోచించగలిగేవాళ్లూ కాస్తోకూస్తో బాధ్యతగా ఉండేవాళ్లంతా ఒక్కొక్కరే పోలింగ్‌కు దూరమైపోతే ప్రజాస్వామ్యం మనుగడ ఎలా కొనసాగుతోంది. ఆలోచించగలిగేవాళ్లు ఓటు వేయకపోతే, చట్టసభలు ఆలోచనలేని వాళ్లతో నిండిపోతాయి అనడంలో ఎటువంటి సందేహం లేదు. రాజ్యాంగంలో కల్పించిన ఓటు హక్కును వినియోగించుకోవడం అనేది మన బాధ్యత. ఓటు వేయడం అనేది మన ప్రాథమిక హక్కు. మన ఓటును వినియోగించుకోవడానికి కొద్దిపాటి సమయంకూడా కేటాయించకుండా పాలనలో రౌడీలు, గూండాలు, దుర్మార్గులు అందలం ఎక్కేస్తున్నారు అని విమర్శించే హక్కు మనకి లేదు. ఓటు వేయకుండా నీతికి, న్యాయానికి, సమర్థతకి, ప్రతిభకి ఈ దేశంలో స్థానం లేదు అని ఘోషించే హక్కు మనకులేదు. ఓటు వేయకుండా రోడ్లు చండాలంగా ఉన్నాయి అని ఫిర్యాదు చేసే హక్కు మనకు లేదు. మనం వేసే ఒక్క ఓటుతో దేశం బాగుపడుతుందా అని ఉదాసీనత వ్యక్తంచేయడంలో అర్థం లేదు. ఎందుకంటే ఒక్క ఓటుతోనే ఓటమి పాలయిన వాళ్లు, ఒక్క ఓటు తేడా




తోనే కూలిపోయిన ప్రభుత్వాలు ఎన్నో ఉన్నాయి. దివ్యాంగులు, వృద్ధులు సైతం పోలింగ్ రోజు క్యూలో నిలబడి ఓట్లు వేస్తూ ఉంటే యువత మాత్రం సెలవు దినమైన పోలింగ్ రోజున కాలక్షేపం చేయడం ఎంతవరకు సబబు. మనంఓటు వేయకపోతే దొంగోట్లు పడే అవకాశం కూడా లేకపోలేదు. అటువంటి అవకాశాన్ని మనం ఇవ్వకూడదు. ప్రభుత్వ ఏర్పాటులో మన అభిప్రాయం ప్రతిబింబించాలి అంటే ఖచ్చితంగా మన ఓటును మనం ఉపయోగించాలి. ముఖ్యంగా నేటి సమకాలీన సమాజంలో యువత ఓటరుగా నమోదు చేసుకోవడానికి నమోదు చేసుకున్నా ఓటు వేయడానికి ఆసక్తి కనబర్చడం లేదు. దేశ భవిత తమ చేతుల్లోనే ఉందన్న వాస్తవాన్ని యువత విస్మరిస్తున్నారు. యువతరం సంఖ్య గణనీయంగా పెరుగుతున్నా ఆ స్థాయిలో ఓటర్ల సంఖ్య పెరగకపోవడమే ఇందుకు నిదర్శనం. భారత్‌లో ముఖ్యంగా పట్టణాల్లో విద్యావంతులైన మధ్యతరగతి ప్రజలు పోలింగ్‌లో పాల్గొనే విషయంలో ఉదాసీనత కనబరుస్తారు. వారు ఓటు వేయకపోవడమే కాకుండా, ఓటింగ్‌లో పాల్గొనలేదంటూ గర్వంగా చెప్పుకోవడమూ కనిపిస్తుంది. ఓటు వేయడంలో నిర్లిప్తత ప్రదర్శించే ఈ యువత రేపుప్రభుత్వం తమఆకాంక్షలను పట్టించుకోవడం లేదని ఎలా ప్రశ్నించగలదు? ఓటు వేయడంలో నిర్లక్ష్యం, అలసత్వం కారణంగా అనామకులను అందలమెక్కించిన వారమవుతాము. ఓటు వేయడం పట్ల మన యువత ఉదాసీనత వల్లే మనదేశంలో 60 శాతం పైబడి పోలింగ్ జరగడం గగనమైపోతూఉంది. ఎందుకంటే మన రాజ్యాంగంలో ఓటు హక్కు కల్పించారే కానీ అది నిర్బంధం కాదు. అదే బెల్జియం, ఆస్ట్రేలియా, బొలీవియా, గ్రీస్, సింగపూర్, పెరూ వంటి దేశాల్లో ఓటు వినియోగం తప్పనిసరి. లేకపోతే శిక్షలు కూడా ఉన్నాయి. మనం అటువంటి విధానాలు అనుసరించకపోవడం వల్లే ఓటింగ్ శాతం తగ్గిపోతుంది అనే విమర్శలున్నాయి. ఈనేపథ్యంలో ఓటు విలువలను వివరించి ప్రతి ఒక్కరూ ఓటుహక్కు వినియోగించుకునేలాచైతన్యవంతం చేసే ఉద్దేశ్యంతో భారత ఎన్నికల కమిషన్ ఆవిర్భవించిన రోజు జనవరి 25నకేంద్ర ప్రభుత్వం ప్రతి యేటా జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహిస్తోంది. 18 ఏళ్లు నిండిన దేశపౌరుడిని ఓటరు జాబితాలో చేర్పించి గుర్తింపుకార్డు అందచేసి హక్కునుకల్పిస్తోంది. అర్హులైన ప్రజలందరూ తమ ఓటుహక్కును వినియోగించుకునేలా ప్రోత్సహించడమే లక్ష్యంగా 2011 సంవత్సరం నుండి భారత ప్రభుత్వం జాతీయ ఓటర్లదినోత్సవం నిర్వహిస్తున్నది. అర్హులైన ఓటర్లందరూ ఓటు హక్కు వినియోగించుకున్నప్పుడే ప్రజాస్వామ్యానికి నిజమైన పండుగ రోజు. ఆ దిశగా ప్రజల్ని చైతన్యపరచడమే ఓటర్ల దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం. ఈ రోజు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాల్లో బూత్‌స్థాయి అధికారులు అందుబాటులో ఉంటూ విద్యార్థులతో ర్యాలీలు చేపట్టి ఓటు హక్కు ప్రాముఖ్యతను ప్రజలకు తెలియచేయడం, విద్యార్థులకు ఆటపాటలు, వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేయడంతోపాటు ప్రజలకు మరింత అవగాహన కల్పించడానికి ప్రతి సంవత్సరం ఓటు విశిష్టతను తెలియచేసే విధంగా థీమ్ ప్రకటించి ఓటర్లలో చైతన్యకార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 2024 థీమ్‌లో భాగంగా ఈ సంవత్సరం 'ప్రతి ఓటు గణన, ఏ ఓటరు వెనుకబడి ఉండకూడదు' ఇది ఎన్నికల ప్రక్రియలో ఓటు వేయడానికి ఏఒక్క ఓటరు మిగిలిపోకూడదు. ప్రతి అర్హత కలిగిన ఓటరు ప్రజాస్వామ్య ప్రక్రియలో పాల్గొనే అవకాశాన్ని కలిగి ఉండేలాచూడాలని, ప్రతి ఓటు లెక్కలోనికి రావాలని ఏ ఓటరును విస్మరించకుండా న్యాయమైన, ప్రాతినిధ్య ఎన్నికల వ్యవస్థ పట్ల నిబద్ధత కలిగి ఉండాలని ఈ థీమ్ నొక్కి చెబుతుంది. ఓటింగ్ శాతాన్ని పెంచడానికి ఎన్నికల సంఘం విభిన్నమైన పద్ధతులను అనుసరిస్తూ ఉంది. దానిలో భాగంగా వృద్ధులు, దివ్యాంగులు తమ ఓటును ఇంటి వద్దే వినియోగించుకునే విధంగా ఓట్ ఫ్రమ్ హోమ్ అనే నినాదాన్ని కూడా తీసుకువచ్చింది. ఓటు హక్కు వినియోగించుకోలేని వారిలో యువతతో పాటు వృద్ధులు, వికలాంగులు కూడా ఉన్నారు. పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు వేయడంలో ఎదురవుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని 80 ఏళ్లు పైబడిన వృద్ధులు, 40 శాతానికి మించి వైకల్యం ఉన్నవారు ఇంటి వద్ద నుంచే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశాన్ని కల్పించింది. ఈ విధానాన్ని ఎన్నికల సంఘం ఇప్పటికే పలురాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో విజయవంతంగా అమలు చేయగా ఎపిలో త్వరలో జరగబోయే ఎన్నికలలో కూడా అమలుకు చర్యలు చేపట్టింది. ఓటంటే ఇంకు చుక్క కాదు. ఓటంటే వ్యవస్థనే మార్చుకునే వెలుగు చక్కని ప్రతిఓటరు భావించి విలువైన ఓటును వినియోగించుకున్న నాడు ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది. ●

# తెలంగాణలో భౌగోళిక పునర్విభజన జరగాలి

వేదాంతం హరికుమార్

హైదరాబాద్ రాష్ట్రంలోని తెలంగాణ ప్రాంతం 1948లో భారతదేశంలోని డొమినియన్‌లో చేర్చబడినప్పుడు హైదరాబాద్, మహబూబ్‌నగర్, మెదక్, నల్గొండ, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ కలిసి 8జిల్లాలు. 1 అక్టోబర్ 1953న వరంగల్ జిల్లాను విభజించడం ద్వారా ఖమ్మం జిల్లా ఏర్పడింది. 1నవంబర్ 1956న హైదరాబాద్ రాష్ట్రం, ఆంధ్ర రాష్ట్రంలోని తెలంగాణ ప్రాంతాన్ని విలీనం చేయడంతో ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. భద్రాచలం డివిజన్ కాగా, అశ్వారావుపేట తాలూకా కొన్ని భాగాలు ఖమ్మంజిల్లాలో విలీనం అయినవి. మెరుగైన పరిపాలన కోసం హైదరాబాద్ జిల్లాను 15 ఆగస్టు1978న హైదరాబాద్ అర్బన్‌జిల్లా, హైదరాబాద్‌రూరల్ జిల్లాగా విభజించారు. హైదరాబాద్ అర్బన్ జిల్లాను చార్మినార్, నల్గొండ, ముషీరాబాద్, సికింద్రాబాద్, అనే నాలుగు తాలూకాలు, ఎమ్‌సిహెచ్ ప్రాంతం, సికింద్రాబాద్ కంటోన్మెంట్, ఉస్మానియా విశ్వవిద్యాలయం మాత్రమే రూరల్ జిల్లాగా పరిగణించారు. హైదరాబాద్ రూరల్ జిల్లా తరువాత రంగారెడ్డి జిల్లాగా మార్చబడింది. ఆంధ్రప్రదేశ్ నుండి 10 జిల్లాలతో తెలంగాణ 2జూన్ 2014ఏర్పడింది. భద్రాచలం డివిజన్‌లోని ఏడు మండలాలను తిరిగి తూర్పుగోదావరి జిల్లాకు ఇచ్చారు. 11 అక్టోబర్ 2016న 21 కొత్త జిల్లాలు ఏర్పాటు చేయడం జరిగినది. దీంతో తెలంగాణలో జిల్లాల సంఖ్య 31 చేరినది. హైదరాబాద్‌జిల్లా మినహా అన్నిజిల్లాలు 2 నుండి ఐదు జిల్లాలుగా విభజించబడ్డాయి. ములుగు, నారాయణపేట అనే రెండు కొత్త జిల్లాలు 17 ఫిబ్రవరి 2019 ఏర్పడినవి. ఈ జిల్లాల ఏర్పాటుతో తెలంగాణలోని జిల్లాల సంఖ్య 33కి చేరుకుంది. ప్రత్యేక రాష్ట్రం కోసం దశాబ్దాలపాటు సాగిన ఉద్యమం తర్వాత ఎపి రాష్ట్ర పునర్వ్యస్థీకరణ బిల్లును పార్లమెంటు ఉభయ సభల్లో ఆమోదించడం ద్వారా తెలంగాణ ఆవిర్భవించింది.




తెలంగాణ చుట్టూ ఉత్తరాన మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, పశ్చిమాన కర్ణాటక, దక్షిణ, తూర్పుదిశలలో ఆంధ్రప్రదేశ్ ఉన్నాయి. రాష్ట్రంలో హైదరాబాద్, వరంగల్, నిజామాబాద్, నల్గొండ, ఖమ్మం, కరీంనగర్‌లు ప్రధాన నగరాలు. 119 మంది ఎమ్మెల్యేలు, 17 మంది ఎంపిలు కలిగినది తెలంగాణరాష్ట్రం. ముఖ్యంగా రాష్ట్రం ఏర్పడిన తర్వాత పదిజిల్లాలతో ఉన్న తెలంగాణను 33 జిల్లాలుగా విభజించే క్రమంలో పారదర్శకత, సమగ్రతకు అవకాశం ఇవ్వలేదని వాదనలు వినవచ్చాయి. జిల్లాల విస్తరణతో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుంది అని భావించినప్పటికీ దీనివల్ల పెద్దగా లాభపడిన దాఖలాలు ఏమీ కనిపంచలేదు. ఈ అశాస్త్రీయమైన విభజన రియల్ ఎస్టేట్ వ్యాపారులకు, భూకబ్జాదారులకు పనికివచ్చిందని అప్పట్లో ప్రజలు మేధావులు గగ్గోలు పెట్టినా ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిపార్లమెంట్ నియోజకవర్గాన్ని ఒకజిల్లాగా ఏర్పాటుచేశారు. దీంతో ప్రజాప్రతినిధులు జిల్లా కలెక్టర్ నుండి నీటిపారుదల, వ్యవసాయ, పౌరసరఫరా, విద్యుత్‌మొదలైన శాఖలను సమన్వయపరచడంలో సులభతరం అవుతుంది. ప్రస్తుతం తెలంగాణలో ఒక ఎమ్మెల్యే పరిధి రెండు జిల్లాలోనూ, ఎంపి పరిధి ఐదు, ఆరు జిల్లాల్లోనూ ఉన్నది. ఒక ఎమ్మెల్యే ఇద్దరు కలెక్టర్లను సమన్వయపరుచుకుంటూ నియోజకవర్గాన్ని అభివృద్ధిపరచాలన్న, ఒక ఎంపి ఆరుగురు కలెక్టర్లను సమన్వయపరుస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడం కష్టంతో కూడుకున్న పని. దీనివలన నియోజకవర్గాల అభివృద్ధి కుంటుపడుతుంది. ప్రతి జిల్లాకు ఒక పరిపాలన అధికారి ఇందుకు కావలసిన యంత్రాంగం ఎంతో ఖర్చుతో కూడుకున్న విధానం అనవసరపు ఖర్చులు తగ్గించాలి అన్న ఆలోచనలలో ప్రభుత్వంఉంది. కాబట్టి జిల్లాలను కుదించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. కేంద్రం కూడా 33 జిల్లాలను ఒప్పుకోకపోగా ప్రస్తుతం అనుకుంటున్న ఒక పార్లమెంట్ నియోజకవర్గం ఒక జిల్లాగా అంటే తెలంగాణలో 17 జిల్లాలకు సుముకుత వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. తెలంగాణ రాష్ట్రాన్ని భౌగోళికంగా పునర్విభజన చేయవలసిన పరిస్థితులు మన ముందున్నాయి. అందుకే రాష్ట్రప్రభుత్వం పరిపాలన వ్యవహారాలను చక్కదిద్దేందుకుజిల్లాల పునర్వ్యస్థీకరణ చేపట్టడంతో నిమగ్నమైందని చెప్పాలి. ●

# జిడిపి పెరుగుదల ప్రజాసమస్యలకు పరిష్కారమా?

డా.కోలాహలం రామ్ కిశోర్

వికసిత్ భారత్ సంకల్ప యాత్ర పేరుతో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ప్రభుత్వం తన పదేళ్ల పాలనా కాలంలో సాధించిన ప్రస్థానాన్ని దేశం మొత్తం తిరిగి వివరించే ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించింది. కేంద్ర మంత్రులు ఈ దిశగా తమ ప్రయత్నాలను ప్రారంభించారు. మనదేశ జాతీయ స్థూల ఉత్పత్తి (జిడిపి) 7శాతం వృద్ధిరేటుతో ప్రగతి పథంలో దూసుకుపోతుందని అంటున్నారు. అంతేకాక 2047 నాటికి గ్లోబల్ ఆర్థిక వ్యవస్థలో 3వఆర్థిక శక్తిగా ఎదుగుతుందని ఆశాభావాన్ని కేంద్ర ప్రభుత్వం ఇటీవల వ్యక్తం చేసింది కూడా. సాధారణంగా జిడిపి వృద్ధిరేటు ఏమేరకు పెరిగిందో చూడాలంటే అంతకుముందు సంవత్సరంతో పోల్చి ప్రస్తుత జిడిపి ఎంత పెరిగిందో ప్రకటిస్తారు. కానీ కేంద్ర ప్రభుత్వం 2021లో కొవిడ్ సందర్భంగా జిడిపి మైనస్ 5.8శాతం మాత్రమే నమోదయింది. దీనితోపోల్చి 2022-23లలో జిడిపి వృద్ధిరేటు ఏడు శాతానికిపైగా వృద్ధికి చేరిందనట్లుగా ప్రభుత్వం లెక్కలు కట్టింది. కానీ వాస్తవాలు పరిశీలిస్తే 2004-14 సంవత్సరాల మధ్య పదేళ్ల కాలంలో జిడిపి వృద్ధిరేటు సగటున 8.1 శాతంగా ఉండింది. అదే పదేళ్ల కాలంలో జిడిఎ కేవలం 5.4శాతం మాత్రమే ఉంది. ఒకవేళ కేంద్ర ప్రభుత్వం చెబుతున్నట్లు జిడిపి ప్రగతి పథంలో ఉన్నట్లయితే ఆ అభివృద్ధి ఫలాలు సామాన్య ప్రజల నిత్య జీవన విధానంలో ప్రతిబింబించాలి. మరి వాస్తవంగా అలా ఉందా? ఇటీవల ప్రపంచ బ్యాంకు విడుదల చేసిన తాజా నివేదిక ప్రకారం ప్రజల మధ్య ఆర్థిక అంతరాలు పెరిగిపోతున్నాయని వెల్లడించింది. అలాగే ఆక్స్‌ఫామ్ ఇంటర్నేషనల్ సంస్థ కూడా తన నివేదికలో గత దశాబ్దకాలంలో దేశంలోని సంపన్నుల ఆదాయం పదిరెట్లు పెరిగిందని స్పష్టంగా వెల్లడించింది. ప్రస్తుతం వారి వార్షికాదాయం నేటి భారతదేశ బడ్జెట్ కంటే అధికమని కూడా తెలిపింది. కేవలం మనదేశ జనాభాలో ఒక్కశాతంగా ఉండే సంపన్న వర్గాలకే మొత్తం దేశ ఆదాయంలో సుమారు 73శాతం పోతుందనీ, ఇక 67 కోట్ల మంది సామాన్య ప్రజల ఆదాయం మాత్రంకేవలం ఒక్క శాతమే పెరిగింది అని పేర్కొంది. మరి దీన్ని ప్రగతి పథం అంటారా? దేశంలో అనునిత్యం విద్యా, వైద్య, నిత్యవసర వస్తువుల




ధరలు పెరిగాయి. ఖర్చులు భారమై కుటుంబాలు రుణ భారంతో ఒరిగిపోయాయి. వడ్డీలు చెల్లించలేక ఉన్న కొద్దిపాటి ఆస్తులు కూడా అమ్ముకుంటున్నారు. దేశంలో ప్రతి యేటా 6.3 కోట్ల మంది దారిద్ర్యంలోకి నెట్టబడుతున్నారని ఈ సంస్థ స్పష్టంగా పేర్కొంది. కేంద్ర ప్రభుత్వం చెబుతున్నట్లు దేశంలో జిడిపి వృద్ధి రేటు బాగా ఉంటే, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగాలి కదా! నిజానికి అలా పెరుగుతున్నాయా? కేంద్ర ప్రభుత్వ హామీ ప్రకారం యేటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నారు. ఈ పాటికే ఈ పదేళ్లలో 20 కోట్ల ఉద్యోగాలు ఇచ్చి ఉండాలి. మరి ఇచ్చారా? లెక్కలు ఉన్నాయా? ప్రస్తుతం దేశంలో నిరుద్యోగిత రేటు 10 శాతం పెరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి. నిజానికి కొత్త కొలువులు రాకపోగా ఉన్న ఉద్యోగాలే ఊడిపోతున్నాయి. ఇప్పటికే దేశ జనాభా కుల, మత, ప్రాంత, లింగ వివక్షలతో కునారిల్లుతుంది. దానికితోడు ఈ ఆర్థిక అసమానతలు కూడా చేరడంతో భారత భవిష్యత్తు ఆందోళనకరంగా ఉందని జాతీయ, అంతర్జాతీయ ఆర్థిక నిపుణులు వెల్లడిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన జన్‌ధన్ అకౌంట్లలో డబ్బులే లేవు. సామాన్య ప్రజలు తీవ్ర ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్నారు. 74.1 శాతం భారతదేశ పౌరులు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోలేకపోతున్నారని ఐక్యరాజ్యసమితికి చెందిన ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ తన నివేదికలో తెలిపింది. జిడిపి వృద్ధిరేటు సాధించడంలో విశేషమైన పాత్ర పోషిస్తున్న కార్మికులు, రైతుల జీవన స్థితిగతులు ఏమైనా మెరుగుపడ్డాయా? అంటే అదీలేదు. ప్రభుత్వ సంస్థల్లోకెల్లా అతిపెద్దదైన రైల్వేలతోసహా ఉద్యోగ నియామకాలను కేంద్రప్రభుత్వం దాదాపు నిలిపివేసింది. ఎటువంటి ఉద్యోగ భద్రతలేని, అత్యంత తక్కువ వేతనాలకు ఈ రోజు కార్మికులు పని చేయవలసి వస్తోంది. కొద్దిగావస్తున్న కొద్దిపాటి ఉపాధి కూడా కాంట్రాక్టు, అసంఘటిత రంగాలనుండే వస్తుంది. వీరికి నెలకు పదిహేను వేలకుమించి ఆదాయం లేదు. మహిళాభివృద్ధి, బేటి పడావో అని గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ అంగన్‌వాడి, ఆశ, మిడ్ డే మీల్స్ వంటిరంగాల్లో పనిచేస్తున్న సుమారు కోటి మందికిపైగా మహిళా కార్మికులకు ఉద్యోగ భద్రతలేదు. వేతనాలు కూడా అత్యంత తక్కువ. అవి కూడా సకాలంలో విడుదల కావు. నేడు దేశం వికసిత భారత్ ఏమోకానీ అత్యధికపేద, మధ్యతరగతి ప్రజానీకాన్ని అభివృద్ధి ఫలాల నుండి గెంటివేసే భారత్‌గా రూపాంతరం చెందుతోంది. ఇది ఇలాగే కొనసాగితే 2047కల్లా భారతదేశం ఎలా ఉంటుందో ఊహించుకుంటేనే ఆందోళన కలుగుతుంది. ●

# ప్రజావాక్కు



### ప్లాస్టిక్ వ్యర్థాల రీసైక్లింగ్

ఇప్పుడు దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా అందరి నోట ఒకటే మాట. అదేమంటే ప్లాస్టిక్ వాడకానికి చరమ గీతం పాడాలిఅని. ముఖ్యంగా పర్యావరణానికి హాని చేసే ప్లాస్టిక్ వ్యర్థాలను రీసైక్లింగ్ చేయడంద్వారా జపాన్‌దేశం అత్యంత విజయవంతం కావడాన్ని మనదేశవాసులు, కేంద్ర ప్రభుత్వంవారు తప్పనిసరిగా స్ఫూర్తిగా తీసుకోవాలి. ఎందుకంటే టోక్యో 2020 ఒలింపిక్స్‌లో ఆ దేశానికి చెందిన ప్లాస్టిక్ వ్యర్థాలను రీ సైక్లింగ్ చేసి ఒలింపిక్ విజేతలకు పతకాలు తయారు చేసింది అంటే ఆదేశ ప్రభుత్వం ప్లాస్టిక్కు ముకుతాడు వేసేందుకు ఎంతటి పక్కా ప్లానింగ్‌తో ముందుకు వెళ్లిందో మనంఇట్టే ఊహించవచ్చు. అంతేకాదు ఒలింపిక్స్‌లో పాల్గొనే అథ్లెట్‌లకు పడుకునేందుకు కార్డ్‌బోర్డు మంచాలను, వాటిపై పరుపులను సైతం రీసైక్లింగ్ ద్వారా తయారు చేసింది అంటే వారి గొప్ప ప్రయత్నానికి హ్యాట్సాఫ్ చెప్పి తీరాల్సిందే. ఎందుకంటే ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా యేటా ఉత్పత్తి అవుతున్న ప్లాస్టిక్‌లో కేవలం గరిష్టంగా పది శాతమే రీ సైక్లింగ్ అవుతుండగా మిగిలినది చెత్త కుప్పల్లో చేరుతున్నది.

-బుగ్గన మధుసూదనరెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

### బస్సుల సంఖ్యను పెంచాలి

విజయవాడ నుంచి రాయచూర్‌కుఎక్కువ బస్సులు నడుపుటకు చర్యలు తీసుకోవాలి. ప్రస్తుతం చాలాతక్కువ సంఖ్యలో బస్సులు నడుస్తున్నాయి. కర్ణాటక ప్రాంతమైన రాయచూర్ ప్రాంతంలోఉన్న ప్రజలసత్సంబంధాలు దృష్టిలో ఉంచుకొని బస్సుల సంఖ్యను అధికంగా పెంచాలి. రాత్రిపూట విజయవాడనుంచి అధిక బస్సులునడపాలి. ప్రజలు విజయవాడకుఎక్కువగా ప్రయాణంచేస్తారు. కాబట్టి రాయచూర్‌కు అధిక బస్సులు నడుపుటకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### నిధులు కేటాయించాలి

తెలంగాణ రాష్ట్రంలో చాలా శాఖలు నిధులలేమితో కొట్టుమిట్టాడుతున్నాయి. కనీసం కార్యాలయ నిర్వహణ కూడా నిధులు అందుబాటులో లేవు. కొన్ని శాఖలలో స్టేషనరీ కొనుగోలకు అవసరమయ్యే కనీస నిధులను కేటాయించలేకపోతున్నారు. గతంలో ఎక్కువ నిధులతో నడిచిన శాఖలు ప్రస్తుతం నిధుల లేమితో ఉండటం బాధాకరం.

-ఎం.రాజేష్‌కుమార్, నల్గొండ జిల్లా

### అలుపెరగని పోరాటం

రెండు తెలుగురాష్ట్రాలలోవాణిజ్య, వ్యాపార కేంద్రాలు, మాల్స్, దుకాణాల నామఫలకాలు 70 శాతం తెలుగు అక్షరాలు కనపడాలన్న నిబంధనల చట్టంతేవాలి. అన్ని షాపులు మాతృభాషను హైలైట్ చేయాలి. మన సంస్కృతి, సంప్రదాయాల్ని ముందుకు తీసుకెళ్లాలి. ప్రాచీన హోదా కలిగిన తల్లిభాష మనుగడ కోసమై అహర్నిశలు అలుపెరగని పోరాటం చేసిన ఎందరో దిగ్గజాల అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

-ఆర్. వెంకటేష్ చరన్, బెంగళూరు

### కర్పూరి ఠాకూర్‌కు భారతరత్న

బీహార్ జన్‌నాయక్ కర్పూరి ఠాకూర్‌కు కేంద్ర ప్రభుత్వం అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న ప్రకటించింది. బీహార్ మాజీ సిఎంగా పనిచేసిన ఆయన సామాజిక న్యాయం కోసం అలుపెరగని పోరాటం చేశారు. విద్యార్థి దశ నుంచే సోషలిస్టు భావాలుకలిగిన ఆయన స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని జైలు శిక్ష అనుభవించారు. ఉపాధ్యాయులుగా వృత్తిజీవితాన్ని ప్రారంభించి ముఖ్యమంత్రిగా ఎదిగారు. నిరాడంబరంగా జీవించి సామాన్య ప్రజలతో మమేకమై సమాజ న్యాయం కోసం పరితపిస్తూ ఓటమి ఎరుగని నేతగా గుర్తింపు పొందారు. ముఖ్యమంత్రి ఆయన విద్యాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత కల్పించారు. మాతృభాషలోనే విద్యాబోధన ఉండాలని సూచించారు. ఆయన పేరును పలుమార్లు భారతరత్నకు సిఫార్సు చేయగా కేంద్రం శతజయంతి వేళ భారతరత్న ప్రకటించారు.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### రైల్వేలైన్ల అనుసంధానం జరిగేనా?

గత సుమారు నాలుగు దశాబ్దాల కాలంగా కాకినాడ పోర్టు పిఠాపురం రైల్వేమెయిన్ లైన్ అనుసంధానం చేయాలని కోరిన ప్రయాణికుల కోరిక ఎండమావిగానే ఉన్నది. ప్రస్తుతం కాకినాడ ప్రాంతం స్మార్ట్‌సిటీగా ఎంతో అభివృద్ధి చెందుతున్నది. నిత్యం వేలాది ప్రయాణికులు తూర్పుప్రాంతాలకు అనగా విశాఖపట్నం, ఒడిశా, బెంగాల్ ప్రాంతాలకు ప్రయాణం చేస్తున్నారు. కానీ కాకినాడ పోర్టుకు ప్రయాణికులు చేరుటకు రైళ్లు లేవు. సామర్ల కోట స్టేషన్‌లో రైళ్లు మారి దూర ప్రాంతాల నుంచి కాకినాడ చేరవలసి వస్తున్నది. కావున 2024 బడ్జెట్‌లో ఈ రైల్వేలైన్ల పునఃపరిశీలనకు హెచ్చు నిధులు కేటాయించాలి. రైల్వే మెయిన్‌లైన్స్ ఆరంభం అయ్యేవరకు ప్రత్యామ్నాయంగా కాకినాడపోర్టు నుండి రైళ్లు నడపాలి.

-జె.సుధాకర్ పట్నాయక్, కాకినాడ

**ఎడిట్ పేజీకి..**


ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# పార్లమెంటు ఎన్నికల తర్వాత
# రాహుల్‌ను అరెస్టుచేస్తాం



## ఇప్పుడే చేస్తే రాజకీయం చేస్తారు: సిఎం హిమంత బిశ్వశర్మ
## ఎన్నికేసులైనా పెట్టుకోండి భయపడేదిలేదు...రాహుల్

**గువాహతి, జనవరి 24:** ఎఐసిసి నాయకుడు రాహుల్‌గాంధీ నిర్వహిస్తున్న అసోం భారత్ జోడో న్యాయ్ యాత్ర రానురాను ఉద్రిక్తంగాను, ఉత్కంఠభరితంగాను మారుతోంది. అసోం రాజధాని నగరంలోకి ప్రవేశిస్తే ట్రాఫిక్‌జామ్‌తోపాటు శాంతిభద్రతల సమస్యలు ఎదురవుతాయని చెపుతూ యాత్రకు అనుమతినివ్వకపోవడంతో ఉద్రిక్తతలుచోటుచేసుకున్నాయి. బారికేడ్లనుసైతం తోసివేసి కార్యకర్తలు ముందుకురావడంతో లాఠీ ఛార్జీలు కూడా జరిగాయి. దీనిపై హిమంతబిశ్వశర్మ వెంటనే కేసు నమోదుచేయాలని, రాహుల్‌గాంధీపై ఎఫ్ఐఆర్‌నమోదుచేయాలని డిజిపికి ఆదేశాలిచ్చిన సంగతి తెలిసిందే. వీటిపై రాహుల్ స్వయంగా స్పందిస్తూ ఎన్ని కేసులయినా పెట్టుకోమనండి నాయాత్ర ఆగదు. అసోం ప్రజల సమస్యలపై పోరాటం ఆగదని బదులిచ్చారు. అసోం సిఎం హిమంత్‌బిశ్వశర్మ మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల తర్వాత కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీని అరెస్టుచేయడం ఆగదని ప్రకటించారు. ఇప్పటికిప్పుడే చర్యలు తీసుకుంటే రాజకీయంగా దుమారం లేస్తుందని అందుకే ఎన్నికల తర్వాతనే రాహుల్‌పై చర్యలు తీసుకుంటామని అన్నారు. మార్గమధ్యంలో చాలా దేవాలయాలు సందర్శించలేదని, వాటిలో ప్రధానమైన కామాక్య దేవాలయం కూడా ఉందని హిమంత శర్మ గుర్తుచేస్తూ కేవలం వివాదాన్ని రేకెత్తించేందుకే కాంగ్రెస్ లక్ష్యంగా పనిచేస్తోందన్నారు.
అస్సాంలో శాంతికి భగ్నం కలిగించి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తోందని సిఎం మండిపడ్డారు. మేం ఒక సిట్‌ను ఏర్పాటు చేస్తామని, సిట్ ఈకేసు దర్యాప్తుచేసి ఎన్నికల తర్వాత రాహుల్‌ను అరెస్టుచేయడం తథ్యమని అన్నారు. ఇప్పటికిప్పుడే తీసుకుంటే రాజకీయం చేస్తారని అందుకే ఎన్నికల తర్వాత జరుగుతుందని సీఎం చెపుతున్నారు. కేసులు నమోదుచేయడం ద్వారా తనను భయపెట్టాలని అస్సాం సిఎం హిమంతబిశ్వ శర్మ చూస్తున్నారని, తాను కేసులకు భయపడేది లేదని, మరో 25 కేసులు పెట్టుకోండి నన్ను భయపెట్టలేరన్నారు.
బిజెపి ఆర్ఎస్ఎస్‌లు ఎంతమాత్రం తనను భయాందోళనలకు గురిచేయలేవని ఆయన అన్నారు. భారీ ఎత్తున అస్సాంలో అవకతవకలకు పాల్పడ్డారని, దేశంలోనే హిమంత్‌బిశ్వశర్మ అత్యంత అవినీతిపరుడని రాహుల్ గాంధీ మరోసారి స్పష్టంచేసారు. మీతో మాట్లాడుతూనే మీభూములు లాగేసుకుంటారని, మీరు వక్కలు నమిలితే సుపారి బిజినెస్ తీసేసు కుంటాడని, కజిరంగా నేషనల్ పార్కులో భూమిని కూడా లాగేసుకున్నాడని రాహుల్ ఆరోపించారు. ప్రధానిమోడీ, కేంద్ర మంత్రి అమిత్‌షాలు, అసోం సిఎం హిమంత బిశ్వశర్మల గుండెలనిండా మత విద్వేషాలతోనే ఉంటారని ఆరోపించారు. కాగా గువాహతి పోలీసులు రాహుల్‌పై సుమోటోగా ఎఫ్ఐఆర్ నమోదుచేసారు.



## అయోధ్య రామ మందిరంలో
# మరో రెండు రాముడి విగ్రహాలు

**అయోధ్య, జనవరి 24:** ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య రామ మందిరంలో ప్రతిష్టించిన బాలరాముడి విగ్రహంతో పాటు మరో రెండు విగ్రహాలు కూడా కొలువుదీరనున్నాయి. కర్ణాటకకు చెందిన శిల్పి అరుణ్ యోగిరాజ్ చెక్కిన నల్ల గ్రానైట్ రామ్ లల్లా విగ్రహాన్ని గర్భగుడిలో ప్రతిష్టించారు. అలాగే ఇప్పటి వరకు టెంట్‌లో పూజలందుకున్న అసలైన రాముడి చిన్న విగ్రహాన్ని కూడా గర్భగుడిలో ఉంచారు. కాగా, రామ మందిరంలోని గర్భగుడిలో ప్రతిష్టాపన కోసం మరో రెండు రామ్‌లల్లా విగ్రహాలు కూడా పోటీపడ్డాయి. మరో నల్లరాతి బాలరాముడి విగ్రహాన్ని శిల్పిగణేష్ భట్ చెక్కారు. కర్ణాటకలోని మైసూర్‌లో హెగడదవనా కోటే ప్రాంతంలోని వ్యవసాయ భూమిలో దొరికిన నల్లరాతితో ఈ విగ్రహాన్ని రూపొందించారు. కృష్ణశిల అని పిలిచే నల్లని రాతితో చెక్కిన ఈ రామ్‌లల్లా విగ్రహం కూడా ఎంతో ఆకట్టుకుంటున్నది. మరోవైపు రాజస్థాన్‌కు చెందిన సత్యనారాయణ పాండే తెల్లటి పాలరాతితో మరో రాముడి విగ్రహాన్ని చెక్కారు. పాలరాతి నగలు, దుస్తులుధరించిన రామ్ లల్లా కూడా విల్లు, బాణాన్ని కలిగి ఉన్నాడు. అలాగే విష్ణువు అవతారాలను సూచించే చిన్న శిల్పాలతో ఈ విగ్రహం కూడి ఉంది. గర్భగుడిలో కొలువుతీరని ఈ రెండు రాముడి విగ్రహాలను రామ మందిరంలోని మొదటి, రెండో అంతస్తులో ప్రతిష్టాపన చేస్తామని ఆలయ అధికారులు వెల్లడించారు.

**అయోధ్యలో మరో 13 నూతన ఆలయాలు**

అయోధ్యను ప్రపంచ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొందుతున్నాయి. దీనిలో భాగంగా 13 నూతన ఆలయాలను నిర్మించనున్నారు. వీటిలోని ఆరు ఆలయాలు ప్రధాన మందిర సముదాయం లోపల, ఏడు ఆలయాలు వెలుపల నిర్మితం కానున్నాయి. రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ కోశాధికారి స్వామి గురుదేశ్ గిరిజీ ఈ ప్రణాళిక గురించి తెలియజేశారు. ప్రధాన ఆలయాన్ని పూర్తి చేసే పనులతో సహా అన్ని ప్రాజెక్టులు పురోగతిలో ఉన్నాయని అన్నారు. ప్రధాన ఆలయంలో మొదటి అంతస్తు వరకు మాత్రమే నిర్మాణం పూర్తయిందని, రెండో అంతస్తు పనులు జరుగుతున్నాయని, అనంతరం శిఖరం, మధ్య గోపురం పనులు జరగాల్సి ఉందని గిరిజీ వివరించారు. రాముని కుటుంబానికి చెందిన అయిదు ప్రధాన ఆలయాల పనులు కొనసాగుతున్నాయని, రాముడు స్వయంగా విష్ణువు అవతారం అయినందున గణపతి, శివుడు, సూర్యదేవుడు, జగదంబ ఆలయాలు కూడా నిర్మితం కానున్నాయని తెలిపారు. ప్రధాన ఆలయానికి నలుమూలల్లో ఈ ఆలయాలు ఉండనున్నాయి. హనుమంతునికి ప్రత్యేక ఆలయం కూడా నిర్మితం కానుంది. ఇప్పటికే ఈ ఆలయాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. సీతా రసోయి సమీపంలో అన్నపూర్ణ దేవి ఆలయం నిర్మితం కానుంది. ఆలయ సముదాయం వెలుపల వాల్మీకి, వశిష్ట, విశ్వామిత్ర, శబరి తదితర ఆలయాలు నిర్మించనున్నారు.



## కుర్తా చిరిగిందని
# విరాళమిస్తే..
### కర్పూరీ ఠాకుర్ నిరాడంబరతను గుర్తుచేసుకున్న మోడీ

**న్యూఢిల్లీ, జనవరి 24:** బీహార్ రాష్ట్రంలో 'జన నాయక్'గా ప్రసిద్ధి పొందిన మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత కర్పూరీ ఠాకుర్‌కు కేంద్ర ప్రభుత్వం 'భారతరత్న' ప్రకటించిన విషయం విదితమే. బుధవారం ఆయన 100వ జయంతి. ఈ సందర్భంగా ప్రధాని మోడీ ఆయనకు నివాళులర్పించారు. ప్రజలకు ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ తన బ్లాగ్‌లో సుదీర్ఘ పోస్ట్ చేశారు. 'సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడి కోట్లాది మంది ప్రజల జీవితాలను మార్చిన జననాయక్ కర్పూరీ ఠాకుర్ శత జయంతి బుధవారం. ఆయనను ప్రత్యక్షంగా కలిసే అవకాశం నాకు ఎన్నడూ రాలేదు. కానీ ఆయన గురించి చాలా విన్నాను. అత్యంత వెనుకబడిన వర్గం నుంచి వచ్చిన ఆయన, ఎన్నో అడ్డంకులను అధిగమించి సమాజ అభివృద్ధి కోసం పాటుపడ్డారు. ఠాకుర్‌జీ తన జీవితాంతం నిరాడంబరత, సామాజిక న్యాయం అనే రెండు స్తంభాల పైనే నిలబడ్డారు. ముఖ్యమంత్రి పదవిలో ఉండి కూడా తన కుమార్తె పెళ్లిని సొంత డబ్బులతో జరిపించారు' అని ప్రధాని తెలిపారు.
ఈ సందర్భంగా కర్పూరీ ఠాకర్ నిరాడంబరతను చాటిచెప్పే మరో సంఘటనను ప్రధాని మోడీ గుర్తు చేసుకున్నారు. 'అవి 1977లో జరిగిన సంఘటన. ఠాకుర్‌జీ అప్పుడే బీహార్ సిఎంగా బాధ్యతలు చేపట్టారు. ఆ సమయంలో లోక్ నాయక్ జయప్రకాశ్ నారాయణ్ పుట్టినరోజును జనతా నేతలు ఘనంగా నిర్వహించారు. పెద్ద పెద్ద నాయకులు హాజరైన ఆ వేడుకలో సిఎం ఠాకుర్‌జీ చిరిగిన కుర్తాతో కనిపించారు.
దీంతో అప్పటి జనతా పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్‌జీ మాట్లాడుతూ, ఠాకుర్‌జీ కొత్త కుర్తా కొనుక్కొనేందుకు విరాళం ఇవ్వాలని తనదైన శైలిలో ప్రజలను అడిగారు. కానీ, ఠాకుర్‌జీ గురించి తెలుసు కదా! విరాళాన్ని అందుకున్న ఆయన ఆ మొత్తాన్ని సిఎం సహాయ నిధికి ఇచ్చేశారు' అని ఆయన నిస్వార్థ సేవానిరతిని ప్రధాని కొనియాడారు.

## పిఎం కిసాన్, ఆయుష్మాన్ భారత్
# పథకాల్లో కీలక మార్పులు!
### 2024-2025 మధ్యంతర బడ్జెట్‌లో వరాల జల్లు




**న్యూఢిల్లీ, జనవరి 24:** దేశంలో సార్వత్రిక ఎన్నికలు ఏప్రిల్‌లో జరిగే అవకాశం ఉంది. దీంతో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1, 2024న ఆరవ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారు.అయితే ఇది ఎన్నికల సంవత్సరం కాబట్టి మధ్యంతర బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. లోక్‌సభ ఎన్నికల అనంతరం కొత్త మంత్రివర్గ ఏర్పాటు అయిన తరువాత పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశ పెడతారు. అయితే ఎన్నికల సమయం కావడంతో .. మధ్యంతర బడ్జెట్‌లో కీలక ప్రకటనలు,నిర్ణయాలు ఉండే అవకాశం ఉందని సమాచారం అందుతోంది. వాస్తవానికి .. మధ్యంతర ప్రకటనలో కీలక ప్రకటనలు ఏవీ ఉండబోవని గతంలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు.అయినప్పటికీ ..ఎన్నికల సీజన్ కావడంతో తప్పకుండా కీలక ప్రకటనలు వచ్చే ఛాన్సు ఉందని అంచనా వేస్తున్నారు. అనధికార సమాచారం ప్రకారం పలు పథకాల్లో మార్పులు చేసే అవకాశం ఉందన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకం.. ప్రధాని జన్ ఆరోగ్యయోజన కింద ప్రజలకు అందిస్తున్న హెల్త్ కవరేజీ ప్రస్తుతం 5 లక్షల నుంచి 10లక్షలు చేసే ప్రతిపాదనపై కేంద్రం కసరత్తు చేస్తుందని వార్తలు వస్తున్నాయి. దీనికి సంబంధించి ఫిబ్రవరి 1న ప్రకటన వెలువడే అవకాశం ఉంది. కేన్సర్ వంటి తీవ్రమైన వ్యాధులకు చికిత్సకు పెంచిన మొత్తం సపోర్టుగా ఉంటుందని కేంద్రం భావిస్తోంది. రూ.12,076 కోట్లు అదనంగా కేటాయించే అవకాశం ఉందంటున్నారు. ఉపాధి హామీ పథకం.. దీనికోసం కేంద్ర కేటాయింపులు 47 శాతం పెంచి ప్రస్తుతం ఉన్న రూ.60,000కోట్ల నుంచి రూ.8,000కోట్లకు పెంచే అవకాశం ఉందని, దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో ఈ పథకం కింద అధిక పని కల్పించే లక్ష్యంగా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మరో పథకం ప్రధానమంత్రి కిసాన్ యోజనా.. ఈ యోజన కింద ఒక్కోరైతుకు సంవత్సరానికి 6,000 చొప్పున ఇస్తుండగా.. ఇప్పుడు దానిని రూ.8,000కి పెంచాలని భావిస్తోంది కేంద్ర ప్రభుత్వం. అయితే దీని గురించి తుది నిర్ణయం తీసుకోలేదని సమాచారం. 16విడుద నిధులను ఫిబ్రవకి గానీ, మార్చిలో గాని విడుదల చేసే అవకాశం ఉంది. రాబోయే బడ్జెట్‌లో ఫాస్టర్ అడాప్షన్ అండ్ మాన్యుఫాక్చరింగ్ ఆఫ్ హైబ్రిడ్ ఎలక్ట్రిక్ వెహికల్స్ పథకం మూడవ దశ ప్రారంభించే అవకాశం ఉందని సమాచారం.దీనికి దాదాపు 12,500కోట్లు కేటాయించే అవకాశం ఉంది.

# ఫ్రెంచ్ జర్నలిస్టుకు భారత్ నోటీసులు

**న్యూఢిల్లీ, జనవరి 24:** భారత్‌లో ఉన్న ఫ్రెంచ్ జర్నలిస్టు వెనెస్సా డౌగ్నాక్‌కి కేంద్ర హోం మంత్రిత్వ శాఖ నోటీసులు జారీచేసింది. డౌగ్నాక్ పని తీరు జాతీయ ప్రయోజనాలకు హాని కలిగిస్తుందని పేర్కొంది. భారత్ పట్ల ప్రతికూల అవగాహనను పెంపొందించేలా ఉన్నాయని ఆరోపించింది. 'వెనెస్సా పాత్రికేయ కార్యకలాపాలు హానికరమైనవి. అవి భారతదేశంపై పక్షపాత భావనను సృష్టించేలా ఉన్నాయి. అంతేకాకుండా శాంతికి భంగం కలిగించే అవకాశం ఉంది' అని హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పనిచేసే విదేశీయుల ప్రాంతీయ నమోదు కార్యాలయం పేర్కొంది. ఓవర్సీస్ సిటిజన్ ఆఫ్ ఇండియా కార్డును ఎందుకు ఉపసంహరించుకోకూడదో వెనెస్సా వివరణ ఇవ్వాలని కోరింది. శుక్రవారం జరిగే రిపబ్లిక్ డే పరేడ్‌కు ముఖ్య అతిథిగా ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ భారత్‌కు రానున్న నేపథ్యంలోనే ఈ పరిణామం చోటు చేసుకుంది. గ్రామీణ భారతదేశంలోని కొన్ని ప్రాంతాల్లో నక్సలైట్ల తిరుగుబాటు వంటి సమస్యలపై డౌగ్నాక్ కథనాలు రాసినట్లు తెలుస్తోంది. డౌగ్నాక్ నివేదికలు అన్ని తప్పు అని వాటి ద్వారా సమాజంలో రుగ్మతలు రేకెత్తే ప్రమాదం ఉందని నోటీసులో పేర్కొన్నారు. అయితే వీక్లీ మ్యాగజైన్ లీ పాయింట్‌తో సహా పలు ఫ్రెంచ్ భాషా ప్రచరణలకు పాత్రికేయురాలిగా పనిచేస్తున్న డౌగ్నాక్, 22 యేళ్లుగా భారత్‌లోనే ఉన్నారు. ఈ సమయంలో అనేక సమస్యలపై ఆమె



నివేదికలు రూపొందించారు. ఈ నేపథ్యంలో రెండు దశాబ్దాల తర్వాత నోటీసులు జారీ చేయడం విశేషం. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ నుంచి నోటీసులు రావడంపై జర్నలిస్టు వెనెస్సా డౌగ్నాక్ స్పందించారు. 'భారత ప్రభుత్వం నుంచి నాకు నోటీసు వచ్చింది. కానీ నోటీసులో పేర్కొన్న ఆరోపణలన్నీ అవాస్తవం. వాటన్నింటినీ తిరస్కరిస్తున్నా. భారతదేశం నా ఇల్లు, నేను గాఢంగా ప్రేమించే, గౌరవించే దేశం. భారతీయ ప్రయోజనాలకు విఘాతం కలిగించే చర్యల్లో ఎప్పుడూ పాల్గొనలేదు' అని ఓ ప్రకటనలో పేర్కొన్నారు.



# అయోధ్యకు ఇప్పుడే వెళ్లొద్దు
## కేంద్ర మంత్రులకు మోడీ సూచన

**న్యూఢిల్లీ, జనవరి 24:** అయోధ్య రామమందిర దర్శనానికి ఇప్పుడు వెళ్లొద్దని మంత్రి వర్గానికి ప్రధాని మోడీ సూచించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. అయోధ్యలో నూతనంగా బాలరాముడిని దర్శించుకునేందకు దేశం నలుమూలల నుంచి భక్తులు పోటెత్తడంతో విపరీతమైన రద్దీ నెలకొంది. ఈ పరిస్థితుల్లో ప్రధానమంత్రి నరేంద్రమోడీ తన కేబినెట్ మంత్రులకు కొన్ని సూచనలు చేసినట్లు సమాచారం. రద్దీ దృష్ట్యా ప్రస్తుతానికి అయోధ్య దర్శనాన్ని వాయిదా వేసుకోవాలని కోరినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. అయోధ్యలో రద్దీ ఎక్కువగా ఉంది. ఇలాంటి సమయంలో విఐపి ప్రోటోకాల్స్ వారికి అసౌకర్యం కలిగిస్తాయి. అందువల్ల కేంద్ర మంత్రులు మార్చిలో బాలరాముడిని దర్శించుకుంటే మంచిదని భావిస్తున్నా. ప్రస్తుతానికి మీరు అక్కడికి వెళ్లొద్దు అని బుధవారం జరిగిన కేబినెట్ సమావేశంలో మోడీ సూచించినట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠ అనంతరం సాధారణ భక్తులను అనుమతించడంతో అయోధ్యలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. తొలిరోజు సుమారు ఐదు లక్షల మంది దర్శించుకోగా బుధవారం కూడా పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.
రద్దీని తగ్గించేందుకు లఖ్‌నవ్ నుంచి అయోధ్యకు బస్సు సర్వీసులు తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు.ప్రైవేటు వాహనాలను అనుమతించడం లేదని తెలిపారు.



# జోడోయాత్రలో ఉద్రిక్తతలు..
## రాహుల్ భద్రతపై కాంగ్రెస్ ఆందోళన

**న్యూఢిల్లీ, జనవరి 24:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో అస్సాంలో జరుగుతున్న భారత్ జోడో న్యాయ యాత్రలో ఉద్రికత్త పరిస్థితులు చోటు చేసుకున్న విషయం విదితమే. ఈ నేపథ్యంలో రాహుల్ భద్రతపై ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. ఇటీవల చోటు చేసుకున్న భద్రతాపరమైన లోపాలను దానిలో ఎత్తిచూపారు. భారత్ జోడో న్యాయ యాత్ర గువాహటి నగరంలోకి ప్రవేశించకుండా పోలీసులు భారీగా బారికేడ్లను అడ్డుపెట్టారు. కాంగ్రెస్ కార్యకర్తలు వీటిని తోసుకుని ముందుకు దూసుకెళ్లారు. దీంతో రెండు వర్గాల మధ్య తోపులాట చోటు చేసుకుని ఉద్రిక్తతకు దారితీసింది. హింసాత్మక ఘటనలు, రెచ్చగొట్టడం, ప్రజా ఆస్తులకు నష్టం కలిగించడం, పోలీసు సిబ్బందిపై దాడి వంటి చర్యలకు కారణమయ్యారంటూ రాహుల్, ఇతర నేతలపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈక్రమంలోనే కేంద్ర హోంమంత్రికి ఖర్గే లేఖ రాశారని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. పార్టీ పోస్టర్లను చించివేయడం, బిజెపి కార్యకర్తలు యాత్రను అడ్డుకోవడం, నేతలపై దాడి చేయడం వంటి అంశాలను లేఖలో ప్రస్తావించారు. సాక్ష్యాలు ఎదురుగా కనిపిస్తున్నప్పటికీ, ఈ ఘటనల్లో ప్రమేయం ఉన్న వ్యక్తుల్ని అదుపులోకి తీసుకోలేదని హిమంత బిశ్వ శర్మ ప్రభుత్వ తీరును ఎండగట్టారు. 'ద్వేషం, భయాన్ని అస్సాం సిఎం వ్యాప్తి చేస్తున్నారు.
దేశంలో అత్యంత అవినీతిపరుడైన సిఎం ఆయన. ఆయన కోరుకునేదే మీడియా చూపిస్తోంది. ఈ రాష్ట్రాన్ని నడిపిస్తున్నది హిమంత కాదు. దీని రిమోట్ అమిత్‌షా చేతుల్లో ఉంది' అంటూ బుధవారం యాత్రలో భాగంగా రాహుల్ కార్యకర్తలతో మాట్లాడారు.

# అన్నివర్గాల అభ్యున్నతికి కృషిచేసిన కర్పూరీ ఠాకూర్



## ఎన్నికలముందు ప్రకటించి సొమ్ముచేసుకుంటున్న బిజెపి
### 1988 నుంచే జెడియు భారతరత్న ఇవ్వాలని డిమాండ్‌చేస్తోంది: బీహార్ సిఎం నితీష్‌కుమార్

**పాట్నా,జనవరి 24:** దివంగత ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకర్ అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన వ్యక్తి అని 1988లో ఆయన కన్నుమూసినప్పటినుంచి తాము ఆయనకు భారత రత్న ఇవ్వాలని డిమాండ్‌చేస్తున్నామని బీహార్ సిఎం నితీష్‌కుమార్ వెల్లడించారు. లోక్‌సభ ఎన్నికలకు మూడునెలల ముందు ఎన్డీయే ప్రభుత్వం ఆయనకు ఇప్పటికయినా భారత రత్న ప్రకటించిందని సీఎం చెణుకులు విసిరారు. ఠాకూర్ కుమారుడు రామ్‌నాథ్‌తో కలిసి ఆయన 100వ జయంతిని పురస్కరించుకుని నివాళులర్పించిన నితీష్ నిరుపేదలు, వెనుకబడిన తరగతులు, అణగారిన వర్గాలకోసం ఎక్కువ పనిచేసారని, మద్యం నిషేధించారని, ఆయన చేసిన సేవలకు అనుగుణంగానే మనం ఆయన్ను స్మరించుకుంటున్నామని, ఆయన చూపించిన మార్గంలోనే ముందుకువెళుతున్నట్లు బీహార్ సిఎం వెల్లడించారు. ఆయన పదవిలో ఉన్నంతకాలం తన వారసుడిగా కుమారుడిని ప్రకటించలేదని, కనీసం ఆయన్ను మంత్రిగా కూడా చేయలేదని నితీష్‌కుమార్ గుర్తుచేసారు. నా సోదరుడు రామ్‌నాథ్‌ఠాకూర్ 2005నుంచి 2010వరకూ నామంత్రివర్గంలో సభ్యునిగా కొనసాగారని ప్రస్తుతం రాజ్యసభ సభ్యునిగా ఉన్నారని అన్నారు. కర్పూరి ఠాకూర్‌కు అవార్డు ఇవ్వడం ద్వారా ఆఘనత తామే కొట్టేయాలని ప్రధాని నరేంద్రమోడీ, ఆయన పార్టీ భావిస్తున్నాయని ఎద్దేవాచేసారు. అవార్డుప్రకటించిన తర్వాత ప్రధానిమోడీ ఆయన కుమారుడికి కాల్‌చేసారని చెప్పాడని, అయితే ప్రధానిమాత్రం ఇప్పటివరకూ తనకు కాల్‌చేయలేదన్నారు. అయితే బీహార్‌లోని బిజెపి ఇతర ఎన్డీయే మిత్రపక్షాలు మాత్రం దివంగత ఠాకూర్‌సేవలను తమకు అనుకూలంగా మలుచుకుంటున్నాయని విమర్శించాయి. ఆర్జేడి నేత లాలూప్రసాద్‌యాదవ్ కూడా కర్పూరి ఠాకూర్ సన్నిహితుడే మాజీ ముఖ్యమంత్రి కూడా జన్‌నాయక్‌కు ఈ పురస్కారం అంతకుముందే దక్కాల్సి ఉందన్నారు. లాలూ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో రామ్‌ప్రసాద్ ఆయన కేబినెట్‌లో మంత్రిగా ఉన్నారు. లోక్‌సభ ఎన్నికలకుముందు మాత్రమే కర్పూరీ ఠాకూర్‌సేవలు బిజెపికి గుర్తుకు వచ్చాయని ఎద్దేవాచేసారు. ఠాకూర్ చేసిన సేవలకు గుర్తుగా రాష్ట్రవ్యాప్తంగా కులగణనకు ఎందుకు వ్యతిరేకం అని ప్రశ్నించారు. 13.1 కోట్లమందిప్రజలు ఇప్పటికీ పూర్తి వెనుకబడిన కులాలకు చెందినవారే ఉన్నారన్నారు. కర్పూరీ ఠాకూర్‌పై నిజమైన గౌరవం ఉన్నట్లయితే కేంద్రం వెంటనే దేశవ్యాప్త కులగణన సర్వేకు ఆదేశించాలని రాహుల్ గాంధీ డిమాండ్‌చేసారు. దేశానికి న్యాయం జరగాలని, ఏదో చేసామన్న రాజకీయాలు కాదని అన్నారు. విపక్ష విమర్శలపై కేంద్ర మంత్రి గిరిరాజ్‌సింగ్ మాట్లాడుతూ నితీష్‌కుమార్, లాలూ యాదవ్‌లు కాంగ్రెస్ ఒడిలో ఏళ్లతరబడి ఉన్నారని, అప్పుడు ఎందుకు చేయలేకపోయారని వారు పట్టుబట్టారు. రాష్ట్రంలో గతంలో ఉన్న ప్రభుత్వాలు ఏంచేసాయని కేంద్ర మాజీ మంత్రి రవి శంకర్‌ప్రసాద్ ప్రశ్నించారు.

# కొప్పరులో జలజీవన్ మిషన్ నిధులు రూకోటితో అభివృద్ధి పనులు



నరసాపురం రూరల్ ప్రభాతవార్త : శివారు ప్రాంతాల వరకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యము అని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. మండలంలోని కొప్పరు గ్రామంలో రూ:86 లక్షలు జలజీవన్ మిషన్ నిధులతో నిర్మించే రక్షిత మంచినీటి సరఫరా అభివృద్ధి పనులకు ఆయన బుధవారం శంకుస్థాపన చేశారు. మరియు కొప్పరు బద్ద వారి పేటలో రూ: 12 లక్షలతో నిర్మించిన అంగన్వాడి భవనమును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేజర్ పంచాయతీ అయినా కొప్పరు గ్రామం శివారు ప్రాంతం వరకు స్వచ్ఛమైన తాగునీరు అందించుటకు శాశ్వతమైన పనులను చేపట్టడం జరిగింది అన్నారు. కొప్పరు మంచినీటి చెరువు దగ్గర రూ: 30 లక్షలతో ట్రీట్మెంట్ ప్లాంటు ఏర్పాటు చేసి9 ఆవాసములలో 1600 మీటర్లు పైపులైను వేయటం జరుగుతుంది అన్నారు. చెరువు నుండి బయటకు వెళ్లే మంచినీరు త్వరగా వెళ్ళుటకు శాండ్ వాటర్ ఫిల్టర్ ను ఉపయోగించేవారుమని ఇప్పుడు మైక్రో ఫిల్టర్ ను ఉపయోగిస్తున్నామని ఆయనఅన్నారు. 9 ఆవాసములలో కొత్త పైపులైను వేసి శివారు ప్రాంతాల వరకు స్వచ్ఛమైన త్రాగు నీరును పూర్తిస్థాయిలో ప్రజలకు అందించాలని రూ:86 లక్షలతో ఈరోజు పనులను చేపట్టటం జరిగిందని ఆయన అన్నారు. రెండు కోట్ల రూపాయలతో కొప్పరు, మల్లవరం, సేరేపాలెం మంగళగుంట పాలెం రుస్తుంబాద ఆర్ అండ్ బి రోడ్లు నిర్మాణం పూర్తి చేసుకోవటం సంతోష్ కరంగా ఉందని ఆయన అన్నారు. రూ: 30 లక్షలతో సిసి రోడ్లు నిర్మాణం జరుగుచున్నయ అన్నారు. గ్రామంలో అన్ని మౌలిక సదుపాయాలను కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరు ప్రసాద రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, జెడ్పిటిసి బొక్క రాధాకృష్ణ, డిసిసిబి డైరెక్టర్ జాన్ కెనడి ,ఎంపీపీ మైలా బత్తుల సోనీ, గ్రామ సర్పంచ్ నల్లి వరలక్ష్మి ఎంపీటీసీ బద్ద శాంత కుమారి, ప్రజా ప్రతినిధులు రావి బ్రహ్మాజీ, పోలిశెట్టి గోపీనాథ్, రాబర్ట్, అందే కవి, పోలిశెట్టి బాబా, మానుకొండ సామ్యూల్, వడ్లపాటి సూర్రావు, కప్పల యోహాను, ముక్కు సత్యనారాయణ, స్కూల్ కమిటీ చైర్మన్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

## ఆడుదాం ఆంధ్ర పోటీల విజేతలకు బహుమతులు



అత్తిలి – జనవరి 24( ప్రభాత వార్త ):పేదింటి బిడ్డలను జాతీయ స్థాయి క్రీడాకారులుగా మలిచేందుకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నారని రాష్ట్ర పౌరసరఫరాల ,వినియోగదారులు శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకు జెడ్పీ బాయ్స్ హైస్కూలులో నిర్వహించిన ఆడుదాం ఆంధ్ర నియోజకవర్గ స్థాయి క్రీడాపోటీలు ముగిసిన సందర్భంగా విజేతలైన క్రీడాకారులకు మంత్రి కారుమూరి చేతులమీదుగా బహుతులు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 5 క్రీడా పోటీల్లో రూ. 120 కోట్లు బడ్జెట్ తో ఏకకాలంలోనే సచివాలయ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయిలో క్రీడాపోటీలు నిర్వహించి విజేతలకు నగదు బహుమతులు అందచేసే విధంగా ఆడుదాం ఆంధ్రను రూపకల్పన చేయడం శుభపరిణామమన్నారు. ఈ రకమైన క్రీడా పోటీల ద్వారా మట్టిలో మాణిక్యాలుగా క్రీడాకారులు బయటకు వస్తారని అన్నారు. ఈ పోటీలను చూస్తుంటే ఇంతమంది క్రీడాకారులు మన ప్రాంతంలో ఉన్నారా అనే విధంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. 'ఆడుదాం ఆంధ్ర' క్రీడాపోటీలను విజయవంతంగా నిర్వహించిన తణుకు నియోజకవర్గ పరిధిలోని వ్యాయామ ఉపాధ్యాయులను మంత్రి కారుమూరి ప్రత్యేకంగా అభినందించారు. మునిసిపల్ కమిషనర్ బీవీ రమణ అధ్యక్షతన నిర్వహించిన ఈ బహుమతి ప్రధానోత్సవంలో ఎంఈవోలు మురళి సత్యనారాయణ, హైమావతి, మునిసిపల్ డీఈఈ కొవ్వూరి ఈశ్వరరెడ్డి, ఏఈ డి. రామకిషోర్, వైఎస్సార్సీపీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, పట్టణ మహిళాధ్యక్షురాలు నూకల కనకదుర్గ, నాయకులు రేలంగి రాంబాబు, జిలాని, వై.రామకృష్ణ, తణుకు మునిసిపాలిటీ, తణుకు అత్తిలి, ఇరగవరం మండలాలకు చెందిన క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## మద్ది ఆలయాన్ని దర్శించుకున్న మిథున్‌రెడ్డి



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : మండలంలోని గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయస్వామి వారిని బుధవారం రాజంపేట పార్లమెంట్ సభ్యులు, ఉభయగోదావరి జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి దర్శించుకున్నారు. మద్ది ఆలయ ట్రస్ట్ చైర్‌పర్సన్ కీసరి సరిత విజయభాస్కర్‌రెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ మండపంలో రాజంపేట ఎం.పీ మిథున్‌రెడ్డి, ఏలూరు ఎమ్మెల్యే, జిల్లా పార్టీ అధ్యక్షుడు ఆళ్ళ నాని, చింతలపూడి నియోజకవర్గ వైసీపీ కోఆర్డినేటర్ కంభం విజయరాజులను ఆలయ మర్యాదలతో కీసరి సరిత విజయ భాస్కర్‌రెడ్డి, కార్యనిర్వహనాధికారి ఆకుల కొండలరావు సత్కరించారు. వేద పండితులు ఆశీర్వాచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు బీవీఆర్.చౌదరి, మండవల్లి విజయసారథి (సోంబాబు), జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ, మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి, పట్టణ, మండల వైసీపీ అధ్యక్షుడు చిటికెల అచ్యుతరామయ్య, వామిశెట్టి హరిబాబు, జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు వందనపు సాయిబాలపద్మ, షేక్ అక్బర్, మేడవరపు అశోక్, మేడవరపు విద్యాసాగర్, గురజాల పార్థసారథి, సర్పంచ్ గుబ్బల సత్యవేని, స్థానిక ఎమ్పీపీసీ కొయ్య రమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘణతంత్రదినోత్సవ వేడుకలు విజయవంతం చేయాలి

## కలెక్టర్ ప్రశాంతి




భీమవరం జనవరి 24 ప్రభాతవార్త : 75వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను సంబంధిత శాఖధికారులు సమన్వయంతోపనిచేసివిజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు.బుధవారం స్థానిక కలెక్టరేట్ జిల్లా కలెక్టర్ చాంబర్ ఛాంబర్ నందు జనవరి 26న నిర్వహించే 75వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు సంబంధించిన అధికారులతో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి సమన్వయ సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఈ నెల 26న జిల్లా కలెక్టరేట్ పక్కన ఉన్న పోలీసు పెరేడ్ గ్రౌండ్ నందు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ఆర్డిఓను పర్యవేక్షణ అధికారిగా నియమించడం జరిగిందన్నారు. గ్రౌండ్ నందు బందోబస్తు, జెండా వందనం, కవాతు ఏర్పాట్లను పోలీస్ శాఖ, స్టేజ్ డెకరేషన్ ను, సీటింగ్, పారిశుధ్యం, త్రాగునీరు ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్, విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ డిఈఓ చూడాలని, ప్రథమ చికిత్స కేంద్రం మరియు అత్యవసర వైద్య సేవల ఏర్పాట్లను డి ఎం అండ్ హెచ్ ఓ, ఏర్పాట్లు చేయాలన్నారు, ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాల పై స్టాల్స్ మరియు శకటాలను ఏర్పాటు చేయాలన్నారు. ఎవరికి కేటాయించిన పనులను వారు సక్రమంగా నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి బి శివన్నారాయణ రెడ్డి, ఆర్డీవో కె శ్రీనివాసులు రాజు, భీమవరం తహశీల్దారు వై రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ వారిచే రోడ్ షో

అత్తిలి – జనవరి 24( ప్రభాత వార్త ):రోడ్ భద్రతా మాసోత్సావాలలో భాగంగా తణుకు డిపో మేనేజర్ ఆధ్వర్యంలో తణుకు బస్ స్టాండ్ నుండి థాంక్యూ డ్రైవర్ గారూ థాంక్యూ, హ్యాపీ హ్యాపీ డ్రైవర్స్ డే ని నాదలతో ర్యాలీ ( రోడ్ షో ) నిర్వహించారు. ఈ కార్యక్రమం లో తణుకు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గారేపల్లి సంజీవ్ కుమార్ , టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ ఏ.అప్పారావు , యూనియన్ నాయకులు ములగాల వెంకటరత్నం, బయ్యే సుబ్బారావు, తగరంపూడి శ్రీనివాస్,నూతలపాటి శ్రీనివాస్,కోరాడ దుర్గ ప్రసాద్, సీనియర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ తన్నీరు పున్నయ్య,బొబ్బా వెంకట కృష్ణారావు,ఆఫీస్ సూపరింటెండెంట్ వెన్నా రమణ మూర్తి, సీనియర్ అసిస్టెంట్ కొత్తలంక శేఖర్, గారేజ్ ఇంచార్జి లు గూడూరి శ్రీనివాస్, చంద్రశేఖర్,ఆయిల్ డీసీ మహమ్మద్ ఆలీ, డీఎం ఈ షేక్ లాల్, సిస్టమ్ ఇంచార్జి సాయికుమార్,సూపర్ వైజర్స్, డ్రైవర్ లు, కండక్టర్ లు, మెకానిక్ లు పాల్గొన్నారు. రోడ్ షో లో ఆటో,ఇతర వాహనాల మొదటి సర్వీస్ నుండి ప్రతి డ్రైవర్ కు గులాబీ లు, చాకలెట్స్ ఇచ్చి డిపో మేనేజర్ సప్పా గిరిదర్ కుమార్ డ్రైవర్స్ డే అభినందనలు తెలియచేశారు. డ్రైవర్స్ డే సందర్భంగా పశ్చిమ గోదావరి జిల్లా ప్రజా రవాణా ధికారి ఏ.వీరయ్య చౌదరి , తణుకు డిపో సందర్శించి గారేజ్ నుండి బస్ స్టాండ్ ప్రాంగణం వరకు ర్యాలీ నిర్వహించి డ్రైవర్ లకు గులాబీలు,చాకలెట్స్ ఇచ్చి అభినందనలు తెలిపారు .

# వేడెక్కుతున్న ఎన్నికల రాజకీయం..!

### -ఏలూరు జిల్లాలో పార్టీల అగ్ర నేతల వరుస పర్యటనలకు ముహూర్తం ఖరారు
### -25న షర్మిల, 29న చంద్రబాబు, 30న జగన్ ఎన్నికల శంఖారావం సభలు








ప్రభాతవార్త ఏలూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నికల రాజకీయం వేడెక్కింది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ప్రధాన పార్టీలైన వైకాపా, టిడిపి, జనసేన పార్టీలు పోటా పోటీగా ఎన్నికల వ్యూహాలు అమలు చేస్తూ తమ సత్తా చాటుకుంటుంటే బిజెపి సైతం తనదైన శైలిలో రాష్ట్రంలో పురందరేశ్వరి ద్వారా ప్రచార కార్యక్రమాలకు పదును పెట్టింది. ఈ తరుణంలో కాంగ్రెస్ పార్టీ సైతం తామేమి తక్కువ కాదంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో నూతన మార్పులు తీసుకొచ్చేందుకు వైయస్.రాజశేఖర్ రెడ్డి తనయురాలు వైయస్.షర్మిలను ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా నియమించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో రసవత్తర పోరుకు సిద్ధమైంది. ఈ తరుణంలో రాష్ట్ర రాజకీయాల్లో కీలక భూమిక పోషించే ఏలూరు జిల్లా వ్యాప్తంగా ఎన్నికల వాతావరణం జోరు అందుకుంది. ఇందులో భాగంగానే రాజకీయ పార్టీల అగ్ర నేతల ముందస్తు ఏలూరు జిల్లా పర్యటనలు బట్టి చూస్తే 2024వ సంవత్సరం ఏప్రిల్ నెలలో జరిగే సార్వత్రిక ఎన్నికల రణరంగం తీవ్ర పోటీని తలపిస్తుందని చెప్పవచ్చు. ప్రధానంగా ఏలూరు జిల్లాలో ప్రధాన పార్టీల అగ్ర నేతలు తరచు పర్యటనలు చేస్తూ బహిరంగ సభలు, సదస్సులు నిర్వహిస్తుండటం రాజకీయ నేతల్లో తీవ్ర ఉత్కంఠకు దారితీసింది. ఇప్పటికే అధికార పార్టీ జిల్లాలో అసెంబ్లీ బరిలోకి దింపే ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించి ఆయా నియోజకవర్గాల్లో క్షేత్రస్థాయి పర్యటనలకు శంఖం పూరించి గత నాలుగున్నర సంవత్సరాలుగా వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించి 2024వ సంవత్సరంలో తిరిగి అధికారం చేపట్టే విధంగా కృషి చేస్తుంది. అదేవిధంగా ప్రతిపక్ష టీడీపీ, జనసేన పార్టీలు సైతం తమ అభ్యర్థులను అధికారికంగా ఇంకా పూర్తిగా ప్రకటించకపోయినప్పటికీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిలను నియమించి వారిని సైతం నిత్యం క్షేత్రస్థాయిలో పర్యటనలు చేస్తూ అధికార పార్టీ పాలనపై విమర్శలు గుప్పిస్తూ ప్రజలకు దగ్గర ఐయ్యేందుకు ప్రయత్నాలు చేస్తుంది. వీటితో పాటు బిజెపి పార్టీ సైతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో తమ పునాదులు వేసేందుకు అవగాహన సదస్సులు నిర్వహిస్తుంది. అయితే ఎన్నికల కమిషన్ ఏప్రిల్ నెలలో ఎన్నికలు జరుగుతాయని స్పష్టం చేయడంతో ఏలూరు జిల్లాలో పార్టీలు అగ్రనేతలు సభలు నిర్వహించడానికి తేదీలు ఖరారు చేశారు. ఇందులో భాగంగానే ఈ నెల 25వ తేదీన ఏలూరు నగరంలో నూతన పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తొలిసారి పార్టీ ముఖ్య నేతలతో ఎన్నికల సన్నాహక సదస్సు నిర్వహిస్తుండగా, 29వ తేదీన ఏలూరు జిల్లాలోని ఉంగుటూరు నియోజవర్గం పరిధిలో గల భీమడోలు గ్రామంలో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు బహిరంగ సభ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. అదేవిధంగా ఈ నెల 30వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి, వైకాపా పార్టీ అధినేత వైయస్. జగన్ మోహన్ రెడ్డి ఏలూరు జిల్లాలో సభ నిర్వహించడానికి వైసిపి నేతలు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. ఈ విధంగా ఏలూరు జిల్లాలో పార్టీల అగ్ర నేతలు వరుస పర్యటనలు చేయనుండటం ఎన్నికల సభలకు శంఖారావం పూరించినట్లు అవుతుంది. ఈ సభలు తరువాత ప్రజల నాడి తెలుసుకునేందుకు కొంతవరకు అవకాశం ఏర్పడుతుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. నెల రోజులు ముందు మాత్రమే ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వనున్న నేపథ్యంలో ఫిబ్రవరి నెలాఖరులోగా పార్టీల ముఖ్య నేతలు ప్రాథమిక స్థాయిలో ముఖ్య నాయకులను ఉత్సాహపరిచి ఆయా పార్టీలను క్షేత్ర స్థాయిలో బలోపేతం చేసేందుకు 25వ తేదీ నుండి జరిగే పార్టీల అగ్ర నేతల పర్యటనలు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పవచ్చు. ఇదిలా ఉంటే ఐదు రోజుల తేడాలో మూడు ప్రధాన పార్టీల ప్రజాకర్షణ కలిగిన అధినేతలు పర్యటించనుండటంతో ఆయా పార్టీల జిల్లా నేతలు ఏర్పాటల్లో తీవ్రంగా నిమగ్నం అవ్వగా మరోవైపు ఆయా సభల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీస్ శాఖ గట్టి భద్రతా చర్యలు చేపడుతుంది. ఇంత తక్కువ సమయంలోనే మూడు ప్రధాన పార్టీలు ఏలూరు జిల్లాలో సభలు నిర్వహిస్తుండటం అందర్నీ ఆశ్చర్యాన్ని గురిచేస్తుంది. దీనిని బట్టి రాబోయే సార్వత్రిక ఎన్నికలను ఆయా ప్రధాన పార్టీలు ఏ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారనేది అర్థం చేసుకోవచ్చు. అంతేకాకుండా అగ్ర నేతల వరుస పర్యటనలతో ఏలూరు జిల్లాకు ప్రాధాన్యత సంతరించుకుంది. ఇప్పటినుండి రాబోయే రెండు నెలల కాలం ఎన్నికలకు ముఖ్యపాత్ర పోషించనున్నాయి. ఇప్పటికే అధికార పార్టీ తమ వ్యూహాలకు పదును పెడుతుండగా ప్రతిపక్ష పార్టీ ప్రతి వ్యూహాలు రచిస్తుంది. ఏది ఏమైనప్పటికీ ఏలూరు జిల్లాలో అప్పుడే ఎన్నికల వాతావరణం జోరందుకుందని చెప్పవచ్చు.

## క్రీడా పోటీల నిర్వహించడం ద్వారా ప్రతిభావంతులుకు గుర్తింపు ప్రసాదరాజు



నరసాపురం. ప్రభాతవార్త : శరీర దారుణ్యం మానసిక వికాసానికి క్రీడలు దోహద పడతాయని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర పోటీలను నరసాపురం వైన్ కాలేజీ ప్రాంగణంలో బుధవారం ఘనంగా నిర్వహించేరు. నరసాపురం నియోజకవర్గంలో అర్బన్, మండలాల స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు పురుషులు మహిళలు ఐదేసి టీములు చొప్పున మొత్తం 30 టీములు నియోజకవర్గస్థాయిలో జరిగే క్రీడల్లో పాల్గొననున్నారు. నియోజకవర్గస్థాయిలో గెలుపొందిన వారిని ఎంపిక చేసి జిల్లా రాష్ట్ర స్థాయిలకు పంపించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమలో ఆర్డీవో అచ్యుత్ అంబరీష్ తో కలిసి రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతు చదువుకునే వారికి సరైన సౌకర్యాలు లేక క్రీడలు ఆడే అవకాశం కోల్పోతున్నారని అన్నారు. దీన్ని గమనించిన ప్రభుత్వం గ్రామస్థాయి నుండి పట్టణ స్థాయి వరకు క్రీడలను ప్రోత్సహించి ఆరోగ్యమంతమైన సమాజాన్ని స్థాపించాలని ఉద్దేశంతో స్కూళ్ల నుండి కాలేజీల వరకు ప్రభుత్వం యువతకు ఉచితంగా క్రీడా సామాగ్రిని అందించడం జరిగిందన్నారు. ఈ క్రీడలలో గెలుపొందిన వారికి నియోజకవర్గ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ప్రైజ్ మనీని ప్రభుత్వా అందజేయడం జరుగుతుంది అన్నారు. క్రీడలో పాల్గొనడం వలన శరీర దారుణ్యం మానసిక వికాసానికి దోహదపడతాయని ఆయన అన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ క్రీడలలో ప్రావీణ్యం గల వారిని గుర్తించి ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగస్వాములైన పి ఇ టి లు సచివాలయం సిబ్బంది వాలంటరీలు కు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీవో అచ్యుత అంబరీష్ మాట్లాడుతూ నియోజకవర్గం స్థాయిలో జరిగే క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మెంటన్, కబడ్డీ, కోకో ఆడుదాం ఆంధ్ర క్రీడలు లో పాల్గొనే క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తితో ఆడి విజయం సాధించాలన్నారు. జిల్లా రాష్ట్ర స్థాయికి వెళ్లి నరసాపురం పేరు నిలబెట్టాలన్నారు. గెలుపు ఓటమి భావన లేకుండా క్రీడా స్ఫూర్తిని గెలిపించాలని ఆర్డీవో అచ్యుత అంబరీష్ అన్నారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు క్రీడలను ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీ వెంకటరమణ, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ బాలికా దినోత్సవం




నరసాపురం ప్రభాతవార్త : జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా వనితా క్లబ్ ఆధ్వర్యం లో నర్సాపురం భాష్యం స్కూల్ లో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డా. రాజ్యలక్ష్మి శిరిగినీడి, రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, పశ్చిమ గోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు మరియు కాపు వనితా క్లబ్ రీజినల్ ఛైర్ పర్సన్ మాట్లాడుతూ ఈ రోజు సమాజంలో బాలికలు అత్యంత జాగురకత తో ఉండాలని, చెడు స్పర్శ కు దూరంగా ఉండాలని, చరవాణి లకు బానిసలు కాకుండా చూసుకోవాలని ఉద్బోధించారు. ప్రతి వ్యక్తికి మంచి నడవడిక, మంచి వ్యక్తిత్వం ఉన్న రోజునే ఉన్నత స్థానానికి వెళ్ళ గలరని , అదే విధంగా ప్రతి బాలికా ముందుకు వెళ్ళిన రోజున బాలికా దినోత్సవానికి ఒక అర్థం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఆంజనేయులు, వనితా క్లబ్ అధ్యక్షురాలు పుప్పాల ఉమా మహేశ్వరి, కార్యదర్శి బండి స్వర్ణలత, కోశాధికారి రంగినీడి భరణి, తోట భారతి, పుప్పాల ఉషా కమల, శశికళ, తోట అరుణ, జాన్సీ, వెంకట రమణ, సుంకర రాజకుమారి మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు .



## గన్ పౌడర్ పేలి కూలీ మృతి మరొకరి పరిస్థితి విషమం



ముదినేపల్లి జనవరి 24( ప్రభాతవార్త). గన్ పౌడర్ (తుపాకీ మందు) పేలి చేపల చెరువుల వద్ద పని చేసే కూలీలిద్దరు తీవ్రంగా గాయపడగా... వారిలో ఒకరు దుర్మరణం చెందారు పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మండలం లోని చినకామన పూడి గ్రామంలోని ఆళ్ల వీరాంజనేయులు చేపల చెరువుపై అస్సాంకు చెందిన బికాస్ బరొ, రిటూ బరొ కాపలాదరులుగా పని చేస్తున్నారు. చెరువులపై చేపలు తినేందుకు వచ్చే పిట్టలను వారు తుపాకీతో కాల్చి చంపుతుంటారు. ఈ క్రమంలో వారిద్దరూ తుపాకీలో వాడేందుకు గన్ పౌడర్ తయారు చేస్తుండగా. మంగళవారం హఠాత్తుగా పేలింది ఈ ప్రమాదంలో ఇద్దరి ముఖాలపై తీవ్ర గాయా లయ్యాయి. రిటూ బరో(25) ఎడమ చేయి లితునాతునకలు కావడం, తలపై బలమైన గాయాలు కావడంతో మృతి చెందాడు. బికాస్ బరొకు సైతం తలపై తీవ్ర గాయాలు కావడంతో లిఅతని పరిస్థితి కూడా విషమంగా ఉంది. గుడివాడ ప్రభుత్వాసుపత్రి వైద్యుల సిఫారసు మేరకు మెరుగైన వైద్యం కోసం అతడిని విజయవాడ తరలించారు. పోస్టుమార్టం నిమిత్తం రిటూబరో మృతదేహం గుడివాడ ప్రభుత్వ ఆసుపత్రి వుందని సమాచారం..ఈరోజు ఉదయం ముదినేపల్లి పోలీసులు ఈ విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## మార్టేరులో బాబు షూరిటి - భవిష్యత్ గ్యారెంటీ



పెనుమంట్ర–ప్రభాతవార్త : మండలంలోని మార్టేరు గ్రామంలో న్యూ కాలనీ ప్రజలకు బాబు షూరిటీ – భవిష్యత్ గ్యారెంటీ గురించి టిడిపి గ్రామ అధ్యక్షులు మరియు బూత్ కన్వీనర్ మజ్జి అచ్యుతర రావు, కారేపల్లి భాస్కరరావు, రోబ్బి భాస్కరరావు బుధవారం వివరించారు. టిడిపి మ్యానిఫెస్టో లో పొందుపరిచిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించి చెప్పి, వారి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అధికారంలో కి వచ్చిన తరువాత పొందే లబ్ధి గురించి వివరించారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవం ఏర్పాట్లు చేయండి
### కలెక్టర్ ప్రశాంతి

భీమవరం జనవరి 24 ప్రభాతవార్త :జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహణ, స్వీప్ యాక్టివిటిస్ కు సంబంధించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రేపు గురువారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించాలని, ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేయాలని అన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకునేందుకు ముమ్మరంగా స్వీప్ యాక్టివిటీస్ ను నిర్వహించేందుకు ప్రణాళిక బద్ధంగా కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకుని ముందుకు వెళ్లాలని, కళాశాలలు, వసతి గృహాలు, స్వయం సహాయక మహిళలకు రంగోలి నిర్వహణ, విద్యార్థులకు పోటీలను నిర్వహించాలన్నారు. ఎక్కువసార్లు ఓటు హక్కు వినియోగించుకున్న సీనియర్ సిటిజన్స్ ను, ఓటు హక్కు నమోదుకు ప్రోత్సహించిన స్వచ్ఛంద సంస్థలకు, కళాశాల, పాఠశాల గ్రూపు లీడర్లకు, ఎస్ హెచ్ జి సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, తదితరులకు సర్టిఫికెట్లను అందజేసే సన్మానించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి బి.శివన్నారాయణ రెడ్డి, ఆర్డీవో కె.శ్రీనివాసులు రాజు, జిల్లా కలెక్టరు కార్యాలయం ఏవో వైకెవి అప్పారావు, ఎలక్షన్ సూపర్డెంటు వై దుర్గా కిషోర్, డిటి ఎం.సన్యాసిరావు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటన విజయవంతానికి కృషి చేయాలి
### - ఎం.పీ మిథున్‌రెడ్డి




జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : ఏలూరులో ఈ నెల 30వ తేదిన సీఎం జగన్మోహన్‌రెడ్డి పర్యటించనున్నారని, ఈ పర్యటనను పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని ఎం.పీ మిథున్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయస్వామివారిని బుధవారం ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మా టాల్డఉతూ ఏలూరులో జరిగే సభ కార్యక్రమానికి సంబంధించి ఎమ్మెల్యేలను, పార్టీ శ్రేణులను కలుస్తూసభ విజయవంతానికి కార్యాచరణ చేస్తున్నట్టు తెలిపారు. అన్న జగన్‌పై కేసులు పెట్టిన పార్టీలో షర్మిల చేరడం బాధ కలిగిస్తుందన్నారు. తొలుత ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆయనవెంట ఏలూరు ఎం.పీ కోటగిరి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యేలు ఆళ్ల నాని, తెల్లం బాలరాజు, ఎమ్మెల్సీ కౌరు శ్రీనివాస్, వైసీపీ చింతలపూడి నియోజకవర్గ సమన్వయకర్త కంభం విజయరాజు, ఏలూరు పార్లమెంట్ పార్టీ సమన్వయకర్త కారుమూరి సునీల్ ప్రభృతులు ఉన్నారు.

## సిద్దాపురంలో జయహో బీసీ



నిడమర్రు : ప్రభాతవార్త నిడమర్రు మండలం సిద్దాపురం గ్రామం నందు జయహో బిసి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉంగుటూరు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు వంగపండు సత్యనారాయణ బీసీ సెల్ అధ్యక్షులు తాడి శ్రీనివాసరావు మండల క్లస్టర్ ఇంచార్జ్ ఆది రెడ్డి రామచంద్ర రావు సిద్దాపురం గ్రామ తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ నవుడు రాంబాబు పార్టీ ప్రెసిడెంట్ బాబు పార్టీ గౌరవ అధ్యక్షులు తానుకొండ సూరన్న నిడమ ర్రు మండల పార్టీ ప్రెసిడెంట్ ముత్యాల స్వామి రైతు సంఘం అధ్యక్షులు నాని పుప్పాల కరుణాకర్ సిద్దాపురం గణపతి చెందిన ఆదిరెడ్డి వెంకటరావు ఆదిరెడ్డి బాపూజీ తదితరులు పాల్గొన్నారు

## మహిళలకు ప్రాధాన్యతనిచ్చిన టీడీపీ

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : స్థానిక సంస్థల ద్వారా మహిళలకు రిజర్వేషన్, ఆస్తి హక్కు కల్పించి టీడీపీ అధిక ప్రాధాన్యతనిచ్చిందని పట్టణ టీడీపీ అధ్యక్షుడు రావూరి కృష్ణ అన్నారు. జంగారెడ్డిగూడెం పట్టణ పరిధి 15వార్డుల్లో బుధవారం పట్టణ పార్టీ అధ్యక్షుడు రావూరి కృష్ణ అధ్యక్షతన బాబు షూరిటీ –భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతీ ఇంటికి వెళ్ళి సూపర్‌సిక్స్ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ ప్రధాన కార్యదర్శి తూటికుంట రాము, రాజాని సత్యనారాయణ, గొల్లపూడి శ్రీదేవి, నాయుడు శ్రీనివాస్, గొల్లపూడి రమేష్, పీసపాటి అభిరామ్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన మద్ది దేవాలయం

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలం గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయ స్వామివారి ఆలయం మంగళవారం కావడంతో భక్తులతో కిటకిటలాడింది. ఆలయ అర్చకులు వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు. మధ్యాహ్నం వరకు దేవస్థానానికి వివిధ సేవల రూపేణా ఒక లక్షా 28వేల 194 రూపాయలు ఆదాయం సమకూరిందని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు. ఆలయం వద్ద భక్తులు హనుమాన్ చాలీసా పారాయణ చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ, కురగంటి రంగారావుల పర్యవేక్షణలో తగిన ఏర్పాట్లు చేశామని ఆలయ ఈవో కొండలరావు తెలిపారు.

## నేడు జంగారెడ్డిగూడెంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పురపాలక సంఘ పరిధిలోని నాల్గవ సచివాలయం డాక్టర్ బీఆర్.అంబేద్కర్ సచివాలయంలోని అర్బన్ హెల్త్ సెంటర్‌లో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ పి.భవానీప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా, చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు.

## విధుల్లో చేరిన అంగన్‌వాడీ సిబ్బంది



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం ఐసీడీఎస్ ఏరియా పరిధిలోని మూడు మండలాలైన జంగారెడ్డిగూడెం, ద్వారకాతిరుమల, కామవరపుకోటలకు చెందిన మొత్తం 363 మంది అంగన్‌వాడీ సిబ్బంది మంగళవారం విధుల్లో చేరారంని జంగారెడ్డిగూడెం ఐసీడీఎస్ పీవో బ్యూలా మంగళవారం విలేఖర్లకు తెలిపారు. మూడు మండలాల్లోని 172 మంది అంగన్‌వాడీ టీచర్లు, 170మంది హెల్పర్లు, 21మంది మినీ టీచర్లు చేరారని, వీరంతా డిసెంబరు 12 నుంచి జనవరి 22వ తేది వరకు నిరవధిక సమ్మెలో ఉన్నారన్నారు. మంగళవారం నుంచి యథావిధిగా అంగన్‌వాడీ సెంటర్లు నడుస్తున్నాయని ఆమె తెలిపారు.

## పదవ తరగతి విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి



వీరవాసరం, ప్రభాతవార్త ,జనవరి 24: పదవ తరగతి విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా విద్యాశాఖాధికారి ఆర్ వెంకట రమణ ఉపాధ్యాయులకు సూచించారు. మండలంలోని రాయకుదురు ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్ వెంకటరమణ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల సమావేశము ఏర్పాటు చేసి 10వ తరగతి విద్యార్థులందరు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు అనుసరించవలసిన ప్రణాళికలు, సి, డి, గ్రేడు విద్యార్థుల ఉత్తీర్ణత కొరకు ఉదయం సాయంత్రం నిర్వహించే ప్రత్యేక తరగతులలో శ్రద్ధగా చదివించాలని తగు సూచనలు చేసారు. పాఠశాల లోని వివిధ రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కానుకొలను శ్రీనివాసరావు హైస్కూలులో నిర్వహిస్తున్న పలు అంశాలను విద్యాశాఖాధికారికి వివరించారు. కార్యక్రమంలో వీరవాసరం మండలవిద్యా శాఖాధికారి -2 శ్రీమన్నారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో టాయలెట్స్ పై నివేదిక ఇవ్వండి
### కలెక్టర్ ప్రశాంతి



భీమవరం:జనవరి 24 ప్రభాతవార్త :మనబడి నాడు–నేడు పాఠశాలల్లో ఇంకా పూర్తిగానే టాయిలెట్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి నివేదిక అందజేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి సంబంధిత శాఖల ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ జిల్లా కలెక్టరు ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మనబడి – నేడు పనులపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. జిల్లాలో మండలాలు వారీగా నాడు – నేడు పనులు ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. అదనపు తరగతి గదులు నిర్మించిన పాఠశాలలో మరుగుదొడ్లు నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. పంచాయతీరాజ్, సర్వ శిక్ష అభియాన్, పబ్లిక్ హెల్త్ వారి పరిధిలో ఉన్న పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణాలను రానున్న 20 రోజుల్లో పూర్తి చేసి, సంబంధిత ఫోటోలతో సహా నివేదికలను సమర్పించాలని జిల్లా కలెక్టరు ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలుగా ప్రతిపాదించిన పాఠశాలను నాడు – నేడు పనులతో పూర్తిచేసి సిద్ధం చేయాలన్నారు. నాడు– నేడు పనులు పూర్తయిన పాఠశాలల్లో డబ్బులు మిగిలి ఉంటే వాటిని పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి ఉపయోగించాలని ఆమె సూచించారు. అందుబాటులో ఉన్న నిధులను సక్రమంగా వినియోగించి ప్రణాళికబద్ధంగా పనులను పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్.వెంకటరమణ, సమగ్ర శిక్ష పివో పి శ్యామ్ సుందర్, పంచాయతీరాజ్ ఇంజనీరింగు అధికారి శ్రీనివాసరావు, జిల్లా ఆర్డబ్ల్యూయస్

## క్రైస్తవ సంఘాల సేవా పురస్కారాలు




అత్తిలి – జనవరి24 ( ప్రభాత వార్త): ఆంధ్రప్రదేశ్ లో మహిళల గౌరవాన్ని పెంచిన ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి చరిత్రలో నిలుస్తారని రాష్ట్ర పౌరసరఫరాల, వినియోగదారులు శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకు పద్మశ్రీ ఫంక్షన్ హాలులో క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సేవాపురస్కారాలు, సేవకుల సదస్సు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ ఇంట్లో మంచి జరిగిందంటేనే తనకు ఓటు వేయండి అని చెప్పే దమ్మున్న ఒకేఒక్క నాయకుడు సీఎం జగన్మోహన్ రెడ్డి అన్నారు. క్రైస్తవులపై ఉన్న అభిమానంతోనే తణుకు నియోజకవర్గంలోని మునిసిపాలిటీతో పాటు అన్ని మండలాల్లోను క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్సు కేటాయించామని చెప్పారు. క్రైస్తవులంతా దేవుడి చిత్తంతో మెలిగి ఇరుగుపొరుగు మనసులను గెలవాలని, దేవుడి చిత్తాన్ని జగన్ పాటిస్తున్నాడు కాబట్టే ప్రజలంతా జగన్ వైపే ఉన్నారని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి సోదరి, అంతర్జాతీయ వర్తమానికులు డాక్టర్ వైఎస్ విమలరెడ్డి అన్నారు. దైవసేవకులుగా ఉండడం ఎంతో అదృష్టమని వారంతా ధన్యులని స్పష్టం చేశారు. పొరుగువారిని ప్రేమించమనే మంచి వచనం దేవుడి వాక్యమని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎప్పుడూ నాకు దేవుడు ఉన్నాడంటూ శత్రువులను సైతం ప్రేమించే గుణం ఆయనకు మాత్రమే ఉందని రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ బొల్లవరపు జాన్ వెస్లీ అన్నారు. ఈ సందర్భంగా మంత్రి కారుమూరి చేతులమీదుగా డాక్టర్ వైఎస్ విమలరెడ్డితోపాటు తణుకు నియోజకవర్గంలోని ఫాస్టర్లందరినీ ఘనంగా సత్కరించారు. టీసీవై కన్వీనర్ మురాల సుధాకర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ క్రిస్టియన్ మైనారిటీ సెల్ చైర్మన్ మేడిది జాన్సన్, క్రిస్టియన్ అఫైర్స్, ఆంధ్రప్రదేశ్ మైనారిటీ వెల్ఫేర్ డిపార్టుమెంట్ సలహాదారు మద్దు బాలస్వామి, వైఎస్సార్సీపీ జిల్లా క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షులు గెద్దం జ్యోతి ఆనంద్, ఎస్సీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఒ.మనోజ్ బాబ్, వైఎస్సార్సీపీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, క్రైస్తవ సంఘాల నాయకులు నియోజకవరం నుంచి వచ్చిన పాస్టరు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి వ్యాసరచన లో ద్వితీయ స్తానం పొందిన నాగ దీపిక



అత్తిలి – జనవరి 24( ప్రభాత వార్త): మంచిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న పడాల నాగ దీపిక జిల్లా స్థాయి లో భీమవరంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలో ద్వితీయ బహుమతి పొందినట్లు ప్రధానోపాధ్యాయుడు నేలపాటి వెంకటరమణ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ చేతులు మీదుగా అవార్డును స్వీకరిస్తుందని తెలిపారు. విద్యార్థి నాగ దీపికను సర్పంచ్ రామయ్య , ఎంపిటిసి శిరీష అభినందించారు
.

## గ్యాస్ సిలిండర్లు సురక్షితముగా ఉపయోగించుకోవాలి



ఆగిరిపల్లి జనవరి 24 ప్రభాతవార్త : ప్రధానమంత్రి ఉజ్వల ఉచిత గ్యాస్ పథకంలో లబ్ధిదారులకు గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేయటమే కాకుండా వినియోగదారులకు గ్యాస్ సిలిండర్లు సురక్షితమైన పద్ధతిలో వినియోగించడం పొదుపు చేయడంపై ఇండియన్ గ్యాస్ కంపెనీ అధినేత వెంకట శ్రీనివాసరావు తన సిబ్బందితో బుధవారం ఆగిరిపల్లి మండలం చిన్నగిరిపల్లి పోతవరపాడు అమ్మవారి గూడెం పిన్నమ రెడ్డిపల్లి పంచాయతీలలో వికసితభారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలోఅవగాహన కల్పించడం జరిగింది. నూజివీడు ఫైర్ స్టేషన్ వారు మార్చి బిల్లుఏర్పాటు చేసి ప్రమాదం జరిగినప్పుడు మంటలను ఎలా అదుపు చేయాలో వినియోగదారులకు ప్రదర్శన ద్వారా చూపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎల్పీజీ అసిస్టెంట్ మేనేజర్ విజయ్ కుమార్, పాలు శాఖల అధికారులు, మండల బిజెపి అధ్యక్షులు కొవ్వలి బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క అవకాశం ఇవ్వండి
### పేదరిక నిర్మూలన, గ్రామీణ అభివృద్ధిని చేసి చూపిస్తామ్..



నిడమర్రు ప్రభాతవార్త : నిడమర్రు మండలం బావ యి పాలెం గ్రామంలో జనసేన ప్రచారం జరిగింది. ఒక్క అవకాశం ఇవ్వండి పేదరికాన్ని నిర్మూలించటం, గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించటమే ధ్యేయంగా పని చేస్తామని ఉంగుటూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పత్సమట్ల ధర్మరాజు పేర్కొన్నారు. బుధవారం నిడమర్రు మండలం బావాయిపాలెం గ్రామంలో జనంలోకి జనసేన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక జనసేన నాయకులతో కలిసి ధర్మరాజు గ్రామంలో పర్యటించారు . ప్రతి ఇంటికి వెళ్లి జనసేన పార్టీ సిద్ధాంతలను, పవన్ కళ్యాణ్ ఆశయాలను, జగన్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. స్థానికంగా వారు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సంధర్భంగా ధర్మరాజు మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారిన నేటికీ ఉండటానికి సొంత ఇళ్ళు,త్రాగటానికి సరిగ్గ మంచినీరు కూడా లేక ఇబ్బంది పడుతున్నారని, ఉపాధి అవకాశాల్లేక వలసలు వెళ్లాల్సివస్తుంది అని మండిపడ్డారు. లినిత్యావసర సరకులు ధరలు పెంచి ప్రజలపై అధిక భారాన్ని మోపారని అన్నారు . జనసేన –తెలుగుదేశం పార్టీల ఉమ్మడి ప్రభుత్వం రాగానే పేదరిక నిర్మూలన, గ్రామీణ అభివృద్ధి పై దృష్టి సారిస్తామని తెలిపారు. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం సంక్షేమల పేరుతో ప్రజల జీవన ప్రమాణాన్ని పెంచుతున్నామని అబద్దాలు చెప్తూ, రాష్ట్రాన్ని అప్పుల ఉబిలోకి నెట్టేసేరాని ఆవేదన వ్యక్తం చేశారు. లిరాష్ట్రంలో అభివృద్ధి కనుచూపుమేర కూడా కనిపించటం లేదని అన్నారు ఉద్యోగుల పట్ల వ్యవస్థల పట్ల జగన్ మొండి వైఖరితో ప్రవర్తించటం వారిని ఇబ్బందలకు గురిచెయ్యటం బాధాకరమని తెలిపారు. రాష్ట్రంలో నియంత పాలన సాగుతుందని సొంత చెల్లి కూడా ఈ రోజు జగన్ రెడ్డిని నమ్మే పరిస్థితి లేదని వాపోయారు. ఇంకా ఎవరైనా కూడా జగన్ రెడ్డిని ఎలా నమ్మాలి ఎందుకు నమ్మాలి..? అని ప్రశ్నించారు గ్రామంలో మహిళలు హరతులతో, యువత పూలతో ధర్మరాజు గారికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నిడమర్రు మండలం జనసేన పార్టీ అధ్యక్షులు నిమ్మల దొరబాబు,గ్రామ అధ్యక్షులు బొబ్బిలి నాగ సాయి వినాయక,ముత్యాల కాశీ,బండారు శివ,గిద్ద అభినవ్, అలుమోలు శ్రీ హరి, గిద్ద వర ప్రసాద్, పాలింకి స్వామి,మెర్ల సత్తి పండు,నాగిశెట్టి జాన్ రాజు,జావ్వాది బాలాజీ,వాకమూడి ఇంద్ర, గౌతు వెంకన్న,గోలిసాయి పుండారికాక్షుడు,తోట శ్రీను,మీసాల హరి బాబు,దేవిరెడ్డి సుబ్బయ్య,తానేటి జోగేశ్వరావు,తోట పవన్,మద్దాల ఉమ, వెజ్జు బాబు నాయుడు,పప్పోప్పుల శ్రీను, చిన్నం ఆనంద్, కొండా దుర్గరావు, మద్దాల మహంకాళి,టీడీపీ నాయకులు ముత్యాల పెదబాబు మరియు నియోజకవర్గ జనసేన, టీడీపీ నాయకులు, వీర మహిళలు,గ్రామ జనసైనికులు, తదితరులు పాల్గొన్నారు..!

## మహిళలను మోసగిస్తున్న సీఎం జగన్



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : తల్లికి తిండి పెట్టనోడు పినతల్లికి పట్టు చీర కొంటాడంటే తన తల్లికి చెల్లికి న్యాయం చేయనోడు రాష్ట్రంలో మహిళలను ఉద్ధరిస్తాడా ? ఆసరా కాదు అక్కచెల్లెమ్మలకు టోకరా అని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్‌చంద్రశేషు ఎద్దేవా చేశారు. మండలంలోని గుర్వాయిగూడెంలోని మండల టీడీపీ కార్యాలయంలో బుధవారం చింతలపూడి నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ చెరుకూరి శ్రీదర్ ఆధ్వర్యంలో విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యామ్‌చంద్రశేషు మాట్లాడుతూ సీఎం జగన్ పాలనను తీవ్రంగా విమర్శించారు. మహిళలను ఆయన ఏ విధంగా మోగిస్తున్నారో వివరించారు. టీడీపీ రాష్ట్ర మహిళా కార్యనిర్వహక కార్యదర్శి పగడం సౌభాగ్యవతి, మండల టీడీపీ అధ్యక్షుడు సాయిల సత్యనారాయణ, నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ చెరుకూరి శ్రీదర్ ప్రసంగించారు. రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి చిట్టిబోయిన రామలింగేశ్వరరావు, నాయకులు కొండపల్లి రవి, బూసా సత్యనారాయణరెడ్డి, జి.శ్రీనివాస్, ప్రసాద, చంద్రరావు, ఉమాప్రసాద్, వెంకన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి
### - సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్ర

చాట్రాయి, జనవరి 24, ప్రభాతవార్త : పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్ర చెప్పారు. చాట్రాయి మండలంలోని చనుబండ, కృష్ణారావు పాలెం, నరసింహారావు పాలెం తదితర గ్రామాల్లో పోలింగ్ స్టేషన్ లను ఆయన బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో పోలీస్ స్టేషన్ లో భద్రత పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదికలు పంపుతున్నట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఏలూరు జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు సబ్ కలెక్టర్ ను కలిసి చనుబండ లో నెలకొని ఉన్న పోలింగ్ స్టేషన్లలో ఇబ్బందులను ఆయన వివరించారు. ఓటరు జాబితాలో కూడా తప్పులు ఉన్నాయని ఇప్పటికే ఫిర్యాదులు చేశామని పరిశీలించాలని కోరారు. ఓటర్ జాబితా పై ప్రత్యేక పరిశీలన జరుగుతోందని మీ దృష్టికి ఏమైనా తప్పులు వస్తే తెలియజేయాలని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో చాట్రాయి తాసిల్దార్ రంగారావు, బిఎల్ఓ లు తదితరులు పాల్గొన్నారు.

## మామిడికాయ మంచు సోకుతోంది
### - ఉద్యానవన శాఖ అధికారిని హేమ



చాట్రాయి, జనవరి 24, ప్రభాతవార్త : ప్రస్తుతం మామిడి పూత దశలో ఉందని కొన్ని తోటలలో తేనెమంచు ఎక్కువగా కనబడుతోందని రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని నూజివీడు ఉద్యానవన శాఖ అధికారిణి కె. హేమ చెప్పారు. చాట్రాయి మండలంలోని ఆరుగొలనుపేట, కొత్తగూడెం గ్రామాల్లోని మామిడి తోటలను ఆమె బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో మామిడి పూత మూడు దఫాలుగా ఉన్నాయని తెల్ల పూత, మొగ్గ దశ, పచ్చ పూత ఉన్నాయని చెప్పారు. ఓటు పూర్తిగా వచ్చిన తోటల్లో తేనెమంచు ఎక్కువగా కనపడితే రైతులు ఇమిడా క్లోఫిడ్ 0.5ఎం. ఎల్ ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని చెప్పారు. పూత మూడు దశల్లో ఉంటే సాఫ్ రెండు గ్రాములు ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలని చెప్పారు. రైతులకు ఎటువంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని ఆమె కోరారు.

## వేల్పూరు గ్రామపంచాయతీ కార్యదర్శి పై సర్పంచి పిర్యాదు



అత్తిలి – జనవరి 24( ప్రభాత వార్త): వేల్పూరు గ్రామపంచాయతీ కార్యదర్శి ఆర్థిక అవకతవకలకు పాల్పడినట్లు గ్రామ సర్పంచ్ విశ్వనాథం కృష్ణవేణి ఆరోపించారు. ఆమె మాట్లాడుతూ వేల్పూరు గ్రామ పంచాయితీ కార్యదర్శి గా గంగాధర రావుహా విధులు నిర్వహించుచున్నార ని,జనవరి నెల 2024హా లోహా వేల్పూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి గంగాధరరావు గ్రామ పంచాయితీ 15వ ఆర్థిక సంఘం నిధులు సర్పంచ్ ప్రమేయం లేకుండా సుమారుగా రూ 17,90,000 ను పంచాయితీ కార్యదర్శి పర్సనల్ అకౌంట్ నకు మళ్ళించుకున్నహాహా విషయం తెలిసి సర్పంచ్, వార్డుసభ్యులు పంచాయతీ కార్యదర్శి ని వివరణ అడుగగా పొంతన లేని సమాధానం చెప్పారన్నారు. . చివరకు ఆ సొమ్ము ప్రస్తుతం పంచాయితీ కార్యదర్శి పర్సనల్ అకౌంట్ లో ఉన్నదని కార్యదర్శి ఒప్పుకొన్నారని దీని మీద తక్షణమే పై అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని సర్పంచి . విశ్వనాధం కృష్ణవేణి కోరారు. అనంతరం వేల్పూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి వల్లూరు మోహన్ మాట్లాడుతూ వేల్పూరు గ్రామంలో అబద్ధాలు అసత్యాలతో వైసిపి పార్టీ కరపత్రం విడుదల చేసిందనిచెప్పారు. వేల్పూరు గ్రామంలో ఎన్టీఆర్ పార్కు నందు ఈనెలలో సి హెచ్ సి హాస్పిటల్ శంకుస్థాపన మంత్రి చేయడం జరిగింద న్నారు. ఆ నిర్మాణం ఊరి మధ్యలో ఉన్న పార్కులో కాకుండా ఇప్పుడు ఉన్న పీహెచ్సీ సెంటర్లో గానీ వేల్పూరు గ్రామపంచాయతీ సంబంధించిన రిజర్వ్ స్థలాలలో గాని నిర్మాణం చేస్తే అందరికీ ఉపయోగకరంగా ఉంటుందనే సదుద్దేశంతో హైకోర్టులో వేల్పూరు గ్రామ వార్డు మెంబర్లు పిటిషన్ వేశారన్నారు. . హైకోర్టు స్టే కూడా ఇవ్వడం జరిగిందని ఈ విషయాన్ని వైసిపి పార్టీ వారు దుష్ప్రచారం చేస్తున్నార ని తెలిపారు. 2019వ సంవత్సరంలో ఆరిమిల్లి రాధాకృష్ణ శాసనసభ్యునిగా ఉన్న కాలంలో వేల్పూరుకు సి.హెచ్.సి సెంటర్ అనగా 30 పడకల ఆసుపత్రిని మంజూరు చేశారని, కాల్వ అవతల పి.హెచ్. సి సెంటర్ నందు శంకుస్థాపన చేశారనితెలిపారు. . నిర్మాణం కూడా చేపట్టడం జరిగింద ని,వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత మంత్రి ఆదేశానుసారం ఆసుపత్రి నిర్మాణం ఆపివేయడం జరిగినద ని,.నాలుగున్నర సంవత్సరములు గడిచిన తర్వాత ఇప్పుడు ఎన్నికలు వస్తున్న కారణంగా రాజకీయ దురుద్దేశం తో ఊరి నడిబొడ్డున ఉన్న పార్కులో మంత్రి శంకుస్థాపన చేశారనితెలిపారు. .ఈ నిర్మాణం వల్ల సెంటర్లో ఉన్నటువంటి ట్రాఫిక్ స్కూల్ బస్సులు, లోడు లారీలు, ఆటోలు, ఊరేగింపులు సంబరాలు,జాతరలు వల్ల , ఆసుపత్రిలో ఉన్నటువంటి రోగులకు చాలా ఇబ్బందిగా, అసౌకర్యం గా ఉంటుందన్నారు. ప్రతిరోజు ఉదయం 5 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు పార్కు నందు గల ఆట స్థలములో గాని వాకింగ్ ట్రాక్ ను ప్రజలందరూ ఉపయోగిస్తున్నారని. ఆసుపత్రి నిర్మాణం పార్కులో కాకుండా ఏదైనా ప్రదేశంలో నిర్మిస్తే అందరికీ ఉపయోగకరంగా ఉంటుంద ని గ్రామ ప్రజలందరూ కోరుచున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గుణ్ణం రాజారావు, వార్డ్ మెంబర్లు రెడ్డి శివరామకృష్ణ, గడిగట్ల జయ చందు, గుణ్ణం శ్రీదేవి ,సుంకర వెంకటరావు,గుణ్ణం శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



## సీఎంను కలిసిన పొన్నాల అనితమ్మ

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో ఏలూరు ఎం.పీ కోటగిరి శ్రీధర్ సోదరి, ఈస్ట్ యడవల్లి సర్పంచ్ పొన్నాల అనితమ్మ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎంకు పుష్పగుచ్ఛం అందజేశారు.

## ట్రెజరీలో నిరూపయోగ చెక్కులు దహనం



భీమవరం జనవరి 24 ప్రభాతవార్త : ప్రభుత్వ ఆదేశాలమేరకు జిల్లా పరిధిలోనిఖజానాకార్యాలయములకు సంబంధించి నిరుపయోగంగా ఉన్న చెక్కు బుక్కులను దహనము చేయడము జరిగిందని జిల్లా ఖజానా అధికారి అదారి గణేష్ తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ ఆవరణలో రెవిన్యూ, పోలీసు, ఫైర్, ఖజానా అధికారుల సమక్షములో ఖజానా కార్యాలయంలో నిరుపయోగంగా వున్న చెక్ బుక్ లను దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా డిటిఓ మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు చాల కాలముగా నిరుపయోగముగా వున్న వివిధ రకాల చెక్కు బుక్కులు దహనము చేయమని ఆదేశములు జారీచేసినట్లు తెలిపారు. ఈ ప్రక్రియను పూర్తి చేయుటకు జిల్లా జాయింటు కలెక్టరు వారి ఆధ్వర్యములో పదిమంది జిల్లా స్థాయి అధికారులతో ఒక కమిటిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కమిటి సూచనల మేరకు బుధవారం జిల్లాలో ఏడు ఉప ఖజానా కార్యాలయుయాలల్లో నిరుపయోగంగా ఉన్న 2,044 చెక్కు బుక్కులలోని 60,800 చెక్కులతో సహా దహనము చేయడము జరిగిందని జిల్లా ఖజానా అధికారి అదారి గణేష్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపకదళ అధికారి బి.శ్రీనివాస రావు, జిల్లా విద్యాశాఖ సహాయ సంచాలకులు కె.సంధ్య, దేవాదాయ,ధర్మాదాయ శాఖ అధికారి ఇ.వి సుబ్బారావు, ఏటీవోలు అబ్దుల్ హాకీమ్, బి.లీల, యస్టివో ఏ.రవి వర్మ, జిల్లా ఉప ఖజానా అధికార్లు, రెవిన్యూ, పోలీసు, జిల్లా ఖజానా శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఆర్ కే ఆర్ లో ముగిసిన జేఎన్టీయూకే చెస్ శిక్షణ శిబిరం




భీమవరం జనవరి 24 ప్రభాతవార్త భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 20వ తేదీ నుండి జరుగుతున్న జేఎన్టీయూకే మెన్ చెస్ సౌత్ జోన్ టీం శిక్షణ కార్యక్రమాలు బుధవారంతో ముగిశాయి. ఈ నెల 26 నుండి 29వ తేదీ వరకు తిరుచునాపల్లి లోని భారతీ దాసన్ యూనివర్సిటీలో జరిగే పోటీలకు ఈరోజు బయలుదేరి వెళుతున్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె వి మురళీకృష్ణంరాజు ప్రత్యేకంగా అభినందిస్తూ శిక్షణ అందించిన ఎస్ ఆర్ కె ఆర్ కు, జెఎన్టియు కె యూనివర్సిటీకి సౌత్ జోన్ పోటీలలో విజయం సాధించి మంచి పేరు తీసుకురావాలని కోరారు. జేఎన్టీయూకే తరపున సౌత్ జోన్ కు ఎంపికైన క్రీడాకారుల వివరాలను కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పి సత్యనారాయణ రాజు వివరాలు అందిస్తూ విజయవాడ ఎన్నారై ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన బి జె ఎస్ కే రణధీర్, సూరంపూడి ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన నాగ దిలీప్, ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఎస్ ఎల్ డి విజయ్, పి ఎస్ ఆర్ కార్తీక్, ఏలూరు రామచంద్ర ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన సిహెచ్ ఆదిత్య కృష్ణ సాయి, అమలాపురం శ్రీనివాస ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన కే గౌతమ్ ధర్మ ఉన్నారని పేర్కొన్నారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్స్ డాక్టర్ సిహెచ్ హరి మోహన్, జి సారిక, అవినాష్ తదితరులు ఉన్నారు.

## వైసీపీకి అఖండ ప్రజా మద్దతుతో మళ్లీ అధికారంలోకి వస్తాం : ఆళ్ల నాని

### -30న ఏలూరులో సీఎం జగన్ అధ్యక్షతన ఉభయగోదావరి, కృష్ణా జిల్లాల ఎన్నికల సన్నాహక సమావేశం



ప్రభాతవార్త–ఏలూరు : అఖండ ప్రజా మద్దతుతో ఎన్నికైన వైసీపీ ప్రభుత్వంలో ప్రజా సంక్షేమమే పరమావధిగా సంక్షేమం,అభివృద్ధి రెండు కళ్ళుగా పరిపాలన అందిస్తున్నామని ఆళ్ళ నాని పేర్కొన్నారు. బుధవారం ఏలూరు జిల్లా పార్టీ కార్యాలయంలో ఆళ్ళ నాని అధ్యక్షతన నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశానికి పార్టీ పరిశీలకులు ఎంపీ మిథున్ రెడ్డి, ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్, వైసిపి ఏలూరు పార్లమెంటరీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్, ఎమ్మెల్యేలు కొఠారు అబ్బయ్య చౌదరి, పుప్పాల వాసు బాబు, మేకా వెంకట ప్రతాప్ అప్పారావు, దూలం నాగేశ్వరావు, తెల్లం బాలరాజు, చింతలపూడి ఇన్చార్జి కంభం విజయరాజు, ఎమ్మెల్సీలు జయ మంగళ వెంకటరమణ, కవురు శ్రీనివాస్, జిల్లా పరిషత్ చైర్మన్ ఘంటా పద్మశ్రీ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆళ్ళ నాని మాట్లాడుతూ వైసీపీ అధికారం చేపట్టే నాటికి రాష్ట్రం తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో ఉందని, ముఖ్యమంత్రి జగన్ ఒక వైపు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గాడిన పెడుతూ మరోవైపు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించారని అన్నారు. కరోనా మహమ్మారి విలయ తాండవం చేస్తున్న విపత్కర పరిస్థితుల్లో రాష్ట్ర ప్రజలకు అన్ని విధాలుగా అండగా నిలిచామని, ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల వలనే దేశంలోనే అతి తక్కువ కరోనా మరణాలు నమోదైన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందన్నారు. రానున్న ఎన్నికల్లో మరోమారు వైయస్ జగన్ ను ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలని ప్రజలు కృత నిశ్చయంతో ఉన్నారని, వైసీపీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ప్రజలు విశ్వసిస్తున్నారని అన్నారు. గత తెదేపా హయాంలో ప్రజలు అనేక విధాలుగా దోపిడీకి గురవుతూ భయ భ్రాంతులతో జీవించారని నేడు వైసిపి పాలనలో ప్రజలు సుభిక్షంగా జీవించగలుగుతున్నారని అన్నారు. ఎన్నికల వస్తున్న తరుణంలో అధికారం కోసం అరాచక శక్తులన్నీ ఏకమై మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మభ్య పెట్టేందుకు యత్నిస్తున్నాయని, ప్రజలు వాస్తవాలను గుర్తించాలని కోరారు. సీఎం జగన్ వ్యక్తిగత ప్రతిష్టను దిగజార్చేలా ప్రతిపక్షాలు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నాయని, అధికారం కోసం తెదేపా జనసేనలు ఎంతకైనా దిగజారుతాయని ఆరోపించారు. పవన్ కు ప్రజలపై ప్రేమ లేదన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా ప్రజలు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు జగన్ వెన్నంటే ఉన్నారని, రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశం శ్రమిస్తున్న జగన్ కి రాష్ట్ర ప్రజలు అండగా ఉంటారని అన్నారు. ఈ నెల 27న భీమిలిలో ఉత్తరాంధ్ర జిల్లాల ఎన్నికల సన్నాహక సమావేశంలో జగన్ గారు పాల్గొంటారని అన్నారు. ఈ నెల 30న సీఎం జగన్ అధ్యక్షతన ఏలూరులో ఉభయగోదావరి, కృష్ణా జిల్లాల ఎన్నికల సన్నాహక సమావేశాన్ని నిర్వహించనున్నామని, వైసిపి శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## ఘనంగా జాతీయ బాలిక దినోత్సవం



గణపవరం ప్రభాతవార్త జనవరి 24: గణపవరం శ్రీ చింతలపాటి వరప్రసాద మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం కళాశాల మహిళ సాధికారిత, ఎన్ ఎస్ ఎస్ విభాగాల ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవం ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాకలపాటి నిర్మల్ కుమారి అన్నారు. ఈ కార్యక్రమానికి ఆమె అధ్యక్షత వహించి మాట్లాడుతూ సమాజంలో బాలికల పట్ల ఆదరణ భావం కలిగి ఉండాలని బాలికల యొక్క విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో అందరూ సహకరించాలని ఆమె కోరారు. కళాశాల విద్యార్థులు వారి అభిప్రాయాలు ఈ సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపక ఇతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల పాఠశాలలను పరిశీలించిన డీఈవో



వీరవాసరం, ప్రభాతవార్త, జనవరి 24: మండలంలోని తోలేరు శివారు పడమటి పాలెం, నడపనవారి పాలెంలలో నూతనంగా నిర్మిస్తున్న పాఠశాల భవనాలను జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్ వెంకటరమణ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా డిఇఓ వెంకటరమణ మాట్లాడుతూ మండలంలోని పాఠశాలల్లోని పోలింగ్ కేంద్రాలను మంగళవారం కలెక్టర్ తనిఖీ చేశారని ఈ పరిశీలనలో నడపన వారి పాలెం, పడమటిపాలెం పాఠశాలల నిర్మాణం అసంపూర్ణంగా నిలిచిపోవడంతో వాటిని మరలా పరిశీలించాలని తమను ఆదేశించారన్నారు. పాఠశాలలకు మంజూరైన నిధులు, నిర్మాణానికి విడుదలైన నిధులు తదితర వివరాలను సంబంధిత అధికారులను అడిగి ఆయన తెలుసుకున్నారు. పాఠశాలల నిర్మాణం త్వరితగతిన పూర్తయ్యే విధంగా నిధులు విడుదల చేసేందుకు పై అధికారులతో మాట్లాడతామని ఆయన తెలిపారు. గ్రామంలోని ఓటర్ల సంఖ్య, సమీప పోలింగ్ కేంద్రానికి గల దూరం తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎంపీపీ వీరవల్లి దుర్గా భవాని, గ్రామ సర్పంచ్ వేంద్ర లీలా కృష్ణ, పి ఒ శ్యాంసుందర్, ఎంఈఓ లు రాజేష్, శ్రీమన్నారాయణ, పంచాయితీ రాజ్ డి ఈ స్వామి నాయుడు, పాఠశాల ఉపాధ్యాయులు శనివారపు శ్రీరామచంద్రమూర్తి , ఎం దుర్గారావు నక్కా సతీష్ బాబు , సిఆర్పీలు అందే చంద్రశేఖర్, కడలి ఏడుకొండలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కామవరపుకోటలో సీఎం పర్యటన సన్నాహక సమావేశం



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : కామవరపుకోట ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో గురువారం సాయంత్రం 6 గంటలకు సీఎం పర్యటనపై సన్నాహక సమావేశం నిర్వహించనున్నట్టు వైసీపీ కామవరపుకోట మండల కమిటి ఒక ప్రకటనలో తెలిపింది. చింతలపూడి నియోజకవర్గ సమన్వయకర్త కంభం విజయరాజు, ఏలూరు పార్లమెంట్ సమన్వయకర్త కారుమూరి సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఏలూరు ఎం.పీ కోటగిరి శ్రీధర్ పాల్గొంటరన్నారు. జంగారెడ్డిగూడెం, కామవరపుకోట మండలాల వైసీపీ కుటుంబ సభ్యులంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# ప్రజల్లో స్పందన పట్ల సంతృప్తి మరింత పెరగాలి

## జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్



జీలుగుమిల్లి, జనవరి–24, ప్రభాతవార్త: ప్రజల్లో జగనన్నకు చెబుదాం (స్పందన) పట్ల మరింత సంతృప్తి పెరిగేలా అధికారులు ప్రజా సమస్యల పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ అన్నారు. మండల కేంద్రం జీలుగుమిల్లిలో బుధవారం జరిగిన జగనన్నకు చెబుదాం (స్పందన కార్యక్రమం) విజయవంతం అయింది. జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, జాయింట్ కలెక్టర్ లావణ్య వేణి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సమస్యలు మండల స్థాయిలో జగనన్నకి చెబుదాం కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది అన్నారు. అర్జీలను అధికారులు సకాలంలో పరిష్కరించి అర్జీదారులకు న్యాయం చేయాలని సూచించారు. ప్రధానంగా మండలంలోని భూ సంబంధమైన ఆర్ అండ్ ఆర్ అర్జీలు దరఖాస్తుదారుల నుండి స్వీకరించి సమస్యలు పరిష్కారానికి సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా మండలంలోని వంకావారిగూడెంలో ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ భూ సేకరణ సంబంధించి గిరిజనులు కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ నిర్మాణం గిరిజన చట్టాలకు వ్యతిరేకం అని, తమ ప్రాంతంలో ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ నెలకొల్పోవద్దని, గిరిజనుల యొక్క సంస్కృతి సంప్రదాయాలను కాపాడాలని కోరుతూ కలెక్టర్ కు వంకావారిగూడెం పంచాయతీ గిరిజనులు వినతిపత్రం అందజేశారు. ఇందుకు కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ స్పందిస్తూ గ్రామసభ తీర్మానం మేరకే ప్రభుత్వం నిర్ణయం ఉంటుందని తెలిపారు. అదేవిధంగా జీలుగుమిల్లి నుండి కొవ్వూరు వరకు 365 బిబి రహదారి నిర్మాణం వల్ల జీలుగుమిల్లి కూడాలిలో రింగ్ రోడ్డు నిర్మాణం వల్ల పరిసర ప్రాంతంలో ఉన్న వ్యాపార సముదాయాలు తొలగించడం వల్ల ఉపాధి కోల్పోతామని, కనుక రింగురోడ్డు నిర్మాణం వద్దు అని వ్యాపారస్తులు వినతిపత్రం అందజేశారు. ఈ విషయంపై రోడ్డు నిర్మాణం పై భూ సేకరణ విషయంలో అలైన్మెంట్ మార్చడం సాధ్యం కాదని అన్నారు. రింగ్ రోడ్డుపై వచ్చిన వినతిపత్రం గురించి నేషనల్ హైవే అధికారులకు పంపిస్తామని తెలిపారు. కలెక్టర్ వ్యాపారస్తులకు సూచించారు. జంగారెడ్డిగూడెం మండలం తాడువాయి పునరావాస కాలనీ నిర్వాసితులకు ఆర్ అండర్ ప్యాకేజీ తక్షణం చెల్లించాలని, నిర్వాసితులందరికీ జీవనోపాధి కల్పించాలని ప్ల–కార్డుల్ను ప్రదర్శించారు. మిగులు **భూముల్లో సాగు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి:–**

మండలంలోని పిఎంకంపాలెంలో నిర్వాసితుల కోసం సేకరించిన మిగులు భూములు అక్రమంగా సాగు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా వంకా వారి గూడెం పంచాయతీలో నేవీ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ నిర్మాణం రద్దు చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు వెట్టి సుబ్బన్న, ఎస్ రామ్మోహన్, కట్టం నాగేశ్వరరావు కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ కు వినతిపత్రం అందజేశారు. మిగులు భూములను అక్రమంగా సాగుచేస్తూ కొంతమంది ఆర్థిక లాభం పొందుతున్నారని న్యూ డెమోక్రసీ నాయకులు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఐ టి డి పి ఓ సూర్య తేజ, జంగారెడ్డిగూడెం ఆర్డిఓ అద్దయ్య, జిల్లాస్థాయి అధికారులు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరన్ని సద్వినియోగం చేసుకోవాలి



పోడూరు, జనవరి 24–ప్రభాతవార్త: పాలకొల్లు పట్టణంలో అందరికి సంపూర్ణ ఆరోగ్యం అందించాలి అని ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి వై. యస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని వైకాపా పాలకొల్లు నియోజకవర్గం ఇంచార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు(గోపి ) తనయుడు గుడాల సాయి బాలాజీ అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మెప్మా (సి ఏ) భవనంలో లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం లో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష ద్వారా దీర్ఘకాలిక రోగాలను గుర్తించి సరైన వైద్యం అందించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు చెల్లె%శీ% ఆనంద్ ప్రకాష్, మాజీ డీసీఎంస్ చైర్మన్ యడ్ల తాతాజీ, జిల్లా యువజన విభాగ జాయింట్ సెక్రెటరీ పెచ్చేటి కృష్ణాజీ, జమ్ము కాశీ విశ్వనాథం, ఈద మధు, మూర్తి వైసీపీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాసవి, వనిత క్లబ్ ల నూతన కార్యవర్గాల ప్రమాణస్వీకారం



తాడేపల్లిగూడెం, జనవరి 24, ప్రభాతవార్త : స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆడిటోరియంలో వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ ల నూతన కార్యవర్గాల ప్రమాణ స్వీకారం బుధవారం జరిగింది. వాసవి క్లబ్ అధ్యక్షులుగా నున్న ఆనంద్, సెక్రెటరీగా సిహెచ్.వి.ఆర్.గుప్తా, ట్రెజరర్ గా కర్నాటి రంగారావు, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలుగా పొన్నగంటి స్వర్ణకాంతి, సెక్రటరీగా కొనకళ్ళ ప్రభ, ట్రెజరర్ గా నూలు ఫణి శ్రీ ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ బోడా సాయి సూర్య ప్రకాష్, జిల్లా గవర్నర్ వలివేటి ప్రసాద్, ఆర్యవైశ్య సంఘం గౌరవాధ్యక్షులు మారం వెంకటేశ్వరరావు, అధ్యక్షులు మండవల్లి నాగేంద్రరావు, పూర్వాధ్యక్షులు వబిలిశెట్టి నటరాజ్, పేరూరి కాశయ్య, గమిని సుబ్బారావు, ప్రపంచ ఆర్య వైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కోన శ్రీనివాసరావు, రాష్ట్ర ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు కొనకళ్ల హరినాథ్, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు సమయమంతుల హేమ సుందర్, శ్రీ ఆర్యవైశ్య సంఘం కోశాధికారి జిల్లా వైస్ గవర్నర్ నున్న బాలా త్రిపుర సుందర్రావు, గత సంవత్సరం వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు, ట్రెజరర్లు పాల్గొన్నారు. జోన్ చైర్ పర్సన్ ఆలపాటి అచ్యుతలక్ష్మి, జిల్లా క్యాబినెట్ ట్రెజరర్ పి.రామారావు, రీజియన్ చైర్పర్సన్ జయవరపు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు అర్హులైన దళితులకు అమలు చేయాలి

### టిడిపి, జనసేన



పోడూరు, జనవరి–24, ప్రభాతవార్త: రాష్ట్రంలో అర్హులైన దళితులందరికీ జగన్ ప్రభుత్వం రద్దు చేసిన 27 ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని టిడిపి,జనసేన నాయకులు వైకాపా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోడూరు మండలం పెనుమదం గ్రామంలోని దళితపేటల్లో బుధవారం తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. ప్రభుత్వ రద్దు చేసిన 27 సంక్షేమ పథకాల కరపత్రాలను పంచారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో దళితులు అన్యాయానికి గురయ్యారే తప్ప ఎటువంటి మేలు చేకూరలేదన్నారు. జగన్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని విమర్శించారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అందే సబ్సిడీ రుణాలు పూర్తిగా నిలిచిపోయాయన్నారు. విద్య వైద్య రంగాలకు మొండి చెయ్యి చూపించారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పీతల శ్రీను, దిడ్ల రామాంజనేయులు, తానేటి బాబురావు, దేవరపు దొరబాబు, కోల్లు రామారావు, బోసుపముల నాగరాజు, జనసేన నాయకులూ పీతాని వెంకట, మానేపల్లి శ్రీధర్. యర్రంశెట్టి నరసింహారావు పాల్గొన్నారు.

## రూ 25 లక్షలకు పెంచడంతో ఆరోగ్యశ్రీ పేదలకు ఎంతో మేలు - ప్రసాదరాజు



నరసాపురం ప్రభాతవార్త :జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం చీఫ్ విప్ ప్రసాదరాజు అన్నారు నరసాపురం మున్సిపాలిటీ పరిధిలో 15,20, వార్డులకు సంబంధించి పీచు పాలెం సచివాలయం వద్ద జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన వైద్యులతో మాట్లాడారు. మెడికల్ క్యాంప్ యందు ఏర్పాటు చేసిన రూములు, కంప్యూటర్ డేటా సెంటరు, హెల్ప్ డెస్క్ ,స్పాట్ రిజిస్ట్రేషన్, పరిశీలించారు ఎంతమంది వైద్యం పొందటానికి వచ్చారని ఆరా తీశారు . రోగులు యొక్క వివరాలను తప్పనిసరి కంప్యూటర్ కర్ణ చేయాలన్నారు . ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డులు ప్రతి ఒక్కరి దగ్గర ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. వైద్యం పొందటానికి వచ్చిన ప్రజలతో ఆయన మాట్లాడారు. గతంలోరూ :5 ఐదు లక్షలు మాత్రమే ఆరోగ్యశ్రీలో వైద్యం పొందే అవకాశం ఉండేదని దాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రూ: 25 లక్షలకు పెంచడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య వైద్యం కొరకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్రప్రభుత్వం చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీ వెంకటరమణ, మున్సిపల్ కమిషనర్ డా: కె వెంకటేశ్వరరావు, స్థానిక మున్సిపల్ కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయండి



కొయ్యలగూడెం ప్రభాతవార్త జనవరి 24 : జగన్మోహన్ రెడ్డి మరల ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడానికి ప్రతి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఉభయగోదావరి జిల్లాల కోఆర్డినేటర్ మిథున్ రెడ్డి అన్నారు కొయ్యలగూడెం మండలంలో నిర్వహించిన నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నో నిర్వహించారు ఈ సమావేశంలో నియోజకవర్గంలో ఉన్న వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో సమావేశమయ్యారు ఈ సందర్భంగా పోలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న ప్రతి మండలంలో సచివాలయ వ్యవస్థను ఏర్పాటుచేసి ప్రతి వ్యక్తికి సంక్షేమ ఫలాలను అందించిన ఘనత ఒక జగన్మోహన్ రెడ్డి నవరత్నాలలో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతకు కృషి చేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని చెప్పారు నియోజకవర్గంలో పోలవరం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి అత్యధిక మెజారిటీతో గెలిపించి జగనన్నకు గిఫ్ట్ గా ఇద్దామని అన్నారు ఏలూరు పార్లమెంట్ ఎంపీ కోటగిరి శ్రీధర్ మాట్లాడుతూ కారుమూరి సునీల్ పోలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి ఇద్దరు అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే జగనన్న మరల ముఖ్యమంత్రి అవుతారని అన్నారు ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి కారుమూరు సునీల్ మాట్లాడుతూ పోలవరం నియోజకవర్గంలో ఉన్న మండలాల్లో ఉన్నటువంటి సమస్యలను అధికారంలోకి రాగానే తీరుస్తామని గ్రామాలలో ఉన్నటువంటి సమస్యలపై తనకు అవగాహన ఉందని పోలవరం నిర్వాసితులకు అన్ని విధాల సహకరిస్తానని తనను ఏలూరు పార్లమెంట్ అభ్యర్థిగా గెలిచి మీ ముందుకు వస్తానని కార్యకర్తలు నాయకులు తన గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు ఉపముఖ్యమంత్రి ఆళ్ల నాని మాట్లాడుతూ గ్రామ స్థాయిలో మండల స్థాయిలో జిల్లాస్థాయిలో కార్యకర్తలకు మధ్య ఏ సమస్య ఉంటే తన వద్దకు తీసుకురావాలని ఈ సమయంలో వ్యక్తిగత మనస్పర్థలు ఉండటంవల్ల ప్రజలలో అభద్రత ఏర్పడుతుందని ఆయన అన్నారు జగనన్నను ముఖ్యమంత్రిని గా గెలిపించాలని అన్నారు కరోనా వంటి ఉపత్కర సంఘటనలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయాలు ఎంతోమంది ప్రాణాలు కాపాడమని గుర్తు చేశారు తెలుగుదేశం ప్రభుత్వానికి అధికారాన్ని కట్టబెడితే సంక్షేమ ఫలాలు ప్రజలకు చేరవని మరోసారి గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంజిమల రామారావు, జడ్పిటిసి సభ్యురాలు దాసరి శ్రీలక్ష్మి, ఏపీ ఫుడ్ కార్పొరేషన్ నెంబర్ గంజిమల దేవి, ఎంపీపీ గంజిమల్ రామారావు పోలవరం మండల ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి వైయస్సార్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి విష్ణు నియోజకవర్గ వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. వాలంటీర్లు సోషల్ మీడియా కన్వీనర్లు పాల్గొన్నారు

## గుడాలను మర్యాదపూర్వకంగా కలిసిన వైకాపా యూత్ అధ్యక్షులు



పాలకొల్లు,(పోడూరు), జనవరి ప్రభాతవార్త: పాలకొల్లు వైకాపా కార్యాలయంలో నియోజకవర్గ వైకాపా మండల యువజన అధ్యక్షులుగా నియమించబడిన యలమంచిలి మండలం యూత్ అధ్యక్షులు లంక చిరంజీవి, పాలకొల్లు మండలం యూత్ అధ్యక్షులు ఆకుల నాగ మురళి, పోడూరు మండల యూత్ అధ్యక్షులు దిగమర్తి నాగరాజు పాలకొల్లు నియోజకవర్గ వైకాపా ఇంచార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) ను బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమకు ఈ పదవులు లభించినందుకు గోపికి కృతజ్ఞతలు తెలియజేశారు . ఈ సందర్భంగా గుడాల గోపి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైకాపా గెలుపునకు శక్తివంచని లేకుండా కృషి చేస్తామనిహామీ ఇచ్చారు. వీరి వెంట వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష పథకంతో ఆరోగ్యవంతులు కావాలి

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : రాష్ట్రంలో ప్రజలందరూ ఆరోగ్యవంతులుగా ఉంఆడలనే సదుద్దేశ్యంతో సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష 2.0 కార్యక్రమాన్ని ప్రనజలందరూ వినియోగించుకుని ఆరోగ్యవంతులు కావాలని మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి అన్నారు. బుధవారం స్థానిక పురపాలక సంఘ పరిధిలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో జరిగిన ఆరోగ్యసురక్ష మెడికల్ క్యాంపును చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు మున్సిపల్ కమిషనర్ డాక్టర్ పి.భవానీప్రసాద్ అధ్యక్షత వహించారు. సభలో మున్సిపల్ వైస్‌చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు, పట్టణ వైసీపీ అధ్యక్షుడు చిటికెల అచ్యుతరామయ్య, వైసీపీ నాయకులు బత్తిన చిన్న, విష్ణు, పడమటి గిరిబాబు గౌడ్, కౌన్సిలర్లు ఎల్.వెంకటేశ్వరరావు, ఉగ్గం దుర్గాప్రసాద్, డాక్టర్ కఠారి సీతారాంబాబు, చిప్పాడ వెంకన్న, గెద్దాడ శ్రీను, తల్లాడ సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రియ విధానంలో కూరగాయల సాగు..



మార్పుకోరుకుంటే రాదు.. ప్రయత్నంతోనే సాధ్యం అన్న మాటల్ని ఆచరణలో నిరూపించారు **అనిత.** తాను నేర్చుకరున్న విద్యను నలుగురికీ నేర్పి వందల మందిని ఉపాధిబాటలో నడిపించారు. తాజాగా ఇంటి పైనా, పాలీహౌస్ సాగుతోనూ సేంద్రియ విధానంలో కూరగాయల సాగు చేపట్టి అందరిలోనూ స్ఫూర్తి నింపుతున్నారు.

ఏదో సాధించాలనే తపన, అది పదిమందికీ ఉపయోగపడితే బాగుంటుందనే ఆలోచనలే నా ప్రయాణాన్ని, లక్ష్యాన్నీ నిర్ణయించాయి. మాది హైదరాబాద్, పది తర్వాత ఎలక్ట్రానిక్స్‌లో డిప్లొమా చేశా. ఓ ఎలక్ట్రానిక్స్ సంస్థలో వివిధ పరికరాల అసెంబ్లింగ్, రిసెర్చ్ డెవలప్‌మెంట్ నిర్వహించేదాన్ని. ఆరోజుల్లో మా ప్రాంతంలో కొందరు బధిరుల్ని చూశా. ఎవరికైనా ఆధారపడకుండా బతకగలరని భావించి మాకంపెనీ సాయంతో వారికి నేర్పించా. 2001లో కొత్తగూడెంలో ఓ ప్రైవేట్ కళాశాలలో పనిచేస్తోన్న చక్రపాణితో వివాహమైంది. ఖాళీ సమయాల్లో మా అత్తగారి దగ్గర పెయింటింగ్, కుట్లు, అల్లికలు నేనూ సరదాగా నేర్చుకున్నా. తర్వాత మా వారి ఉద్యోగరీత్యా భద్రాచలంలో ఉన్నాం. అప్పుడక్కడి గిరిజనుల జీవితాలు చూసి చలించి పోయా. ఆ ఇంటి మహిళల్ని సమీకరించి కుట్లూ, అల్లికలూ నేర్పిస్తే స్వయం ఉపాధి పొందగలరనీ, తద్వారా ఆ కుటుంబాలు ఆర్థిక ఇక్కట్లను అధిగమించగలవని భావించా. మొదట ఎవరూ ఆసక్తి చూపించలేదు. దాంతో నెలకు రూ.250 స్టైపెండ్ ఇచ్చి మరీ నేర్పించా. వారు తయారు చేసిన వాటికి మార్కెటింగ్ మార్గాలు చూపించి 250 మందికి ఉపాధి కల్పించా. ఇంతలో కొవిడ్ విజృంభణతో నా భర్త పనిచేసే కాలేజీ మూతపడింది. ఉపాధి కోసం తిరిగి హైదరాబాద్ రావాల్సొచ్చింది. తర్వాత చిన్న ఉద్యోగం చేసినా బాబు చదువురీత్యా సాధ్యపడక మానేశా.

**హేళన చేసినా...** ఆరోగ్యంపై అవగాహన పెరిగింది. రసాయనిక మందుల వినియోగంతో పండించిన పంటల దుష్ఫలితాల గురించి తరచూ మా ఇంట్లో చర్చ జరిగేది. దాంతో నేనే ఇంటికి సరిపడా కూరగాయల్ని మిద్దెపై పండించాలనుకున్నా. దీనిపై నాకు కనీస అవగాహన లేకపోవడంతో ఉద్యానశాఖలో శిక్షణ తీసుకున్నా. ఇదంతా చూసి కొందరు 'ఎందుకీ పనికిరాని పనులంటూ' హేళన చేశారు. కానీ, నేను వెనకడుగు వేయలేదు. అది మొదలు..కాలనీలో చాలామంది నన్ను అనుసరించడం సంతోషంగా అనిపించింది. ఈ క్రమలోనే మా బంధువులమ్మాయి కూరగాయల్ని మీ వరకు పండించుకోవడమే కాదు.. పాలీహౌస్ వ్యవసాయంతో ప్రజలకూ అందించొచ్చని సూచించింది. దీంతో 5 ఎకరాల విస్తీర్ణం లీజుకి తీసుకుని రూ.10 లక్షల పెట్టుబడితో సేంద్రియ పద్ధతిలో సాగు ఆరంభించా. వీటిని కొనేందుకు వివిధ కార్పొరేట్ సంస్థలు ఆసక్తి చూపించినా, లాభాలకంటే ప్రజా ఆరోగ్యమే ముఖ్యమనుకున్నా. అందుకే చౌటుప్పల్, బోయిన్‌పల్లి, మూసాపేట మార్కెట్లకూ, వివిధ కాలనీలకూ వీటిని తక్కువ ధరకే అందిస్తున్నా. బిగ్‌బాస్కెట్‌కీ సరఫరా చేస్తున్నా. ప్రస్తుతం నెలకు రూ.2లక్షల సరకుని సరఫరా చేస్తున్నా. ఇప్పటివరకూ పెట్టిన పెట్టుబడి తిరిగి వచ్చింది. ప్రతి మహిళా పెరటితోటల పెంపకంతో ఇంటిల్లిపాది ఆరోగ్యాన్నీ కాపాడుకునేందుకు గ్రామాలకు వెళ్లి పాలీహౌస్ సాగు గురించి అవగాహన కల్పిస్తా. ❑

# మనల్ని చూసే పిల్లలూ..



ఇంట్లో పిల్లలు మనం చెప్పినప్పుడు బుద్ధిగానే వింటారు. కానీ ఆచరణలో ఎంతవరకూ పెడతారనేది చెప్పలేం. సహజంగా పిల్లలు పెద్దవారిని చూసి నేర్చుకునేదే ఎక్కువగా ఉంటుంది. చిన్నారుల నుంచి మనమేమన్నా కోరుకుంటే.. అంతకంటే ముందే ఆ అలవాట్లని మనం అలవరుచుకోవాలి.

❖ చీటికీమాటికీ మనం బయట భోజనం చిరుతిళ్లవైపు మొగ్గుచూపాం అనుకోండి. పిల్లలు అదే అలవాటు చేసుకుంటారు. బదులుగా మీరు రోజూ వ్యాయామం చేస్తూ, మంచి డైట్‌ని ప్రణాళిక బద్ధంగా తీసుకుంటే పిల్లలూ దాన్నే అలవాటు చేసుకుంటారు.

❖ అసలు ఏదైనా నేర్చుకోవాలి అనే జిజ్ఞాస పిల్లల్లో కలిగించాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే! అలాకాకుండా అది నేర్చుకో, అలా చేయొచ్చు కదా.. వాళ్లు చూడు ఎలా చేస్తున్నారో అంటూ ఆదేశాలను జారీ చేయడం, పోలికలు పెట్టడం సరికాదంటున్నారు నిపుణులు. ఈ వయసులో నేనేం చేయగలను అని మనం అనుకోకుండా నిరంతరం ఏదో ఒకటి నేర్చుకుంటూ ఉన్నారనుకోండి. పిల్లల్లోనూ అదో అలవాటుగా మారిపోతుంది.

❖ పిల్లలతో మీ చిన్ననాటి అనుభవాలని పంచుకోండి. మీరు కష్టపడి ఎదిగిన వైనం, అన్నదమ్ములతో.. అక్కాచెల్లెళ్లతో కలిసున్న తీరు వంటివన్నీ చెప్పండి. వాటిని ఆసక్తిగా వినడమే కాదు. అలాంటి అనుభవాల్లో నుంచీ పాఠాలూ నేర్చుకుంటారు. ఇంట్లో పెద్దవాళ్లతో మనం ఎంత మర్యాదగా ప్రవర్తిస్తామో.. అంత మర్యాదగా పిల్లలు మన పట్ల ఉంటారు. పెద్దవాళ్ల పట్ల మనం నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో మనకి దక్కేదీ అదే. ❑

## చెలి చిట్కా



లెదర్ బ్యాగు లను అరటి తొక్కలతో రుద్ది పొడి వస్త్రంతో తుడిస్తే వాటిమీద చేరుకున్న దుమ్ము తొలగిపోయి కొత్తవాటిలా కనిపిస్తాయి.

# పప్పుల పొడి



**కావలసి నవి ...**
ఎండు మిర్చి- 30.
కొబ్బరి తురుము: 4,
టీస్పూన్లు ఉప్పు : తగినంత, చింతపండు: టేబుల్‌స్పూను, సెనగపప్పు-2, టేబుల్‌స్పూన్లు, పెసరపప్పు, -2 టేబుల్‌స్పూన్లు, మినపప్పు:2 టేబుల్‌స్పూన్లు, పంచదార: టీస్పూను, నెయ్యి: 2 టీస్పూన్లు, కరివేపాకు : కొద్దిగా.

**తయారు చేసే విధానం...** బాణలిలో ఎండుమిర్చి, కొబ్బరి వేసి ఐదు నిమిషాలు వేయించిన పక్కన ఉంచాలి. తరువాత సెనగపప్పు, పెసర పప్పు, మినప్పప్పు వేసి వేయించి చల్లార నివ్వాలి. ఇప్పుడు ఇవన్నీ కలిపి మెత్తగా పొడి చేయాలి. బాణలిలో నెయ్యివేసి కాగాక కరివేపాకు వేసి వేయించి పొడిలో కలిఎ నిల్వ చేయాలి. ❑

# వెదురుతో నయా ఫ్యాషన్





కాలుష్య రహితం, పర్యావరణహితం కావడంతో.. సౌందర్య రంగంలో 'వెదురు' నయా ఫ్యాషన్ మంత్రంగా మారింది. ఒకప్పుడు వెదురు అంటే ఇంటి పైకప్పు, ఫర్నిచర్ మాత్రమే గుర్తుకువచ్చేది. కానీ ఇప్పుడు అందమైన బ్యాగులు, వెదురు బుట్టలు, పర్సులు గుర్తుకొస్తున్నాయి. నేటి తరాన్ని ఆకట్టుకొనేందుకు లెదర్, ముత్యాల సొగసులని జోడిస్తున్నారు. కాలేజీ అమ్మాయిలైతే వీటిని ముచ్చటపడి మరీ వార్డ్‌రోబుల్లో చేర్చుకుంటున్నారు.








# అందానికి అద్భుత ఔషధం మునగ



మునగాకు ఆరోగ్యానికి మంచిదని తెలుసు. కానీ ఇది అందానికీ అద్భుత ఔషధమని తెలుసా ?

- చెంచా మునగపొడికి రెండు చెంచాల తేనె కలపండి. ఈ మిశ్రమాన్ని ముఖం మీద మాస్క్‌లా అప్లై చేసి, ఆరాక కడిగేస్తే సరి. ముఖం మృదువుగా మారుతుంది.
- మునగ నూనెలో కొద్దిగా రోజ్‌హిప్ ఆయిల్, లావెండర్ ఆయిల్‌ని చేర్చి ముఖానికి రాసుకోండి. ఇందులోని స్మూతింగ్ గుణాలు చర్మాన్ని మృదువుగా, కాంతిమంతంగా చేస్తాయి. చర్మానికి లోపల నుంచి పోషణ నిచ్చి, వృద్ధాప్య ఛాయలు దరిచేరనివ్వవు.
- చెంచా మునగపొడికి, రెండు చెంచాల ఓట్స్, చెంచా తేనె చేర్చి మిశ్రమంలా చేసుకోవాలి. దీన్ని ముఖానికి అప్లై చేసుకుని రుద్ది, అరగంటాగి కడిగేస్తే సరి. మృతకణాలు తొలగి, చర్మం నిగనిగలాడుతుంది.
- . మునగ పొడి, ముల్తానీ మట్టిని.. సమపాళ్లలో తీసుకొని అందులో కొన్ని చుక్కలు రోజ్‌వాటర్ కలిపి మాస్క్‌లా వేసుకోవాలి.

మునగాకులో మెండుగా ఉండే యాంటీఆక్సిడెంట్లు, మిటమిన్లు ముఖచర్మంపై పేరుకున్న మురికిని తొలగించి, చర్మం మెరిసేలా చేస్తాయి. ❑

# చికిత్సతో తపన తగ్గుతుంది..

## వ్యథ



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి,
సైకాలజిస్టు

**ప్రశ్న** : మా అక్క శూర్పణఖలాగా తయారయ్యింది. తన కోర్కెలు తీర్చుకోవడానికి అన్నయినా, తమ్ముడయినా ఒకటే అన్నట్టు వ్యవహరిస్తోంది. మా ఆయనను వలలో వేసుకున్నది. ఆ బావకళ్లు కప్పి, మా ఆయనతో తిరుగుతున్నది. ఆయనపై అనుమానం వచ్చి ఒక కన్నేసి వారి భాగోతం కనిపెట్టాను. నేనే నేరుగా నిలదీస్తే కష్టాలు తప్పవని భయపడి మా బావకు చెప్పాను. ఆయన బయటికి వెళ్ళగానే మా అక్క తయారై మా షాపు వద్దకు వెళ్లిపోతుంది. అక్కడి నుంచి ఇద్దరు కలిసి సినిమాలు, షికార్లకు వెళతారు. సరదాలు తీరాక మా ఆయన మా అక్కను ఇంటివద్ద దిగబెట్టి షాపుకు వెళ్ళిపోతారు. ఈ విషయాలు తెలిసిన తరువాత మా బావ ఒక రోజు బయటికి వెళ్తున్నట్టు ఇంటిలో చెప్పి వీధి చివర్లో ఉన్నారు. ఆయన అలా వెళ్ళిన అర్ధగంటకు మా అక్క అందంగా తయారై బయటికి వచ్చి ఆటో ఎక్కింది ఆ బావ దూరం నుంచి చూసి ఆమె కంట బడకుండా వెంబడించారు. ఆ విషయం నాకు చెప్పి షాపు దగ్గరకు రమ్మన్నారు. ఇద్దరం అక్కడికి చేరుకునే టప్పటికి మా అక్క, మావారు కలిసి కారులో బయలుదేరారు. ముందుగా మా బావ వెళ్లి కారుకు అడ్డంగా స్కూటర్ నిలిపి, వారిద్దరినీ నిలదీశారు. అంతలో నేను అక్కడికి వెళ్ళాను. రోడ్డుపై రగడ ఎందుకని మావారు, మా అక్క గబగబా మా షాపులోకి వెళ్లిపోయారు. నేరుగా తనగదిలో కూర్చున్నారు. నేను మా బావ వెళ్లి సున్నితంగా మాట్లాడాము. మీకు మేము ఏమి కొరత చేశాము. ఎందుకిలా తయారు అయ్యారు అంటూ ప్రశ్నించాము. మరిదిని బిడ్డలాగా భావించే మన సమాజంలో ఇంతగా ఎందుకు దిగజారావు అంటూ నేను మా అక్కను అడిగాను. మొదట ఇద్దరూ ఏదో ఒకటి చెప్పి బుకాయించే ప్రయత్నం చేశారు. ఒక గంట సేపు మాట్లాడిన తరువాత నిజం ఒప్పుకున్నారు. తెలిసో తెలియకో తప్పు చేశామని, ఇక ఒకరిని ఒదిలి ఒకరు ఉండలేమని స్పష్టంగా చెప్పారు. ఆ చర్చ చిలికి చిలికి గాలి వానయ్యింది. మా అక్క, బావ విడి విడిగాకాపురాలు పెట్టారు. మా బావ తమ ఇల్లు మా అక్కకు వదిలిపెట్టి, ఆయన మరొక అద్దె ఇంటిలో ఉంటున్నారు. మా అక్క ఒక్కతే ఇంటిలో ఉంటున్నది. ఆ వారికి ఎదురులేని స్వేచ్ఛ దొరికింది. నేను విధిలేక సర్దుకుని బ్రతుకుతున్నాను. మాకు ఒక బాబు, పాప ఉన్నారు. మా అక్కకు ఇద్దరు కూతుళ్లు ఇద్దరూ బిటెక్ చదివారు. ఒక్కరు ముంబాయి, మరొకరు బెగుళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నారు. ఇద్దరికీ పెళ్ళి సంబంధాలు వస్తున్నాయి. విషయం తెలిసి ఎవరూ ముందుకు రావడం లేదు. సమాజం కోసం అయినా భార్యా భర్తలు ఒక ఇంటిలో ఉండమని ఎంత చెప్పినా ఆ అక్క వినడం లేదు. ఈ జన్మలో ఇక తన భర్తతో కలిసి ఉండనని చెపుతున్నది. తన కూతుళ్ల కోసం తాను మారలేనని మొండిగా వాదిస్తున్నది. కూతుళ్ళకు అవసరం అయితే వారే ఎవరినో ఒకరిని ప్రేమించి పెళ్ళి చేసుకుంటారని అంటున్నది. ఎవరు, ఎన్ని విధాలుగా నచ్చచెప్పినా మాట వినడం లేదు. గత కొంత కాలంగా ఆమె తలనొప్పి, నిద్రలేమితో బాధపడుతున్నది. కొంత డిప్రెషన్ కూడ కనిపిస్తున్నది. మా అక్క వయసు 50 ఏళ్ళు, బావకు 55 సంవత్సరాలు. ఈ వయసులో ఆమె ఎందుకు అలా వ్యవహరిస్తున్నదో అర్థం కావడం లేదు. ఆమెను మార్చడానికి తగిన మార్గం చెప్పండి.


**- ఒక సోదరి, గుంటూరు.**

**జావాబు :** అమ్మా, మీ కుటుంబ సమస్య అర్థం అయ్యింది. మన సమాజంలో రక రకాల వ్యసనాలు ఉన్నాయి. అందులో తాగుడు, మాదక ద్రవ్యాలు, జూదం లాంటివి అందరికీ తెలుసు. అయితే శృంగార వ్యసనం ఒకటి ఉందంటే ఎవరూ నమ్మరు. సాధారణంగా అందరికీ తెలిసిన వ్యసనాలు ప్రభావం ఎలా ఉంటుందో చూస్తుంటాము. తాము వ్యసనానికి బానిస అయ్యామని తెలిసినా వారు దాని నుండి బయపడలేరు. కొందరు ప్రయత్నించి విఫలం అవుతుంటారు. అతి కొద్ది మంది కౌన్సెలింగ్ ద్వారా మారుతుంటారు. ఎక్కువ మందికి డి-అడిక్షన్ చికిత్స అవసరం అవుతుంది. వ్యసనాలకు బానిసలు అయిన వారు విపరీతంగా ప్రవర్తిస్తుంటారు. సమయానికి అది అందుబాటులోకి రాకుండా తపించి పోతారు. తమ వ్యసనాల కోసం అబద్దాలు చెప్పడం చేస్తుంటారు. దొంగ తనాలకు పాల్పడుతుంటారు. అతి కొద్ది సందర్భాలలో నేరాలకు పాల్పడుతుంటారు. అంటే వ్యసనపరులు వివేకం, విజ్ఞాత కోల్పోయి వ్యవహరిస్తుంటారన్నది అర్థం చేసుకోవాలి. అలాగే మన సమాజంలో అతికొద్ది మందిలో సెక్స్ అడిక్షన్ (శృంగార వ్యసనం) అలవాటు అవుతుంది. వీరిలో మితి మీరిన లైంగిక కోర్కెలు ఉంటాయి. వాటిని నియంత్రించుకోలేరు. ఈ సమస్యను హైపర్ సెక్సువాలిటి, కంపల్సివ్ లైంగిక ప్రవర్తన అంటుంటారు. ఇలాంటి వారు సమాజంలో మూడు నుంచి ఐదు శాతం ఉంటారని అంచనా ఇందులో స్త్రీలకంటే పురుషులు నాలుగురెట్లు అధికంగా ఉంటారని నిపుణుల భావన. పురుషులకు ఎక్కువ స్వేచ్ఛ అనుకూలతలు ఉన్నందువల్ల వారిలో స్త్రీలకంటే ఎక్కువగా ఉంటుంది. దీనికి ప్రధానంగా హార్మోన్లు కారణంగా చెప్పవచ్చు. అలాగే ప్రవర్తన, వ్యక్తిత్వం కూడ ప్రభావం చూపుతుంది. బైపోలార్ డిజార్డర్, స్కిజో ఫ్రెనియా అబ్సెసివ్ కంపల్సివ్ డిజార్డర్, నింఫో మ్యూనియా, తదితర మానసిక రుగ్మతలు ఉన్నవారిలో కొందరికి ఈ సమస్య కూడా ఉంటుంది. కాబట్టి మీ అక్కకు సైకియాట్రిస్టు ద్వారా చికిత్స చేయించండి. కొంత తీవ్రత తగ్గిన తరువాత కౌన్సెలింగ్ చేయిస్తే మార్పు వస్తుంది. ❑



# గరుడ గమన రారా !

## ఆధ్యాత్మికం




**సాయి సూచనలను** ఇచ్చుచునే ఉంటాడు. భక్తితో కూడిన మనసు దానిని గ్రహిస్తుంది. స్వామీజీ కేశవయ్యగారు సాయి భక్తులందరకు సుపరిచితులే. ఆయన భార్యకు గత రెండు కాన్పులకు శస్త్ర చికిత్స జరిగినది. ఈ మూడవ కాన్పుకైనా శస్త్ర చికిత్స జరుగ కూడదని ఆయన వాంఛ. ఈసారి ప్రసవము మామూలుగా, సహజంగా ఉండాలని ఆయన సాయినాథుని పూజించాడు. ఒకనాటి రాత్రి స్వప్నంలో సాయిబాబా దర్శనమిచ్చి తీర్థమును ప్రసాదించారు. ఇది శుభ సూచకమైన స్వప్నము. మరొకసారి స్వప్నము. మరొకసారి స్వప్నములో ఆయన భార్య చనిపోయినది. శవమునకు బదులుగా పుష్పములు ఉన్నట్లు ఆయనకు గోచరమయ్యెను. మరొకసారి సాయి ఆయనకు స్వప్నములో కనిపించి షిరిడికి పది రూపాయలు పంపమనిరి. ధోవతుల జత కొత్తది తెప్పించి, పీలికలు చేసి దానము చేయమని సాయి సూచించారు. స్వామీజీ అదే విధముగా చేశారు. ఈ స్వప్నములన్నియు సాయిబాబా తన భార్యను మృత్యువు బారి నుండి కాపాడగలరని భావించారాయన. ప్రసవ కాలం సమీపించుచున్నది. ఒక స్వప్నములో తన భార్య చుట్టూ అగ్ని జ్వాలలు ఆవహించినట్లు, సాయి ఆకస్మాత్తుగా ప్రత్యక్షమై ఆ మంటలను చల్లార్చినట్లు కల వచ్చింది. ఇంకను మరొక రోజున స్వప్నమున సాయి ప్రత్యక్షవ్వగా, స్వామీజీ సాయి పాద పద్మములకు నమస్కరించెను. ఇది తన భాగ్యమని స్వామీజీ భావించెను. ఇక ప్రసవ దినము వచ్చినది. అది ఏప్రిల్ 21వ తేదీ. రాత్రి 3 గంటలకు ఆమెకు ప్రసవ వేదన ఆరంభమైనది. ఆమె వేదనను, ఆవేదనను స్వామీజీ చూడలేక పోయారు. 13 గంటలు ఆమె బాధను అనుభవించింది. ఆ భార్య పడుచున్న వేదనతో ఆయన భక్తికి బీటలు వారినట్లనిపించింది. సాయి ఏడి? సాయి వడి వడిగా రాడేమి? ఆ గరుడ గమనుడైన సాయి రక్షణలో నత్త వలె నడకను సాగించు చున్నాడేమి? ఇక సాయి సాయము చేయడని ఆయన నిర్ణయానికి వచ్చాడు. సాయి పటము ముందు నుంచి లేచెను. ఆ క్షణమే ఆమె సుఖముగా ప్రసవించిందన్న వార్త వచ్చినది. ఇందులో సాయి పొరపాటు, ఆలస్యము లేదు. సాయి సూచనల నిచ్చుచునే ఉన్నారు. తక్షణము సాయము చేయవలయునను కోరికను ప్రక్కకు పెట్టి, సాయి చెప్పిన ఓరిమిని పాటించాలి. ఓరిమిని బట్టే ఆ గరుడ గమనుని వేగము.

**- యం.పి.సాయినాథ్**

# ఆస్ట్రేలియా ఓపెన్‌లో చైనా స్టార్ రికార్డుల జోరు!

**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియా ఓపెన్‌లో చైనా యువతి కిన్వెన్‌జెంగ్ చెలరేగింది. టెన్నిస్ ర్యాంకింగ్స్‌లో 12వ సీడ్‌గా ఉన్న 21 ఏండ్ల జెంగ్ మెల్‌బోర్న్‌లోని రాడ్ లీవర్ ఎరీనా వేదికగా బుధవారం ముగిసిన మహిళల సింగిల్స్ రెండో క్వార్టర్స్‌లో నెగ్గి సెమీఫైనల్స్‌కు అర్హత



పొందింది. క్వార్టర్స్‌లో చైనాయువతి 6-7, 6-3,6-1 తేడాతో అన్‌సీడెడ్ రష్యా క్రీడాకారిణి అన్నా కలిన్స్కియాను ఓడించింది. ఈ విజయంతో జెంగ్ తొలిసారి గ్రాండ్ స్లామ్ సెమీస్‌కు అర్హత సాధించింది. గ్రాండ్‌స్లామ్ టోర్నీల్లో ఆమె అత్యుత్తమ ప్రదర్శన యుఎస్ ఓపెన్‌లో క్వార్టర్స్‌కు చేరడమే. క్వార్టర్స్‌లో నెగ్గడంతోజెంగ్ పలు రికార్డులు బ్రేక్‌చేసింది. గ్రాండ్ స్లామ్ చరిత్రలో సెమీస్‌చేరిన నాలుగో చైనాటెన్నిస్‌క్రీడాకారిణిగా నిలిచింది. అంతకు ముందు జెంగ్‌జీ, లినా, పెంగ్‌షుయ్‌లు మాత్రమే ఈరికార్డుసాధించారు. అత్యంత పిన్నవయస్కురాలిగా మరో రికార్డుసాధించింది. కిన్వెన్ సెమీస్‌చేరడంతో ఆసియానుంచి పురుషులు,మహిళల గ్రాండ్‌స్లామ్ టోర్నీలో 22 ఏళ్లకంటేముందే సెఒమీస్‌చేరిన నాలుగోటెన్నిస్ ప్లేయర్‌గా నిలిచింది. అంతకుముందు కజుకో సవమత్సు(జపాన్), దక్షిణకొరియాకు చెందిన చుంగ్ హీయోన్, జపాన్‌కు చెందిన నవోమి ఒసాకాల తర్వాత కిన్వెన్ నిలిచింది. క్వార్టర్స్‌లో గెలిచిన జంగ్ సెమీస్‌లో ఉక్రెయిన్ ప్లేయర్ దయానా యెస్త్రెమ్‌స్కతో తలపడుతుంది. మరో సెమీస్‌లో నాలుగో సీడ్ కోకోగాఫ్ రెండోసీడ్ డిఫెండింగ్ ఛాంపియన్ అరీనా సబలెంకతో ఢీకొడుతుంది.

# ఇంగ్లండ్‌తో తొలిటెస్ట్‌కు టీమిండియా రెడీ!

## నేడు ఉప్పల్‌లో భారత్ వర్సెస్ ఇంగ్లండ్

ఆట



**హైదరాబాద్:** సఫారీ గడ్డపై దక్షిణాఫ్రికా సిరీస్ సమంచేసి ఆఫ్ఘన్‌ను 3-0తో చిత్తుచేసిన రోహిత్‌సేన మరో పోరుకు రెడీ అయింది. ఇంగ్లండ్‌తో స్వదేశంలో ఐదు టెస్టుల సిరీస్‌లోభాగంగా నేటినుంచి తొలిటెస్టుప్రారంభం అవుతుంది. అయితే భారత్‌లో భారత్‌ను ఓడించాలంటే ఏజట్టు కయినాకష్టమే. పుష్కరాలనుంచి టీమిం డియాకు తిరుగు లేదు. చివరిగా మన జట్టు ఓడింది ఇంగ్లండ్‌చేతిలోనే. ఇంగ్లండ్ బాజ్‌బాల్ విధానం భారత్‌లోని స్పిన్ పిచ్‌లపై ఎలా పనిచేస్తుందని క్రికెట్ ప్రపంచమంతా ఉత్కంఠగా ఎదురు చూస్తోంది. ఇంగ్లండ్ ఈసారి వ్యూహాత్మ కంగా బరిలోకి దిగుతోంది. తొలిటెస్టు ప్రారంభంకు ఒకరోజు ముందే తుదిజట్టు ప్రకటించింది. ఒకే ఒక్క పేసర్‌తోముగ్గురు స్పిన్నర్లతో ఆడుతుంది. 1962 తర్వాత ఒకపేసర్‌తో బరిలతోకి దిగడం ఇదేప్రథమం. వ్యక్తిగత కారణాలపై కోహ్లీ తొలి రెండు టెస్టులకు దూరం కావడంతోభారత జట్టు కూర్పుగురించే అందరి ఆలోచన. గతంలోలాగా కెప్టెన్ రోహిత్‌శర్మ, యశస్వి జైస్వాల్‌లు ఓపెనర్లుగా వస్తున్నారు. గిల్ మూడోస్థానంలో వస్తాడు. కోహ్లీప్లేస్‌లో శ్రేయస్ అయ్యర్ బరిలోకి దిగొచ్చు. స్పిన్‌లో సమర్ధవంతంగా బ్యాటింగ్‌చేస్తాడు. దీనితోశ్రేయస్ నాలుగో స్థానం సుమారు ఖరారయినట్లే. కెఎల్‌రాహుల్ ఐదోప్లేస్, కీపర్‌గా కెస్‌భరత్ తుదిజట్టులో ఉండొచ్చని అంచనా. ధ్రువ్‌జురేల్‌కూడా కీపర్‌గా అందుబాటులోఉంటాడు. ఆరోస్థానంలో భరత్, ఏడెనిమిదిస్థానాల్లో రవీంద్రజడేజా, రవిచంద్రన్ అశ్విన్ బరిలోకి వస్తారు. మూడో స్పిన్నర్‌గా జట్టులో చోటుకోసం అక్షర్‌పటేల్, కుల్దీప్‌యాదవ్‌లమధ్య పోటీ ఉంది. ఇద్దరు పేసర్లుగా బుమ్రా, సిరాజ్‌లు బరిలోకి వస్తున్నారు. తుదిజట్టుగా రోహిత్‌శర్మ, యశస్విజైస్వాల్, శుభ్‌మన్‌గిల్, శ్రేయస్ అయ్యర్,కెఎల్‌రాహుల్, కెస్‌భరత్, రవీంద్రజడేజా, రవిచంద్రన్ అశ్విన్, అక్షర్‌పటేల్, కుల్దీప్ యాదవ్, జస్‌ప్రీత్‌బుమ్రా, మహ్మద్‌సిరాజ్‌లుంటారు. ఇంగ్లండ్ తుదిజట్టులో జాక్‌నరకాలే, బెన్‌డకెట్, ఒల్లీపోప్, జోరూట్, జానీ బెయిర్‌స్టో, బెన్‌స్టోక్స్, బెన్‌ఫోక్స్, రెహ్మన్ అహ్మద్,మార్క్‌వుడ్, టామ్ హార్డ్లీ, జాక్‌లీచ్‌లుంటారు.



## ఒకే ఒక్క పేసర్‌తో ఇంగ్లండ్ జట్టు

# తొలిటెస్ట్‌కు రెడీ

**హైదరాబాద్:** ఒకే ఒక్క పేసర్‌తో ఇంగ్లండ్‌జట్టు భారత్‌తో ఐదు టెస్టుల సిరీస్‌లో తొలిటెస్టుమ్యాచ్‌కు సిద్ధం అవుతోంది. ఉప్పల్ స్టేడియంలోజరిగే తొలిటెస్టుకు పిచ్‌స్పిన్‌కు అనుకూలించే ఛాన్స్ ఉందని ముగ్గురు స్పిన్నర్లకు ఫైనల్ ఎలెవన్‌లో చోటుఇచ్చింది. ఇంగ్లండ్ వెటరన్ పేసర్‌జేమ్స్ ఆండర్సన్ తోపాటు రాబిన్సన్‌కూడా బెంచ్‌కే పరిమితం కానున్నారు. బెన్‌స్టోక్స్ సేన తరపున ఒక్కడే స్పెషలిస్టుపేసర్‌ను ఎంచుకోడం అందుకు మార్క్‌వుడ్‌ను ఎంపికచేయడం గమనార్హం. స్పిన్‌కు అనుకూలం అంచనాలతో బెన్‌స్టోక్స్, రిహాన్ అహ్మద్, టామ్ హార్ట్లీ, జాక్‌లీచ్‌ను తుదిజట్టులో ఉంచాడు. జాక్‌లీచ్‌కు భారత్‌పిచ్‌లపై ఆడిన అనుభవం ఉంది. అహ్మద్ రెండేళ్లక్రితమే టెస్టుల్లో ఎంట్రీ ఇచ్చాడు. 24 ఏళ్ల టామ్ హార్ట్లీ నేటి టెస్టుతోనే అరంగేట్రంచేస్తున్నాడు. జట్టులో జోరూట్‌కూడా పార్ట్‌టైమ్ స్పినర్‌గా వచ్చేఛాన్స్ ఉంది. ఇక స్పెషలిస్టు బానయటర్లుక్రాలే, డకెట్, పోప్, రూట్, బెయిర్‌స్టోలు ఉన్నారు. ఆల్‌రౌండర్‌గా బెన్‌స్టోక్స్, వికెట్‌కీపర్‌బ్యాటర్ బెన్‌ఫోక్స్, ముగ్గురు స్పిన్నర్లు ఒకనకపేసర్‌తో ఉప్పల్‌లో బజ్‌బాల్‌మోగించనుంది. తొలిటెస్టుకోసం మ్యాచ్‌ముందు రోజుమాత్రమే ఇసిబి జట్టుప్రకటించింది. జాక్‌నరకాలే, బెన్‌డకెట్, ఓలీపోప్, జోరూట్, జానీ బెయిర్‌స్టో,బెన్‌స్టోక్స్, బెన్‌ఫోక్స్, రిహాన్ అహ్మద్, టామ్ హార్ట్లీ, మార్క్‌వుడ్, జాక్‌లీచ్‌లుంటారు.

# పిసిబి తాత్కాలిక చైర్మన్‌గా షాఖవార్



**కరాచి:** పాకిస్థాన్ క్రికెట్‌బోర్డు తాత్కాలిక చైర్మన్‌గా సుప్రీం కోర్టు న్యాయవాది షాఖవార్ నియమితులయానయరు. షాఖవార్ పీసీబీ ఎన్నికల కమిషనర్‌గా కూడా పనిచేస్తున్నారు. ఈనెల 20వతేదీ పీసీబీ చైర్మన్ పదవికి జకా అష్రఫ్ రాజీనామాచేసారు. పదవి చేపట్టి ఏడాది కాకముందే పీసీబీ మేనేజ్‌మెంట్‌కమిటీనుంచి అష్రఫ్ వైదొలిగారు. ఆతడి స్థానాన్ని షాఖవార్ భర్తీచేయనున్నారు. పాక్ తాత్కాలిక ప్రధానమంత్రి అన్వరుల్ హక్ కాకర్ ఆదేశాలు జారీచేసారు. వచ్చేనెలలో జరగనున్న పీసీబీ ఎన్నికలవరకూ షాఖవార్ ఈ పదవిలో కొనసాగనున్నారు. పీసీబీ కొత్త అధ్యక్షుడి రేసులో పంజాబ్‌ప్రావిన్స్ తాత్కాలిక ముఖ్యమంత్రి మొహ్సిన్ నఖ్వీముందంజలో ఉన్నారు. ఇక పాకిస్థాన్‌క్రికెట్ జట్టు విషయానికి వస్తే గత కొన్నిరోజులుగా దారుణప్రదర్శన కనబరుస్తోంది. వన్డే వరల్‌నడకప్ 2023నుంచి పాకిస్థాన్ చెప్పుకోదగ్గప్రదర్శన చేయలేదు. ప్రపంచ కప్ తర్వాత ఆస్ట్రేలియా, విండీస్ పర్యటనల్లోను ఘోర ఓటమిలను చవిచూసింది.



# టెన్నిస్ స్టార్ బోపన్నకు అరుదైన రికార్డు

**మెల్‌బోర్న్:** భారత టెన్నిస్‌స్టార్ రోహన్ బోపన్న రికార్డు సాధించాడు. పురుషుల డబుల్స్ టెన్నిస్ చరిత్రలో ప్రపంచ నంబర్‌వన్‌గా నిలిచిన అతిపెద్ద వయస్కుడిగా రికార్డు పొందాడు. 43 ఏళ్ల బోపన్న ఆస్ట్రేలియా ఓపెన్‌లో సెమీఫైనల్స్‌కు అర్హత సాధించి ఈ ఘనత అందుకున్నాడు. అయితే ఆస్ట్రేలియా ఓపెన్‌ముగిసిన అనంతరం తాజా ర్యాంక్‌లను అధికారికంగా ప్రకటిస్తారు. ఆసీస్ ఓపెన్‌లో మెన్స్ డబుల్స్‌లో మాథ్యూ ఎబ్డెన్‌తోకలిసి రోహన్ బోపన్న బరిలోకిదిగాడు. తన కెరీర్‌లో ఉత్తమ ర్యాంక్ అయిన మూడో స్థానంతో ఈగ్రాండ్‌స్లామ్‌లోకి వచ్చాడు. తన భాగస్వామితో వరుస విజయాలతో దూసుకుపోతున్నాడు. క్వార్టర్‌ఫైనల్‌లోనూ ఈ జోడీ అదరగొట్టింది. అర్జెంటీనా జంట మాక్సిమో గొంజాలెజ్, ఆండ్రూ మోల్టెనిపై బోపన్నజోడి 6-4, 7-6 వరుస సెట్లతో ఆధిపత్యం చెలాయించారు. 46 నిమిషాలపాటు సాగిన ఈపోరులో ప్రత్యర్థికి బోపన్నజోడీ ఛాన్స్ ఇవ్వకుండా సెమీఫైనల్స్‌కు వెళ్లారు. ఈ క్రమంలో బోపన్న ప్రపంచ నంబర్‌వన్ ర్యాంకును అందుకున్నాడు. అయితే డబుల్స్‌లో వరల్డ్‌నంబర్‌వన్ ర్యాంక్‌ను సాధించిననాలుగో భారతక్రీడాకారుడిగా రోహన్ బోపన్న రికార్డుసాధించాడు. అంతకుముందు భారత్‌తరపున లియాండర్‌పేస్ మహేశ్‌భూపతి, సానియా మీర్జాలు ఈ ఘనత సాధించారు. సెమీస్‌కు చేరడంతో మాథ్యూ ఎబ్డెన్‌కూడా తన ర్యాంకు మెరుగుపరుచుకున్నాడు. రెండో ర్యాంక్‌కు చేరాడు.

# బంగ్లాబౌలర్ మరుఫ్‌మ్రిదాకు ఐసిసి ఝలక్



**జోహాన్స్‌బర్గ్:** దక్షిణాఫ్రికాలో జరుగుతున్న అండర్19 ప్రపంచకప్‌లో బంగ్లాదేశ్ బౌలర్ మరుఫ్ మ్రిదాపై ఐసిసి క్రమశిక్షణ చర్యలు తీసుకుంది. జనవరి 20న మాంగాంగ్ ఓవల్‌లో ఇండియాతో జరిగిన మ్యాచ్‌లో మరుఫ్ ఐసిసి నిబంధనలోని 2.5 అధికరణాన్ని ఉల్లంఘించాడు. ఈప్రకారం బ్యాటర్‌ను ఔట్‌చేసినపుడు వారిని అవమానించేలా ప్రవర్తించినా దూకుడుగా స్పందించినా అసభ్యకరమైన భాష వాడినా చర్యలు తీసుకుంటారు. భారత ఇన్నింగ్స్‌లోని 44వ ఓవర్‌లో వికెట్‌కీపర్ అరవెల్లి అవినాశ్‌ను ఔట్‌చేసిన తర్వాత మరుఫ్‌మ్రిదా వాడిన అసభ్య పదజాలంపై అంపైర్లు ఐసిసికి ఫిర్యాదుచేయగా ఆతడు తప్పును అంగీకరించడంతో విచారణలేకుండానే చర్యలు తీసుకుంది. గడచిన 24 నెలల్లో ఇది మొదటి ఉల్లంఘన కావడంతో ఒక డీమెరిట్‌పాయింట్‌ను ఆతనికి జోడించినట్లు ఐసిసి ప్రకటించింది. ఈమ్యాచ్‌లో మరుఫ్ మ్రిదా ఐదు వికెట్లు తీసినా ఇండియా ఏడు వికెట్లనష్టానికి 251 పరుగులుచేసింది. ఛేదనలో బంగ్లా టీమ్ 167 పరుగులకే కుప్పకూలింది.

# వాణిజ్యం

# డిహెచ్‌ఎఫ్‌ఎల్ బ్యాంకు లోన్ స్కామ్..

**న్యూఢిల్లీ, జనవరి 24:** దివాన్ హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (డిహెచ్‌ఎఫ్‌ఎల్), దాని మాజీ ప్రమోటర్లు కపిల్ వాధ్వాన్, దీరజ్ వాధ్వాన్‌పై సిబిఐ కేసు నమోదు చేసిన విషయం విదితమే. యూనియన్ బ్యాంకు నేతృత్వంలోని కన్సార్షియాన్ని రూ.34,615 కోట్ల మేర డిహెచ్‌ఎఫ్‌ఎల్ మోసగించిందన్న అభియోగాలపై సిబిఐ గతంలో కేసు నమోదు చేసింది. ఈ కేసుకు సంబంధించి కపిల్, ధీరజ్‌లకు ఢిల్లీ హైకోర్టు మంజూరు చేసిన బెయిల్‌ను సుప్రీంకోర్టు బుధవారం రద్దు చేసింది. జస్టిస్ బేల ఎం త్రివేదితో కూడిన ధర్మాసనం ఈ తీర్పు వెలువరించింది. నిందితులకు బెయిల్ మంజూరు చేయడంలో హైకోర్టు, ట్రయల్ కోర్టు ఇంకాస్త మెరుగ్గా స్పందించాల్సిందని సుప్రీంకోర్టు తెలిపింది. డిహెచ్‌ఎఫ్‌ఎల్ లోన్ స్కామ్‌కు సంబంధించి సమగ్ర దర్యాప్తు జరిపిన సిబిఐ ఛార్జ్‌షీట్ దాఖలు చేసిన నేపథ్యంలో ఈ పరిణామం చోటు చేసుకుంది. సిఆర్‌పిసి ప్రకారం 90 రోజుల దర్యాప్తు గడువు లోపు క్రిమినల్ కేసులో ఛార్జ్‌షీట్ దాఖలు చేయడంలో విఫలమైతే నిందితులకు బెయిల్ మంజూరు చేసే

## నిందితులకు బెయిల్ రద్దు చేసిన సుప్రీం

అవకాశం ఉంది. అయితే ఈ కేసులో ఎఫ్‌ఐఆర్ నమోదు చేసిన 88వ రోజు సిబిఐ ఛార్జ్‌షీట్ దాఖలు చేయగా, ట్రయల్ కోర్టు నిందితులకు కోర్టు డిఫాల్ట్ బెయిల్ మంజూరు చేసింది. దాన్ని సవాలు చేస్తూ అధికారులు సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో ఈ తీర్పు వెలువడినట్లు తెలిసింది.



అసలేం జరిగిందంటే, డిహెచ్‌ఎఫ్‌ఎల్ మోసాలు 2019 జనవరి నుంచి వెలుగులోకి రావడం మొదలైంది. ఈ సంస్థ నిధులు మళ్లిస్తోందంటూ ప్రసార మాధ్యమాల్లో వార్తలు వచ్చాయి. డిహెచ్‌ఎఫ్‌ఎల్‌పై 'ప్రత్యేక ఆడిట్' నిర్వహించాలంటూ కెపిఎమ్‌జి సంస్థను 2019 ఫిబ్రవరి 1న బ్యాంకులు నియమించాయి. 2015 ఏప్రిల్ 1-2018 డిసెంబరు మధ్యకాలానికి, ఆ సంస్థ ఖాతా పుస్తకాలపై సమీక్ష నిర్వహించాలని కెపిఎమ్‌జిని అప్పట్లో కోరారు. కపిల్, ధీరజ్ వాధ్వాన్‌లు దేశం విడిచిపెట్టకుండా ఉండేందుకు 2019 అక్టోబరు 18న 'లుక్‌అవుట్ సర్క్యులర్'లను బ్యాంకులు జారీచేశాయి. కెపిఎమ్‌జి నిర్వహించిన ఆడిట్‌లో రుణాలు, అడ్వాన్సులు పొందిన తర్వాత డిహెచ్‌ఎఫ్‌ఎల్‌కు చెందిన సంస్థలు, వ్యక్తులు, డైరెక్టర్ల ఖాతాలకు నిధుల మళ్లింపు జరిగిందని తెలినట్లు యూనియన్ బ్యాంకు పేర్కొంది.

**పారిస్, జనవరి 24:** ఇ-కామర్స్ సంస్థ అమెజాన్‌కి ఫ్రాన్స్ డేటా ప్రొటెక్షన్ ఏజెన్సీ సిఎన్‌ఐఎల్ భారీ జరిమానా విధించింది. ఉద్యోగుల పనితీరుపై మితిమీరిన నిఘా ఉంచినందున 32మిలియన్ యూరోలు అంటే దాదాపు రూ.280కోట్లు చెల్లించాలని ఆదేశించింది. యూరోపియన్ యూనియన్ జనరల్ డేటా ప్రొటెక్షన్ రెగ్యులేషన్ (జిడిపిఆర్) ప్రకారం ఉద్యోగుల వ్యక్తిగత డేటా సేకరణ, వినియోగంపై వారి అనుమతి తప్పనిసరి.

# ఉద్యోగులపై మితిమీరిన నిఘా..

## అమెజాన్‌కు భారీ జరిమానా

నిబంధనలకు విరుద్ధంగా అమెజాన్ డేటాను సేకరించినట్లు సిఎన్‌ఐఎల్ ఆరోపించింది. దీనిపై ఉద్యోగుల నుంచి అందిన ఫిర్యాదు ఆధారంగా విచారణ జరిపి జరిమానా విధించినట్లు తెలిపింది. వినియోగదారులు ఆర్డర్ చేసే ఉత్పత్తుల వివరాలను నమోదు చేసే స్కానింగ్ యంత్రాల ద్వారా నిఘా ఉంచినట్లు తెలిపింది. పది నిమిషాల కంటే ఎక్కువ సమయం అవి పనిచేయకుంటే యాజమాన్యానికి అలర్ట్ మెసేజ్ పంపుతాయని, వాటి ఆధారంగా ఉద్యోగి పనితీరుని విశ్లేషిస్తున్నట్లు వెల్లడించింది. దాంతోపాటు పని ప్రదేశంలో ఉద్యోగులు ఎంతసేపు ఉంటున్నారనే సమాచారం సేకరిస్తున్నట్లు తెలిపింది. ఈ తరహా నిఘా వల్ల సిబ్బంది తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని వెల్లడించింది. కాగా దీనిపై అమెజాన్ తనచర్యలను సమర్థించుకుంది. వినియోగదారులకు మెరుగైన సర్వీసులను అందించేందుకు, డెలివరీలో నిఘా వ్యవస్థ తప్పనిసరిగా ఉండాలని సంస్థ అధికార ప్రతినిధి తెలిపారు. ఉద్యోగులపై నిఘా కోసం ఈ డేటా ఉపయోగిస్తున్నారనే ఆరోపణలను తోసిపుచ్చారు.

## టెక్ మహీంద్రా లాభం 510.4 కోట్లు

**ముంబయి, జనవరి 24:** కార్పొరేట్ ఐటి సేవల సంస్థ టెక్ మహీంద్రా నికరలాభాల్లో క్షీణత నమోదయింది. నికరలాభం 510.4 కోట్లుగా ఉంది. డిసెంబరు త్రైమాసికంలో కంపెనీ పనితీరు ఎంతమాత్రం ఆశాజనకంగా లేదు. మహీంద్రాగ్రూప్ కంపెనీ అయిన టెక్ మహీంద్రా నికరలాభం 1296.6 కోట్లుగా గత ఏడాది ఉంది. అలాగే గత త్రైమాసికంలో 493.9 కోట్లుగా నమోదయింది. మొత్తం కార్యకలాపాలనుంచి రాబడులు 4.6శాతం క్షీణించి 13,101 కోట్లుగా ఉంది. గత ఏడాది ఇదే కాలంలో 13,734 కోట్లుగా ఉన్నట్లు స్టాక్ ఎక్స్ఛేంజీలకు నివేదిక ఇచ్చింది. నిర్వహణ లాభంలో కూడా భారీ క్షీణత ఉంది. మార్జిన్ గత ఏడాది 12శాతం నుంచి 5.4శాతానికి దిగజారింది. కంపెనీ షేర్లు 3.09శాతం పెరిగి 1407.05 చొప్పున బిఎస్‌ఇలో ట్రేడ్ అయ్యాయి.

# జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ వాటాల కొనుగోలుకు కాంపిటీషన్ కమిషన్ ఓకే!

**ముంబై, జనవరి 24:** చాలా కాలంగా జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ ఆటోమోటివ్ రంగంలోకి ప్రవేశించాలని చూస్తున్నట్లు కొన్ని కథనాలు వస్తున్నాయి. అయితే తాజాగా ఇందుకు సంబంధించిన చట్టపరమైన అనుమతులు లభించాయి. జెఎస్‌డబ్ల్యూ వెంచర్స్ సింగపూర్ ప్రైవేట్ లిమిటెడ్ ఎంజీ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో వాటాల కొనుగోలుకు కాంపిటీషన్ కమిషన్‌ఆఫ్ ఇండియా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ సుమారు 38 శాతం వాటా మూలధనాన్ని కొనుగోలు చేసేందుకు ఆమోదం లభించింది. జెఎస్‌డబ్ల్యూ వెంచర్స్ అనేది జెఎస్‌డబ్ల్యూ ఇంటర్నేషనల్ ట్రేడ్‌కార్ప్ ప్రైవేట్ లిమిటెడ్ పూర్తి-యాజమాన్య అనుబంధ సంస్థ. భారతదేశంలో విలీనం చేయబడిన ఎంజి మోటార్ ఇండియా ప్రాథమికంగా 'ఎంజి' బ్రాండ్ కింద ప్యాసింజర్ కార్లు, ఎలక్ట్రిక్ వాహనాల తయారీ, విక్రయాల్లో నిమగ్నమై ఉంది. గత యేడాది నవంబర్‌లో చైనాకు చెందిన సయిక్ మోటార్, జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ ఒక వ్యూహాత్మక జాయింట్ వెంచర్‌ను ప్రకటించాయి.



జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ ఎంటి మోటార్ ఇండియాలో 35శాతం వాటాను దక్కించుకుంది. ఇండియాలో ఎంజి మోటార్ వృద్ధి, పరివర్తనపై దృష్టిసారించడం, ఆటోమొబైల్స్‌లో వనరులను, కొత్త సాంకేతికతను ఒకచోట చేర్చడం అనే లక్ష్యంతో జాయింట్ వెంచర్ సంతకం చేయబడింది. స్థానికంగా సోర్సింగ్, ఛార్జింగ్ మౌలిక సదుపాయాల మెరుగుదల, ఉత్పత్తి సామర్థ్యం విస్తరణ, గ్రీన్ మొబిలిటీకి ప్రాధాన్యతనిస్తూ విస్తృత శ్రేణి వాహనాలను ప్రవేశపెట్టడంపై దృష్టిసారించాలని నిర్ణయించారు.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 24:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. సూచీల్లో అధిక వెయిటేజీ కలిగిన హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి షేర్లలో అమ్మకాల ఒత్తిడితో మంగళవారం భారీగా నష్టపోయిన సూచీలు, ఆయా షేర్లలో కనిష్టాల వద్ద కొనుగోళ్ల మద్దతుతో తిరిగి బుధవారం కోలుకున్నాయి. చివరికి సెన్సెక్స్ 689.76 పాయింట్లు పెరిగి 71,060.31 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 215.15 పాయింట్లు పెరిగి 21,453.95 పాయింట్ల పెరిగింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.12గా ఉంది. టాటా స్టీల్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఇండస్ ఇండ్ బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టెక్ మహీంద్రా వంటి షేర్లు లాభపడ్డాయి. ఐసిఐసిఐ బ్యాంకు, ఏసియన్ పెయింట్స్, టిసిఎస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. యూరప్ మార్కెట్లు కూడా లాభాల్లోనే ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 79.88 డాలర్ల వద్ద, బంగారం ధర 2033 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. సోనీతో డీల్ రద్దవ్వడంతో మంగళవారం నష్టపోయిన జీ ఎంటర్‌టైన్ మెంట్ షేర్లు



ఇవాళ కాస్త కోలుకున్నాయి. ఎన్‌ఎస్‌ఇలో జీ షేర్లు 6.28 శాతం పెరిగి 165.75 వద్ద ముగిసాయి.

# బీమా రంగంలో మరిన్ని విలీనాలు, కొనుగోళ్లు


**న్యూఢిల్లీ, జనవరి 24:** బీమా రంగం నుంచి రానున్న కాలంలో మరికొన్ని కంపెనీలు స్టాక్ ఎక్స్ఛేంజీలలో లిస్ట్ కావొచ్చని, విలీనాలు, కొనుగోళ్ల లావాదేవీలు చోటు చేసుకుంటాయని అంతర్జాతీయ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ అంచనా వేసింది. 2022-23లో బీమా రంగంలో రూ.1,930 కోట్ల లావాదేవీలు నమోదైనట్లు తెలిపింది. ఈ మేరకు ఒక నివేదికను విడుదల చేసింది. భారత్ మెరుగైన వృద్ధి అవకాశాలు బీమా కంపెనీల నిధుల సమీకరణకు మద్దతునిస్తోందని, దీంతో బలహీన అండర్ రైటింగ్ లాభదాయకతను అవి అధిమించగలుతున్నాయని తెలిపింది. 2022-23లో బీమా రంగం చెల్లించిన మూలధనం రూ.75,300 కోట్లకు పెరిగిందని, 2021-22 నాటికి ఇది రూ.73,400 కోట్లుగా ఉన్నట్లు పేర్కొంది. 2.6 శాతం వృద్ధి



చెందింది. ఇదే తరహాలో మరిన్ని విలీనాలు, కొనుగోళ్లు, ఐపిఒలు వస్తాయని అంచనా వేస్తున్నట్లు, దీంతో భారత బీమా రంగం కేపిటల్ అడెక్వెసీ, ఆర్థిక సౌలభ్యత మెరుగుపడుతుందని తెలిపింది. విదేశీ బీమా సంస్థలు భారత బీమా మార్కెట్లో తమ పెట్టుబడులను కొనసాగిస్తాయని, ఇప్పటికే భారత కంపెనీలతో ఉన్న జాయింట్ వెంచర్లలో వాటా పెంచుకునేందుకు ఆసక్తి చూపిస్తాయని అంచనా వేసింది.

# అంచనాలను అధిగమించిన బజాజ్ ఆటో

**ముంబై, జనవరి 24:** బజాజ్ ఆటో నికరలాభాలు 37శాతం పెరిగాయి. మార్కెట్ అంచనాలను సైతం అధిగమించాయి. దేశీయ మార్కెట్‌లో జరిగిన టూ వీలర్ అమ్మకాలు ఎగుమతులు తగ్గినా కొంత మద్దతునిచ్చాయి. కంపెనీ నికరలాభం 37శాతం పెరిగి 2042 కోట్లుగా ఉంది. మార్కెట్ సర్వే ప్రకారంచూస్తే 1932 కోట్లు వస్తుందన్న అంచనాలను అధిగమించింది. రాబడులు 30శాతం పెరిగి 12,113.5 కోట్లకు చేరాయి. గత ఏడాది ఇదే కాలంలో 11,777 కోట్లుగా ఉంది. నిర్వహణ లాభం కూడా 37 శాతం పెరిగి 2430 కోట్లకుచేరింది. గతంలో ఈ లాభం 2285కోట్లుగా మాత్రమే ఉంది. నిర్వహణ మార్జిన్ కూడా 19.07శాతం నుంచి 20.05శాతానికి పెరిగింది. దేశీయ మార్కెట్లలో టూవీలర్ సేల్స్ భారీగా పెరిగాయి. బజాజ్ ఆటో టూవీలర్ అమ్మకాలు 22శాతం పెరిగి 10.4 లక్షల యూనిట్లు ఈ త్రైమాసికంలో అమ్మకాలు జరిగాయి. దేశీయంగా అమ్మకాలు 44 శాతం పెరిగితే ఎగుమతులు 3శాతం దిగజారాయి. త్రీవీలర్ బిజినెస్‌లో కూడా దేశీయ డిమాండ్ భారీగానే ఉంది. మొత్తం త్రీవీలర్ అమ్మకాలు 22శాతం పెరిగి 1.61 లక్షల యూనిట్లకు చేరాయి. ఈ త్రైమాసికంలోనే 38శాతం పెరిగాయి. ఎగుమతులు మాత్రం 12శాతం క్షీణించాయి. ఇపుడు విద్యుత్ త్రీవీలర్లకు డిమాండ్ పెరగడంతో ఆ రంగంవైపు బజాజ్ ఆటో ఫోకస్ పెంచింది. త్రైమాసిక ఫలితాలు ఆశించినస్థాయిలో ఉండటంతో బజాజ్ ఆటో 1.55శాతం షేర్లు పెరిగి 7205.75 చొప్పున ట్రేడ్ అయ్యాయి. బెంచ్‌మార్క్ నిఫ్టీ ఒకటిశాతం పెరిగితే బజాజ్ 1.55 శాతం పెరిగింది.



# వేడుక్కుతున్న డిస్నీ-రిలయన్స్ డీల్..

**ముంబై, జనవరి 24:** జీ ఎంటర్‌టైన్‌మెంట్ సోనీ గ్రూపుల భారతీయ వ్యాపార విలీన ఒప్పందం రద్దు అయిన తర్వాత ఇప్పుడు డిస్నీ స్టార్ రిలయన్స్ ఇండస్ట్రీస్ డీల్‌పై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇది డిస్నీ విలువపై ప్రభావం చూపుతుందని భయపడుతున్నట్లు తెలుస్తోంది. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ కోసం జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్ ద్వారా 1.5 బిలియన్ డాలర్ల సబ్-లైసెన్సింగ్ ఒప్పందంపై వివాదం రిలయన్స్ డిస్నీ స్టార్‌ను డౌన్ గ్రేడ్ చేయడంపై ఆందోళన రేకెత్తించింది. డిస్నీ స్టార్‌తో జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఐసిసి ఒప్పందం సందిగ్ధంలో ఉంది. డిస్నీ స్టార్ 2024 నుంచి 2027 వరకు భారతదేశం కోసం ఐసిసి టివి, డిజిటల్ హక్కులను 3 బిలియన్ డాలర్లకు కొనుగోలు చేసిన విషయం విదితమే. సబ్-లైసెన్స్‌కు బదులుగా డిస్నీకి అవసరమైన బ్యాంకు గ్యారెంటీని జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఇవ్వలేదని ఇటీవల నివేదించబడింది. సోనీ-జెడ్ విలీన వివాదాన్ని ఐసిసి టివి డీల్‌కు సంబంధించిన డిస్నీ స్టార్ వాల్యుయేషన్‌పై ప్రత్యక్ష ప్రభావం చూపే దృష్ట్యా రిలయన్స్ ఇండస్ట్రీస్ నిశితంగా పరిశీలిస్తోందని సోర్సెస్ తెలిపింది. డిస్నీ స్టార్ కోసం రిలయన్స్ రెండు వాల్యుయేషన్ అవుట్‌లుక్‌లను సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. దీనిపై రెండు కంపెనీలు కామెంట్ చేసేందుకునిరాకరించాయి. ఇటీవల రిలయన్స్-డిస్నీ భారతీయ వ్యాపార విలీనానికి గ్లోబల్ ఎంటర్‌టైన్‌మెంట్ కంపెనీ వాల్ట్ డిస్నీతో నాన్-బైండింగ్ ఒప్పందంపై సంతకం చేసింది. ఈ ఒప్పందంలో 51శాతం నగదు చెల్లింపు రూపంలో మిగిలిన 49శాతం వాటా బదిలీ ఉంటుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.